మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
06-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 217
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, బుధవారం, తిథి : సప్తమి మ.03.38 వరకు, నక్షత్రం: కృత్తిక, ఉ:09.20 వరకు, వర్జ్యం: తె.02.03-03.43 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.50-12.39 వరకు, రాహుకాలం: మ.12.14-01.46 వరకు

జీ-20 సదస్సు..

ప్రపంచ నేతలకు 'అవతార్' వెల్‌కమ్

2

ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 : జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తున్న ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ విచారణ జరిగింది. జమ్మూకాశ్మీర్‌ని రెండుగా విభజించడంపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. తీర్పును రిజర్వ్ చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు సంజయ్ కిషన్ కౌల్, సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్, సూర్యకాంత్‌లతో కూడిన ఐదుగురు న్యాయమూర్తుల ..మిగతా 2లో

ఇండోనేషియాకు ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 : ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్ 7న ఇండోనేషియాలో పర్యటించనున్నారు. జకార్తాలో జరుగనున్న 20వ ఆసియాన్-ఇండియా సమ్మిట్తో పాటు 18వ తూర్పు ఆసియా సదస్సులో పాల్గొననున్నారు. గత ఏడాది భారత్-ఆసియాన్ సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి పెంచిన తర్వాత ఆసియాన్-ఇండియా సమ్మిట్ మొదటి శిఖరాగ్ర సమావేశం. ఇది భారతదేశం- ..మిగతా 2లో

రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ..

సుప్రీంకోర్టులో పిల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. లక్నోకు చెందిన న్యాయవాది అశోక్ పాండే ఈ పిటిషన్ వేశారు. వయనాడ్ ఎంపీగా రాహుల్ సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. కాగా ..మిగతా 2లో

మంచిమాట

గెలిచే వాడికైనా, ఓడే వాడికైనా రోజులో వుండేది 24 గంటలే. కానీ గెలిచేవాడు 24 గంటలు కష్టపడుతూ వుంటాడు, ఓడేవాడు ఆ 24 గంటలు ఎలా కష్టపడాలా అని ఆలోచిస్తూ కూర్చుంటాడు.

శుభోదయం

వేదాల్లో.. భారత్

జీ-20 దేశాధినేతలకు ది ప్రెసిడెంట్ ఆఫ్ భారత్‌గా ఆహ్వాన పత్రిక

ఈ నెల 9న జరిగే విందుకు జీ20 నేతలకు ఆహ్వానం

మరి ఇండియా ఎప్పటి నుంచి అంటే..

సెప్టెంబర్18-22 పార్లమెంటు స్పెషల్ సెషన్‌లో రాజ్యాంగ సవరణ?

వలసవాద చిహ్నాల తొలగింపే ధ్యేయమన్న మోడీ

నగరాల పేర్లనుంచి.. దేశం పేరు మార్పు వరకు..

వేద కాలం నుంచే ఈ ప్రాంతానికి భారత్ పేరు..

గ్రీకుల కాలంలో ఇండియా పేరు

కొత్త పార్లమెంటులో నూతన చరిత్ర..

ఇండియా టూ భారత్

కొత్త చరిత్రకు నాంది పలుకుతున్న మోడీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (మనం న్యూస్):

ఇండియా పేరు శాశ్వతంగా భారత్‌గా మార్చనున్నారా? నిజానికి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-1లో ఇప్పటికే ఇండియా దటీజ్ భారత్ అని రాసి ఉంది. ఇండియా అంటే భారత్ అని అర్థం. ఇండియా, భారత్ రెండు పేర్ల బదులుగా ఒకే పేరు తీసుకువచ్చే ఆలోచనలో మోదీ ప్రభుత్వం కనిపిస్తోంది. కేంద్రం తీసుకున్న నిర్ణయం దేశంలో హాట్ టాపిక్‌గా మారింది. వలసవాద గుర్తులను తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక సందర్భాల్లో పిలుపునిస్తూ వస్తున్నారు. మరుగున పడిఉన్న దేశ సంస్కృతిని మళ్లీ వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. అదే క్రమంలో 75 ఏళ్లుగా ఇండియాగా పిలవబడుతున్న దేశానికి ఒకే పేరు శాశ్వతంగా ఉండేలా అడుగులు వేస్తున్నారు. జీ-20 సదస్సుకు తరలివస్తున్న ప్రపంచదేశాధినేతలకు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరుతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విందుకు ఇన్విటేషన్ పంపారు. ఈ ఇన్విటేషన్ ఇప్పుడు దేశంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

నగరాల పేర్లనుంచి.. దేశం పేరు మార్పు వరకు

నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇప్పటి వరకు అనేక నగరాల పేర్లను మార్చారు. అలహాబాద్‌ను ప్రయాగ్‌రాజ్‌గా, గుర్గావ్‌ను గురుగ్రామ్‌గా, ఫైజాబాద్ జిల్లాను అయోధ్య జిల్లాగా మార్చారు. త్వరలోనే లక్నో పేరును కూడా లక్ష్మణ నగరిగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలా ఈ నగరాల పేర్ల మార్పు ప్రక్రియ కొనసాగుతుండగానే, దేశం పేరు మార్చేందుకు రంగం సిద్ధమైంది. వలసవాద చిహ్నాలను తొలగించే ప్రక్రియలో భాగంగా ఇండియా ..మిగతా 2లో

దేశం పేరు ఇక 'భారత్'?

తీర్మానం చేసే యోచనలో కేంద్రం..!

ప్రత్యేక సమావేశాల్లోనే పేరు మార్పు..?

2

'ఇండియా'తో బీజేపీలో కలవరం..

2

అందుకే ఇదంతా..: విపక్షాల ధ్వజం

సోనియా నివాసంలో కాంగ్రెస్ నేతల భేటీ

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 : నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశం పేరును ఇండియాకు బదులుగా భారత్‌గా మార్చబోతోందంటూ ఊహాగానాలు బలంగా వినిస్తుండడంతో విపక్షాలు సైతం అప్రమత్తమైనాయి. ఒక వేళ ఇండియా పేరును భారత్‌గా మారిస్తే ఏం చేయాలనే దానిపై అత్యవసర సమావేశాలు జరుపుతున్నాయి. మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతలు సోనియా గాంధీ నివాసంలో అత్యవసరంగా సమావేశమై ఇదే అంశంపై చర్చించారు. వచ్చే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశ పెడితే అనుసరించాలిన వ్యూహంతో పాటుగా కూటమి పేరులోనూ ఏవైనా మార్పులు చేయాల్సి ఉంటుందా అనే విషయంపై నేతలు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ సమావేశం అనంతరం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఇండియా కూటమి పార్టీలకు చెందిన నేతలు కూడా సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. జి20 దేశాధినేతలకు ఇచ్చే విందు కోసం పంపిన ఆహ్వానపత్రాల్లో రాష్ట్రపతి తనను 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్'గా పరిచయం చేసుకోవడంతో దేశం పేరును ఇండియాకు బదులుగా భారత్‌గా మార్చడానికి కేంద్రం సిద్ధమవుతోందనే ఊహాగానాలు మొదలయ్యాయి. మరోవైపు ఈ నెల 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కేంద్రం ఇప్పటికే నిర్ణయించింది. ఈ సమావేశాల్లోనే ఇండియా పేరు మార్చే ప్రతిపాదనలు తీసుకురానున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల నేతలు ఎమర్జెన్సీ మీటింగ్‌లు నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, విపక్ష సభ్యులు కూటమి పేరు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

తెలంగాణకు భారీ పెట్టుబడులు

నాఫ్కో రూ.700 కోట్లు

డీపీ వరల్డ్ రూ.215 కోట్లు

దుబాయిలో కేటీఆర్ పర్యటన..

తెలంగాణలో రూ.915 కోట్ల పెట్టుబడులు..

ముందుకొచ్చిన రెండు సంస్థలు

దుబాయి/హైదరాబాద్, సెప్టెంబర్ 5 (మనం న్యూస్): తెలంగాణలో రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు యూఏఈకి చెందిన దిగ్గజ సంస్థ నాఫ్కో ముందుకొచ్చింది. అగ్నిమాపక సామాగ్రి తయారీ ప్లాంట్ ఏర్పాటు కోసం పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రకటించింది. దుబాయ్ పర్యటనలో ఉన్న పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్.. పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు. అగ్నిమాపక సామగ్రి తయారీలో ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన దిగ్గజ సంస్థ నాఫ్కో సీఈఓ ఖాలిద్ అల్ ఖతిబ్, ప్రతినిధి బృందం కేటీఆర్‌తో సమావేశమైంది. తెలంగాణలో తమ అగ్నిమాపక సామగ్రిని తయారు చేయనున్నట్లు తెలిపిన సంస్థ.. రూ.700 కోట్లు భారీ పెట్టుబడి పెడుతున్నట్లు తెలిపింది. తెలంగాణతో పాటు భారత దేశం విస్తృతంగా అభివృద్ధి చెందుతోన్న నేపథ్యంలో అగ్నిమాపక సామగ్రి, అగ్నిమాపక సేవల అవసరం భవిష్యత్తులో భారీగా పెరుగుతుందని నాఫ్కో సంస్థ విశ్వాసం వ్యక్తం చేసింది. తెలంగాణలో ఏర్పాటు చేయనున్న అగ్నిమాపక సామగ్రి తయారీ ప్లాంట్ భారతదేశ డిమాండ్‌కు సరిపోతుందన్న తెలిపింది. రాష్ట్రానికి చెందిన ..మిగతా 2లో

మూసీకి పోటెత్తిన వరద..

మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకలు బంద్

ప్రాజెక్టు 5 గేట్లు ఎత్తివేత

జంట జలాశయాలకు భారీగా వరద నీరు

హైదరాబాద్/ నల్గొండ, సెప్టెంబర్ 5 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఇక రాజధాని హైదరాబాద్ మహానగరంలో కురిసిన కుండపోత వానలకు లోతట్టు ప్రాంతాలన్నీ జల దిగ్బంధంలో ఇరుక్కుపోయాయి. రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షంతో రోడ్లు నిండిపోయి.. నగరంలోని పలు కాలనీలు నీట మునిగాయి.

ఉధృతంగా మూసీ.. మూసారాంబాగ్ బ్రిడ్జి మూసివేత

హైదరాబాద్లో సోమవారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి 6వేల క్యూసెక్కుల నీరు మూసీలో వదలడంతో మూసారాంబాగ్ వద్ద నీటి ప్రవాహం పెరిగింది. మూసీ వాగు ప్రమాదకర స్థాయిలో బ్రిడ్జికి ఆనుకొని వరద ప్రవహిస్తోంది. వరద ప్రవాహం క్రమంగా పెరుగుతుండటంతో మంగళవారం రాత్రి 9గంటల నుంచి మూసారాంబాగ్ బ్రిడ్జిపై రాకపోకలు నిలిపి వేస్తున్నట్టు పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ తెలిపారు.

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసీ ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరుగుతోంది. దీంతో ప్రాజెక్టు 5 గేట్లను ఒక్కో అడుగు మేర ఎత్తి 3250 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు చేపల వేటకు వెళ్ళవద్దని అధికారుల ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో :1013.18 క్యూసెక్కులు వస్తుండగా.. అవుట్ ఫ్లో : 3753.81క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పూర్తి స్థాయి నీటి సామర్థ్యం : 645.00 అడుగులు కాగా.. ప్రస్తుత సామర్థ్యం : 643.60 అడుగులు ..మిగతా 2లో

పాలమూరు ప్రాజెక్టుపై నేడు కేసీఆర్ సమీక్ష..

మంత్రులు, ఎమ్మెల్యేలకు ఆహ్వానం

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (మనం న్యూస్): పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులపై ఈ నెల 6న సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించనున్నారు. బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఇంజినీర్లతో సీఎం కేసీఆర్ సమావేశం కానున్నారు. ఈ మేరకు సీఎం వారికి ఆహ్వానం పంపించారు. ఇటీవలే ప్రాజెక్టులో మొదటి పంప్ డ్రైరన్ విజయవంతమైన విషయం తెలిసిందే. త్వరలోనే ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ప్రభుత్వం సిద్ధం అవుతోంది.

వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు

అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ కీలక ఆదేశాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి.. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. వచ్చే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో ..మిగతా 2లో

ప్రపంచ నేతలకు 'అవతార్' వెల్‌కమ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 : భారత్ అధ్యక్షతన ఈ వారంతంలో జరిగే జీ-20 శిఖరాగ్ర సదస్సుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఢిల్లీ వేదికగా జరిగే ఈ సమావేశానికి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల అధినేతలు హాజరుకానున్నారు. సదస్సులో భాగంగా మథర్ ఆఫ్ డెమోక్రసీ పేరుతో ప్రత్యేక ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన తిలకించేందుకు వచ్చే దేశాధినేతలను ఆహ్వానించేందుకు ప్రత్యేక 'అవతార్'ను అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారిక వర్గాలు వెల్లడించాయి. వేద కాలం నుంచి ఆధునిక యుగం వరకు దేశ ప్రజాస్వామ్య సంస్కృతులను ఈ ఎగ్జిబిషన్లో ప్రదర్శించనున్నారు. టెక్స్ట్ కంటెంట్తో పాటు ఆడియో రూపంలో దీన్ని ఏర్పాటు చేశారు. ఇంగ్లీష్ సహా ఫ్రెంచ్ మాండరీన్, ఇటాలియన్, కొరియన్, జపనీస్ ఇలా 16 ప్రపంచ భాషల్లో ఆడియో ప్రదర్శన ఉండనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు ప్రపంచ దేశాల అధినేతలు, ఇతర ప్రతినిధులు రాగానే వారిని ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన కృత్రిమ మేధ ఆధారిత 'అవతార్' ఆహ్వానించనుంది. ఎగ్జిబిషన్ ప్రాముఖ్యత గురించి అతిథులకు ఈ అవతార్ క్లుప్తంగా వివరించనుందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఇక, ఎగ్జిబిషన్ ప్రాంగణం సెంట్రల్ హాల్లో హరప్పా బాలిక ప్రతిరూపాన్ని ఏర్పాటు చేయనున్నారు. వాస్తవంగా ఈ హరప్పా బాలిక శిల్పం ఎత్తు 10.5 సెంటీమీటర్లు కాగా.. ఈ ఎగ్జిబిషన్‌లో 5 అడుగుల ఎత్తు, 120 కిలోల బరువున్న శిల్పాన్ని ప్రదర్శించనున్నారు. ఇది పోడియంపై గుండ్రంగా తిరుగుతూ కన్పిస్తుందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. దీంతో పాటు దేశ ఎన్నికల చరిత్రను కూడా ఇక్కడ ప్రదర్శించనున్నారు. 1951-52లో తొలి సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పటి నుంచి 2019 లోక్‌సభ ఎన్నికల వరకు ఎన్నికల విధానాల్లో వచ్చిన మార్పులను ఈ ఎగ్జిబిషన్‌లో చూపించనున్నారు.

ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం తీర్పు రిజర్వ్

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యాంగ ధర్మాసనం 16 రోజుల పాటు వాదనలు విన్న తర్వాత తీర్పును రిజర్వ్ చేసింది. సుప్రీంలో జరిగిన వాదనలపై తాము సంతృప్తితో ఉన్నామని పిటిషన్ దాఖలు చేసిన నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు మసూది అన్నారు. ఆగస్ట్ 2న విచారణ ప్రారంభమై 16 రోజుల పాటు ఈ కేసుపై ఇరుపక్షాలు తమ వాదనలను వినిపించాయి. పిటిషనర్ల తరుపున కపిల్ సిబల్, జఫర్ షా, గోపాల్ సుబ్రమణ్యం, రాజీవ్ ధావన్, దుష్యంత్ దవే, దినేష్ ద్వివేది సహా సీనియర్ న్యాయవాదులు తమ వాదల్ని వినిపించారు. భారత ప్రభుత్వం తరుపున అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా ఆర్ వెంకటరమణి, సోలిసిటర్ జనరల్ తుషార్ మోహతా, అదనపు సోలిసిటర్ జనరల్ కెఎం నటరాజ్ వాదనల్ని వినిపించారు.

రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ..

(మొదటిపేజీ తరువాయి)

మోదీ ఇంటి పేరు వ్యాఖ్యల పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి విధించిన రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆగస్టు 4న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీం తీర్పుతో రాహుల్‌పై లోక్‌సభ అనర్హత వేటు తొలిగిస్తున్నట్లు ఆగస్టు 7న లోక్సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీ చేసింది.. ఆయన ఎంపీ సభ్యత్వాన్ని పునరుద్ధరించడంతో ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలకు రాహుల్ హాజరయ్యారు.

అసలేం జరిగిందంటే

కర్ణాటకలో జరిగిన ఓ ఎన్నికల సభలో రాహుల్ మాట్లాడుతూ.. దొంగలందరికీ మోడీ ఇంటి పేరే ఎందుకుంటుందని వ్యాఖ్యానించారు. దీనిపై గుజరాత్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ పరువు నష్టం దావా వేశారు. దీనిపై విచారించిన సూరత్ కోర్టు మార్చి 23న రాహుల్ గాంధీకి రెండేళ్ల శిక్ష విధించింది. ఫలితంగా ప్రాతినిధ్య చట్టం కింద మార్చి 24న లోక్‌సభలో అనర్హుడిగా ప్రకటించడంతో వయనాడ్ ఎంపీ పదవి కోల్పోయారు.

సూరత్ కోర్టు విధించిన శిక్షపై రాహుల్ హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టులో ఊరట దక్కపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో తాను నిర్దోషినని. తనకు విధించిన శిక్షపై స్టే విధించాలని రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన అత్యున్నత న్యాయస్థానం ట్రయల్ కోర్టు తీర్పును నిలిపివేస్తున్నామని తెలిపింది

ఇండోనేషియాకు ప్రధాని మోడీ

(మొదటిపేజీ తరువాయి)

ఆసియాన్ సంబంధాల పురోగతిని సమీక్షిస్తుంది మరియు సహకారం యొక్క భవిష్యత్తు దిశను నిర్దేశిస్తుంది. తూర్పు ఆసియా సమ్మిట్ ఆసియాన్ దేశాల నాయకులకు మరియు భారతదేశంతో సహా దాని ఎనిమిది సంభాషణ భాగస్వాములకు ప్రాంతీయ మరియు ప్రపంచ ప్రాముఖ్యత గల అంశాలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది.

వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు.

(మొదటిపేజీ తరువాయి)

కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సీఎస్ శాంతికుమారి మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ.. ఇప్పటికే వివిధ జిల్లాల్లోని చెరువులు, కుంటలు నిండి ఉన్నాయని, ఆయా చెరువులకు గండ్లు పడటం, తెగిపోకుండా ఉండేందుకు తగు రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉధృతంగా ప్రవహించే కాజ్-వేలు, కల్వర్టులు, వంతెనల వద్ద ముందు జాగ్రత్త చర్యగా తగు భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు. భారీ వర్షాలు, వరదలతో జరిగే నష్టాన్ని నివారించేందుకు సంబంధిత మండల స్థాయి రెవెన్యూ, పీఆర్ తదితర అధికారులతో రెగ్యులర్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి పరిస్థితులను సమీక్షించాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయచర్యల కోసం అగ్నిమాపక, పోలీసు బృందాలను మోహరించాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి బాధిత కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్లో లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు మ్యాన్హోళ్లపై కప్పులు తెరవకుండా నగరవాసులను చైతన్యపరచాలన్నారు.

వేదాల్లో భారత్..

(మొదటిపేజీ తరువాయి)

పేరుకు చరమగీతం పాడాలనే డిమాండ్ చాలా రోజుల నుంచి బీజేపీ, సంఘ్ పరివార్ నుంచి వస్తోంది.

వేద కాలం నుంచే భారత్ పేరు..

భారత్పేరు రుగ్వేద కాలం నుంచి వస్తోంది. వేద తెగ భరతుల పేరు నుంచి భారత్ అనే పేరు ఉద్భవించిందని చెబుతుంటారు. రుగ్వేదంలోని ఆర్యవర్తన తెగలవారని కూడా చరిత్ర చెబుతోంది. మహాభారత కాలంలోని శకుంతల-దుష్యంతుడు కుమారుడి పేరు కూడా భరతుడే. అలాగే, భరతుడు పాలించిన ప్రాంతాన్ని భరత దేశంగా పిలుస్తుండేవారు. ఇలా ప్రాచీన కాలం నుంచి ఈ ప్రాంతానికి భారత్ అనే పేరు కొనసాగుతూ వస్తోంది. క్రీస్తుపూర్వం మొదటి శతాబ్దంలోని హతిగుంఫా శాసనంలో కూడా భారత్ ప్రస్తావన ఉంది. దీని ప్రకారం అయితే గంగా, మగదకు పశ్చిమాన ఉన్న భాగాన్నే భారత్‌గా శాసనాల్లో ఉంది. దక్షిణభారతం, దక్కన్ పీఠభూమి దీని నుంచి మినహాయించారు.

గ్రీకుల కాలంలో ఇండియా పేరు

ఇక ఇండియా పేరు గ్రీకుల కాలం నుంచి కొనసాగింది. సింధు నదిని ఇంగ్లీష్‌లో ఇండస్ రివర్‌గా పిలుస్తుంటారు. ఇండస్ రివర్‌కు అవతల ఉండేవారిని ఇండియా అని, ఇండియాన్స్ అనే పిలవడం మొదలుపెట్టారు. 17వ శతాబ్దంలోకి ఇది బాగా వాడుకలోకి వచ్చింది. లాటిన్, స్పానిష్, పోర్చుగీస్ ఆ తర్వాత ఆంగ్లేయుల పాలనా ప్రభావంతో ఇండియా అనే పేరు స్థిరపడింది.

ఇండియా పేరు ఎలా మారుస్తారంటే?

రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 ఉపయోగించి ఏవైనా సవరణలు చేయడానికి పూర్తి వెసులుబాటు ఉంది. స్వయంగా రాజ్యాంగ సభ ఈ అవకాశం కల్పించింది. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చుకునే అధికారం ఉంది. అయితే, రాజ్యాంగంలో చేసే మార్పులకు పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. ఈ మేరకు రాజ్యాంగంలోని ఆర్టికల్-1కి సవరణ ప్రతిపాదిస్తూ రాజ్యాంగ సవరణ బిల్లుగానీ, తీర్మానం గానీ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఆర్టికల్-1 ప్రకారం ఈ ప్రాంతాన్ని ఇండియా, భారత్‌గా పిలుచుకునే అధికారం ఉంది. ఇండియా పేరును పూర్తిగా తొలగించి కేవలం భారత్ ఉండేలా బిల్లు పెట్టే అవకాశముంది.

రాజ్యసభలో గట్టెక్కేనా?

ఈ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందేందుకు అవసరమైన మెజారిటీ ఎన్డీఎకు లోక్‌సభలో ఉన్నప్పటికీ, రాజ్యసభలో ఇది గట్టెక్కుతుందా అనేది అనుమానమే. ఎన్డీఏతో పాటు మిత్రపక్షాలు మద్దుతు ఇస్తే తప్ప బిల్లు పాసయ్యే అవకాశం లేదు. ఒక వేళ లోక్‌సభ, రాజ్యసభ రెండింటిని కలిపి సమావేశపరిచి మూడింట రెండొంతుల మెజారిటీ సాధించే ప్రయత్నం చేసే అవకాశం కూడా ఉంది. ఒకవైపు సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని డీఎంకే తీవ్రమైన వాదన వినిపిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ బిల్లు గనుక ప్రవేశపెడితే రణరంగంగా మారే అవకాశం ఉందనే అనుమానాలున్నాయి. ఇండియా కూటమిలోని పార్టీలన్నీ దీన్ని ఏకమొత్తంగా వ్యతిరేకిస్తాయా లేక ఎవరి దారిలో వారు నిర్ణయాలు తీసుకుంటారా? అన్నది తేలాలి.

కొత్త పార్లమెంటులో నూతన చరిత్ర: ఇండియా టూ భారత్

నూతనంగా నిర్మించిన పార్లమెంటులో దేశం పేరు మార్చే రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా నరేంద్ర మోదీ ప్రభుత్వం కొత్త చరిత్రను సృష్టిస్తుందని అంటున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన అమృత్ కాల్లో రిపబ్లిక్ ఆఫ్ ఇండియా నుంచి రిపబ్లిక్ ఆఫ్ భారత్‌గా మారి నూతన చరిత్రకు నాంది పలుకుతుందనే వాదన వినిపిస్తోంది. ఇండియా పేరు మార్పు ద్వారా వలసవాద చిహ్నాలు తొలగించిన ప్రధాని మోదీ తిరుగులేని ఖ్యాతి గడిస్తారని ఆయన మద్దతుదారులు నమ్ముతున్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా భారత్ వర్సెస్ ఇండియా కూటమికి మధ్య పోరాటానికి ఇదే భూమికగా ఉంటుందని అంటున్నారు. హిందుత్వ ఎజెండాపై రాజకీయాలు చేస్తున్న బీజేపీకి ఎన్నికల సమయంలో ఇదొక తిరుగులేని ఆయుధంగా మారే అవకాశముందా? లేదా అన్నది కాలమే తేల్చాలి.

దేశం పేరు ఇక 'భారత్'?

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 : మన దేశం పేరును ఆంగ్లంలోనూ 'ఇండియా' నుంచి 'భారత్'గా మార్చనున్నారా? రాజ్యాంగాన్ని సవరించి తీర్మానం చేయనున్నారా? ప్రస్తుత రాజకీయ పరిణామాలతో ఇప్పుడు ఈ ఊహాగానాలు జోరందుకున్నాయి. అసలేం జరిగిందంటే.. భారత్ అధ్యక్షతన ఈ వారాంతంలో జీ-20 శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలోనే వీరికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సెప్టెంబరు 9వ తేదీన ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఇందుకోసం రాష్ట్రపతి భవన్ నుంచి ఇప్పటికే అతిథులకు ఆహ్వానం అందింది. అయితే, ఈ ఆహ్వానంపై ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ముద్రించి ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

తమకు అందిన ఆహ్వానంలో ఈ మార్పును గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ట్విటర్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. 'జీ-20 విందు కోసం ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అనే పేరుతో రాష్ట్రపతి భవన్ ఆహ్వానం పంపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో ఇంతకుముందు 'ఇండియా: అది భారత్' అని ఉంటుంది. కానీ ఇప్పుడు మోదీ సర్కార్ వల్ల దీన్ని.. 'భారత్, అది ఇండియా, రాష్ట్రాల సమాఖ్య' అని చదవాలి. ఇది రాష్ట్రాల సమాఖ్యపైనా జరుగుతోన్న దాడి' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ సామాజిక మాధ్యమాల వేదికగా కేంద్రంపై ధ్వజమెత్తారు.

ప్రత్యేక సమావేశాల్లోనే పేరు మార్పు..?

అటు జీ-20 సదస్సు కోసం రూపొందించిన బుక్లెట్లోనూ దేశం పేరు 'భారత్' అని పేర్కొన్నారు. 'భారత్, మదర్ ఆఫ్ డెమోక్రసీ' అని అందులో రాశారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశం పేరు మార్పుపై ఊహాగానాలు జోరందుకున్నాయి. ఆంగ్లంలోనూ 'ఇండియా' నుంచి 'భారత్'గా పేరు మారుస్తూ ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం తీసుకురానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రాజ్యాంగంలో 'ఇండియా: దటీజ్ భారత్' అని ఉండగా.. ఇకపై 'భారత్' అనే పేరు మాత్రమే ఉండేలా సవరణ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 18 నుంచి 22 మధ్య ఐదు రోజుల పాటు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ ప్రతిపాదనలు తీసుకురానున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.

మరోవైపు, మంగళవారం ఉదయం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై ఓ ట్వీట్ చేశారు. 'రిపబ్లిక్ ఆఫ్ భారత్-మన నాగరికత అమృత్‌కాల్ వైపు వేగంగా అడుగులు వేస్తుండటం గర్వంగా ఉంది' అని రాసుకొచ్చారు. దేశం పేరు మార్పుపై వస్తున్న ఊహాగానాలకు ఈ ట్వీట్ మరింత బలం చేకూర్చినట్లయింది. అయితే దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

కేంద్రంలోని అధికార 'జాతీయ ప్రజాతంత్ర కూటమి' (ఎన్డీయే)పై పోరుకు జట్టు కట్టిన విపక్షాలు తమ కూటమి పేరును ఇండియన్ నేషనల్ డెవలప్మెంటల్ ఇన్క్లూజివ్ అలయెన్స్ (ఐఎన్డీఐఏ- ఇండియా)గా ప్రకటించిన విషయం తెలిసిందే. దేశం పేరు మీదుగా తమ కూటమికి పేరు పెట్టుకోవడంపై అప్పట్లో బీజేపీ నేతల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆ తర్వాత దేశం పేరును 'భారత్' అని మార్చాలంటూ డిమాండ్లు కూడా వినిపించాయి. ఈ క్రమంలోనే పేరు మార్పుపై ఊహాగానాలు రావడంతో దేశ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి.

'ఇండియా'తో బీజేపీలో కలవరం..

ఢిల్లీ/చెన్నై, సెప్టెంబర్ 5 : జీ-20 సమావేశాల సందర్భంగా నేతలకు విందు కోసం ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అనే పేరుతో రాష్ట్రపతి భవన్ ఆహ్వానం పంపడంపై దుమారం కొనసాగుతోంది. ఆంగ్లంలోనూ ఇండియా పేరును 'భారత్'గా మార్చే యోచనలో కేంద్రం ఉందన్న వార్తలు జోరందుకున్నాయి. ఈ వ్యవహారంపై విపక్ష నేతలు తమదైన శైలిలో విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు.

మరి విపక్ష కూటమి పేరు 'భారత్'గా మార్చుకుంటేనో..!:

కేజ్రీవాల్ ప్రశ్న

విపక్ష కూటమి 'ఇండియా' అని పేరు పెట్టుకోవడంతో బీజేపీ ఆందోళనలో ఉందని.. మరి ఇప్పుడు అదే కూటమి భారత్ అని పెట్టుకుంటే ఆ పేరునూ మార్చేస్తారా? అని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై అధికారిక సమాచారం ఏమీ లేదు. కానీ అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదంతా ఎందుకు జరుగుతోంది? కొన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చి 'ఇండియా'గా కూటమిని ఏర్పాటు చేయడం వల్లే. ఒకవేళ 'ఇండియా' కూటమి తన పేరును 'భారత్' అని మారిస్తే.. అప్పుడు భారత్ పేరును కూడా మారుస్తారా? ఇది ద్రోహం. విపక్ష కూటమి వల్ల బీజేపీలో కలవరం నెలకొంది. అందుకే ఒకే దేశం-ఒకేసారి ఎన్నిక ప్రతిపాదనతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తోంది అని అన్నారు.

బీజేపీలో 'ఇండియా' కలవరం: స్టాలిన్

నియంతగా వ్యవహరిస్తోన్న బీజేపీ సర్కార్‌ను గద్దె దించేందుకు విపక్షాలన్నీ ఏకతాటిపైకి రావడం వల్లే 'ఇండియా' పేరును భారత్‌గా మార్చాలనుకుంటున్నారు. భారతదేశంలో మార్పు తీసుకొచ్చి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దగలుగుతామని అధికారంలోకి వచ్చిన బీజేపీ.. 9ఏళ్ల తర్వాత 'భారత్'అని పేరు మార్చాలనుకోవడాన్ని మనం చూస్తున్నాం. విపక్షాల ఐక్యతలో ఉన్న బలాన్ని గుర్తించిన బీజేపీలో 'ఇండియా' అనే పదం కలవరం రేపుతోంది. 'ఇండియా' బీజేపీకు అధికారాన్ని దూరం చేస్తుంది అని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ట్వీట్ చేశారు.

దేశం పేరు మార్చే అధికారం ఎవరికీ లేదు.. శరద్ పవార్

దేశం పేరు విషయంలో అధికార పార్టీ ఎందుకింత కంగారుపడుతోందో అర్థం కావట్లేదు. రాజ్యాంగంలో 'ఇండియా' పేరును మారుస్తారా? అన్నదానిపై నాకు సమాచారం లేదు. దీనిపై విపక్ష కూటమి సమావేశంలో చర్చిస్తాం. అయితే, ఈ దేశం పేరు మార్చే అధికారం ఎవరికీ లేదు- ఎన్సీపీ అధినేత శరద్ పవార్

ఉన్నట్టుండి మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది?: మమత

ఇండియా అనే పేరును మారుస్తున్నారని తెలిసింది. ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరుతో జీ-20 విందుకు ఆహ్వానాలు పంపారు. మన దేశాన్ని 'భారత్' అని పిలుస్తాం కదా..! ఇందులో కొత్తేముంది? ఆంగ్లంలో 'ఇండియా' అని కూడా అంటాం. ప్రపంచమంతా మన దేశం పేరు 'ఇండియా' అనే తెలుసు. ఇప్పుడు ఉన్నట్టుండి దేశం పేరును మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది?చరిత్రను తిరగరాయాలని చూస్తున్నారు - పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

బీజేపీ అసహనానికి నిదర్శనం.. మెహబూబా

భిన్నత్వంలో ఏకత్వం అనే ప్రాథమిక సూత్రం బీజేపీకు నచ్చట్లేదు. ఆంగ్లంలోనూ ఇండియా పేరును 'భారత్' అని మార్చాలనుకోవడం వారి అసహనానికి నిదర్శనం. స్వతంత్ర భారతంలో తొలిసారి భారీ మెజార్టీ ఉన్న ఓ పార్టీ యావత్ దేశాన్ని తమ నియంత రాజ్యంగా భావిస్తోంది - జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ

ఇండియా అనే పేరును దేశం మొత్తం ఆమోదించింది. ప్రత్యేకంగా భారత్ అని మార్చాల్సిన అవసరం లేదు. రాజ్యాంగంలోనే ఇండియా అంటే భారత్ అని ఉంది - కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

మహిళా రిజర్వేషన్ బిల్లు..

ఎమ్మెల్సీ కవిత లేఖతో కదిలిన రాజకీయ పార్టీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (మనం న్యూస్): మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపడుతున్న ముమ్మర ప్రయత్నాలకు అనేక రాజకీయ పార్టీలు మద్దతిచ్చాయి. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రాన్ని ఒత్తిడి చేసుకొని బిల్లును ఆమోదింపజేయాలని 47 రాజకీయ పార్టీలకు మంగళవారం రోజున ఆమె రాసిన లేఖ అపూర్వ స్పందన లభించింది. కవిత రాసిన లేఖ చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల ఆవశ్యతపై దేశవ్యాప్తంగా చర్చను రేకెత్తించింది. ఆమె లేఖ రాసిన కొద్ది గంటల్లోనే అనేక పార్టీల నాయకులు స్పందించారు కవిత విజ్ఞప్తిని అంగీకరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తామని ప్రకటించడమే కాకుండా కవిత చేస్తున్న కృషిని ప్రశంసించారు. కవిత లేఖపై ఎన్సీపీ, జేడీయూ, సమాజ్ వాదీ పార్టీ, తృణముల్ కాంగ్రెస్, ఆర్జేడీ వంటి కీలక పార్టీలు తక్షణమే స్పందించాయి. జాతీయ మీడియాలో కవిత లేఖపై తీవ్ర చర్చలు జరిగాయి.

ఎన్సీపీ నేత శరద్ పవార్ స్పందిస్తూ... చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు చాలా అవసరమని, ఎంత మేర రిజర్వేషన్లు కల్పించాలన్న విషయంపై పార్లమెంటులో చర్చ జరగాలని అన్నారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో బీజేపీ ప్రభుత్వం మహిళా బిల్లును తీసుకొస్తే తాము మద్దతిస్తామని ప్రకటించారు. కానీ బీజేపీకి మహిళా బిల్లుకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు.

ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా స్పందిస్తూ... మహిళా రిజర్వేషన్ బిల్లు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉందని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలంగా మారుతుందని తమ పార్టీ విశ్వసిస్తుందని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు కూడా రిజర్వేషన్లు ఉండాలని అన్నారు. లేదంటే మరో 25 ఏళ్ల పాటు వాటి కోసం పోరాడాల్సి వస్తుందని చెప్పారు.రిజర్వేషన్లలో రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహిళా బిల్లుకు తమ పార్టీ మద్దతిస్తుందని చెప్పారు.

సమాజ్ వాది పార్టీ సీనియర్ నాయకురాలు పూజా శుక్లా స్పందిస్తూ...తమ పార్టీ ఎప్పుడూ మహిళా సంక్షేమం కోసం పాటుపడుతుందని, మహిళలకు అవకాశాలు కల్పించడంలో తమ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ముందుంటారని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పార్టీ అనుకూలమని ప్రకటించారు. మహిళా బిల్లు కోసం కల్వకుంట్ల కవిత చేస్తున్న కృషిని అభినందించారు.

తృణముల్ కాంగ్రెస్ నాయకురాలు, పశ్చిమ బెంగాల్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శశి పంజా మాట్లాడుతూ... తమ పార్టీ మహిళా రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తోందని, అనేక సందర్భాల్లో తమ పార్టీ ఎంపీలు పార్లమెంటులో ఆ అంశాన్ని ప్రస్తావించారని వివరించారు. తమ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని, సామాజిక, రాజకీయ, ఆర్థిక సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళా బిల్లు కల్వకుంట్ల కవిత లేఖ రాశారని, తప్పకుండా మద్దతిస్తామని స్పష్టం చేశారు.

మూసీకి పోటెత్తిన వరద..

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ : 4.46టీఎంసీలు..కాగా ప్రస్తుత నీటి నిల్వ : 4.09టీఎంసీలు ఉంది.

జంట జలాశయాలకు భారీగా వరద నీరు

హైదరాబాద్ జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులకు కూడా వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఈ క్రమంలో హిమాయత్ సాగర్ ప్రాజెక్టు 4 గేట్లు, ఉస్మాన్ సాగర్ 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో మూసీకి వరద పోటెత్తింది. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను కూడా అధికారులు అప్రమత్తం చేశారు.

బంగాళాఖాతంలో కోస్తాంధ్ర తీరంపై అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అల్పపీడన ప్రాంతం నుంచి తెలంగాణ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్ పరిసరాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

తెలంగాణకు భారీ పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌తో కలిసి అంతర్జాతీయ స్థాయి ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలన్న మంత్రి కేటీఆర్ ప్రతిపాదనకు నాఫ్కో కంపెనీ అంగీకారం తెలిపింది. అకాడమీ ద్వారా దాదాపు వందకు పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తమ సంస్థ నైపుణ్యాన్ని, అగ్నిమాపక శిక్షణను తెలంగాణ కేంద్రంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సంస్థ సీఈవో తెలిపారు.

డీపీ వరల్డ్ రూ.215 కోట్లు పెట్టుబడి..

తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ప్రపంచ దిగ్గజ పోర్టు ఆపరేటర్ డీపీ వరల్ సంస్థ ముందుకు వచ్చింది. సుమారు రూ.215 కోట్లు పెట్టుబడి పెట్టి తన కార్యకలాపాలను విస్తరించనున్నట్లు సంస్థ తెలిపింది. డీపీ వరల్ గ్రూప్ కార్యనిర్వాక ఉపాధ్యక్షులు అనిల్ మెహతా, డీపీ వరల్ ప్రాజెక్టు డెవలప్‌మెంట్ డైరెక్టర్ సాలుష్ శాస్త్రిలతో మంత్రి కేటీఆర్ దుబాయ్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో తన కార్యకలాపాల విస్తరణకు సంబంధించిన ప్రకటన చేసింది. పోర్ట్ ఆపరేటర్‌గా ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న డీపీ

త్వరలోనే ఐఓసి కార్యాలయం ప్రారంభం

- ముగింపు దశకు చేరుకున్న నిర్మాణం
- పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్

దుబ్బాక, సెప్టెంబర్ 05, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో నిర్మిస్తున్న సమీకృత కార్యాలయ సముదాయ పనులు త్వరలోనే పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రానుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలో నిర్మిస్తున్న ఐఓసి పనులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ. 17 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులు ముగింపు దశకు చేరుకున్నాయని, కార్యాలయం వద్ద నీరు నిల్వకుండా ఉండేలా పంచాయతీరాజ్ ఈఈ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాలను దూరంగా ఏర్పాటు ఏర్పాటు విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్ సదుపాయం కల్పించాలని విద్యుత్ అధికారికి తెలిపారు. అదేవిధంగా కార్యాలయం చుట్టూరా హరితహారంలో భాగంగా పెద్ద మొక్కలు నాటాలని, సంపు నిర్మాణం పూర్తి కాగానే మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వాలని డిఈకి ఆదేశించారు. మీటింగ్ హాల్, సబ్ రిజిస్ట్రార్, ధరణి సెక్షన్, తహసీల్దార్, ఆర్ఓ ఛాంబర్, పంచాయతీరాజ్ ఏఈ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్, వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లను పరిశీలించి, అన్ని గదుల్లో ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలని, ప్రతి గదికి నెంబరింగ్ ఇస్తూ కార్యాలయ పేర్లతో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ముందుగా అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను నూతన ఐఓసిలోకి తరలించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రత దృష్ట్యా సిసి కెమెరాలను జిల్లా అడిషన్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్‌కు తెలిపారు. వీలైనంత త్వరగా సమీకృత కార్యాలయం ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్, ఎంపిడిఓ, పంచాయతీరాజ్, మున్సిపల్, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

తొగుట మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

తొగుట, సెప్టెంబర్ 05, మనం న్యూస్: గురుపూజోత్సవం సందర్భంగా తొగుట మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఎంపిడిఓ శ్రీధర్, ఎంఈఓ సత్తు యాదవరెడ్డిలు మంగళవారం ఘనంగా సన్మానించారు. 2023 సంవత్సరపు తొగుట మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో కాన్గల్ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కత్తి శ్రీనివాస్, స్కూల్ అసిస్టెంట్‌లు ఎం. భూమయ్య (జెడ్పిహెచ్ఎస్ ఎల్లారెడ్డిపేట), జే. విజయభాస్కర్ (జెడ్పిహెచ్ఎస్ ఎల్లారెడ్డిపేట), ఎల్. బిక్షపతి (జెడ్పిహెచ్ఎస్ గుడికందుల), వై. సుజాత (జెడ్పిహెచ్ఎస్ ఘనపూర్), ఎం. రామచంద్రయ్య (యుపిఎస్ గోవర్ధనగిరి), వి. స్వర్ణలత (కేజిబివి తొగుట), సి.హెచ్. నరసింహారావు (జెడ్పిహెచ్ఎస్ వెంకట్రావుపేట), ఎస్‌జిటిలు గాజుల సతీష్ (యుపిఎస్ పల్లెపహాడ్), లచ్చుగారి కనకారెడ్డి (యుపిఎస్ లింగాపూర్), రచ్చరామ్మోహన్ (యుపిఎస్ జప్తిలింగారెడ్డిపల్లి), పి.నరసింహారెడ్డి (పి.ఎస్. కాన్గల్), బి. విద్య (పి.ఎస్. తుక్కాపూర్ ఎక్స్‌రోడ్), నల్ల సుమలత (యుపిఎస్ తుక్కాపూర్), బి. శ్రీలత (యుపిఎస్ పెద్ద మాసంపల్లి), బి. బాలకృష్ణ (పిఎస్ వెంకట్రావుపేట), వి శ్రీధర్ (యుపిఎస్ లింగాపూర్), తుపాకుల కిరణ్ కుమార్ (యుపిఎస్ జప్తిలింగారెడ్డిపల్లి), కామునిరఘు (పిఎస్ కాన్గల్), తెలుగు పండిట్ పోలీస్ యాదగిరి (జెడ్పిహెచ్ఎస్ కాన్గల్), హిందీ పండిట్ (జి. శ్రీనివాస్‌రెడ్డి జెడ్పిహెచ్ఎస్ తొగుట), సిఆర్‌పి ఎం. బాలకృష్ణ (జెడ్పిహెచ్ఎస్ తొగుట కాంప్లెక్స్)లు ఉన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు, సిఆర్‌పిలుగా ఎంపికైన తోటి ఉపాధ్యాయులకు పిఆర్‌టియు తొగుట మండల శాఖ పక్షాన ఆ శాఖ మండల అధ్యక్షులు పి. రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్. కనకారెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డిలు అభినందించారు. అనంతరం ఎంపిడిఓ శ్రీధర్, ఎంఈఓ యాదవరెడ్డిలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

కిరాయి కిరికిరిల్లేవ్.. ఇక సొంతింటి సంతోషాలే

- పైసా ఖర్చు, పైరవీలు లేకుండా సొంతింట్లోకి
- హుస్నాబాద్‌లో పేదల కల నెరవేరిన వేళ
- నిరుపేదలకు సర్కారు ఆత్మగౌరవ సౌధాలు
- 260 మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పత్రాల పంపిణీ
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

హుస్నాబాద్, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): చిన్నాచితక ఉద్యోగాలు. చాలీచాలని ఆమ్దానీ. ఉన్న సంపాదనంతా ఇంటి కిరాయికే సరిపాయె. ఇక ఆరోగ్యం, పిల్లల చదవుల సంగతి దేవుడెరుగు. ఇలాంటి వారందరికీ సీఎం కేసీఆర్ పెద్ద దిక్కులా మారారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని 260 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలను లబ్దిదారులకు ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా, పారదర్శకంగా హుస్నాబాద్‌లో సొంతింటి కలను సాకారం చేసామన్నారు. ఒకే రోజు 260 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసామని ఆయన తెలిపారు. కలలో కూడా ఊహించని విధంగా నిలువ నీడలేని కుటుంబాలకు సగర్వంగా బతికే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అద్దె ఇండ్ల నుంచి ఆత్మగౌరవ భవనాల్లోకి అడుగుపెడుతున్నందుకు వారంతా పట్టరాని సంతోషంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగా సకల సౌకర్యాలతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. ఇల్లు ఇస్తా అని మాటిచ్చాడు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని ఆయన కొనియడారు. ఈ సారి కూడా ప్రజలు కేసీఆర్‌ను ఆశీర్వదించి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన కోరారు. దేశంలో ఎక్కడలేని విధంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, త్రాగునీరు వంటి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించినట్లు ఆయన తెలిపారు. లబ్దిదారుల కేటాయింపులో ఎవరి జోక్యం లేకుండా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. పేదవారు ఆత్మగౌరవంతో బ్రతకాలనే ఉద్దేశ్యంతోనే ఇండ్లు కట్టించడం జరిగిందన్నారు. అలాగే సొంత స్థలం కలిగి ఉన్న ఇల్లు లేని ప్రతి కుటుంబానికి గృహాలక్ష్మీ పథకం వర్తింపజేసి రూ. 3 లక్షల ప్రభుత్వ సహాయం అందజేస్తామన్నారు. గృహలక్ష్మీ పథకాన్ని నిరుపేదలందరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. గృహలక్ష్మీ పథకానికి ఎలాంటి ఫైరవీలు అవసరం లేదని, అర్హులకే అందజేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో హన్మకొండ జడ్పీచైర్మన్ సుధీర్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, ఆర్డీవో బెన్‌షాలోమ్, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, కౌన్సిలర్‌లు వాల సుప్రజ, భూక్య సరోజన, భాగ్యరెడ్డి, గోవిందు రవి, బోజు హరీశ్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.

మళ్లీ బీఆర్ఎస్ సర్కారే.. డౌటే లేదు

- దేశంలోనే తెలంగాణ నెం.1
- మోసపోతే గోస పడుతాం
- ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకం కావాలి
- నేటి నుండి ఎన్నికల ప్రచారం షురూ
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

హుస్నాబాద్, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): కొందరొచ్చి ఆరు చందమామలు పెడతం. ఏడు సూర్యులు పెడతం అని అరచేతిలో వైకుంఠం చూపుతరు..మోసపోతే గోస పడుతం. అందుకే అందరినీ కోరేది ఒక్కటే. గ్రామాల్లో విచక్షణతో చర్చ చేసి, బ్రహ్మాండంగా నిర్ణయం తీసుకోవాలె. దీంతో మరోసారి అద్భుతంగా బీఆర్ఎస్ పార్టీ గెలవబోతున్నదని. అందులో ఎటువంటి డౌట్ లేదని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే సతీశ్ కుమార్ స్వంత కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేసారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఆయన స్పష్టం చేసారు. అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమవుతూ బీఆర్ఎస్ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటి ఇంటికి వివరించాలని ఆయన సూచించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మితే మోసపోతామ ని. 0మోసపోతే గోసపడుతామంటే ప్రజలకు వివరించాలన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ దేశంలోనే నెం.1 స్థానంలో నిలిపారని ఆయన తెలిపారు. అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా ప్రతిపక్షాలు చౌకబారు విమర్శలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. రోజు రోజుకు ప్రతి మించుతున్న ప్రతిపక్ష పార్టీల దుర్మార్గ చర్యలను ఎండగట్టి ఎక్కడికక్కడ బీఆర్ఎస్ శ్రేణులు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరూ సిద్ధం కావాలని ఆయన సూచించారు. తెలంగాణ రాక ముందు వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతు బంధు, రైతుభీమా, కేసీఆర్ కిట్, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి మిషన్ భగీరథలాంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం, ప్రజలే బలగమని ఆయన తెలిపారు. గ్రామ స్థాయి నుండి ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేరవేసి హ్యాట్రిక్ విజయానికి బాటలు వేయాలన్నారు. ఈ సమావేశంలో హన్మకొండ జడ్పీచైర్మన్ సుధీర్‌కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఆయా మండలాల ఎంపీపీలు లకావత్ మానస, మాలోతు లక్ష్మీ, అక్కనపేట జడ్పీటీసీ భూక్య మంగ, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

ఎన్నికల ప్రచారం షురూ....

నేటి నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తెలిపారు. ఎల్కతుర్తి మండలంలోని జగన్నాథపూర్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల సమర శంఖారావం పూరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మృతురాలి కుటుంబానికి పోచంపల్లి ఆర్థిక సాయం

చేర్యాల, సెప్టెంబర్ 05, మనం న్యూస్: చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని తూర్పు గుంటూరుపల్లికి చెందిన పల్ల తులసమ్మ (60) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. దీంతో మున్సిపల్ కౌన్సిలర్ మంగోలు చంటి స్థానికసంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి సమాచారం అందించాడు. వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని మంగోలు చంటి చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పోచంపల్లికి పట్టణ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేత

కొండపాక, సెప్టెంబర్ 05, మనం న్యూస్: కొండపాక మండలం విశ్వనాథపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను రెవెన్యూ అధికారులు మంగళవారం కూల్చివేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం కేటాయించిన స్థలంలో కాకుండా ముందుకు జరిపి కాంపౌండ్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందడంతో పోలీసుల సహాయంతో అక్రమంగానిర్మించినకట్టడాలను మంగళవారం కూల్చివేశారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

కొండపాక, సెప్టెంబర్ 05, మనం న్యూస్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం రోజున మండలంలో ఘనంగా నిర్వహించారు. కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సత్కరించారు. కొండపాక మండలంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ ఉపాధ్యాయులను సత్కరించారు. అదేవిధంగా మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం

చిన్నకోడూరు, సెప్టెంబర్ 05, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వమని కస్తూరిపల్లి గ్రామ సర్పంచ్ పోచబోయిన పద్మస్వామి అన్నారు. కస్తూరిపల్లి చెక్‌డ్యామ్ నిర్మాణానికి రూ.3.28 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నాడు నెరెలు పారిన భూములన్నీ నేడు కాళేశ్వర జలాలతో ఆకుపచ్చ వర్ణాన్ని అద్దుకున్నాయన్నారు. నాడు ఏ చెరువు నిండలేదు, నేడు ఏ చెరువు ఏ కాలమనకుండా మత్తళ్లు దుంకుతున్నాయన్నారు. చుక్కచుక్కను ఒడిసిపట్టి చెక్‌డ్యామ్‌లను నిర్మించి రైతుల సాగు నీటి గోసను నిర్మూలిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. అన్ని రంగాల్లో ముందున్న తెలంగాణ యావత్ దేశానికి రైతాంగంలో ఐకాన్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిటిసికి పితృ వియోగం

- అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



బెజ్జంకి, సెప్టెంబర్ 05, మనం న్యూస్: బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతిరెడ్డి తండ్రి మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ గ్రామానికి చేరుకొని తిరుపతిరెడ్డి తండ్రి పార్థివ దేహానికి నివాళులు అర్పించి తిరుపతిరెడ్డిని పరామర్శించారు. అనంతరం ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన ఎస్ఓ స్వర్ణలత

- సన్మానించిన జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ

మిరుదొడ్డి, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః 2023 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో సిద్దిపేట జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మిరుదొడ్డి కేజిబివి స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలత ఎంపికయ్యారు. ఈ మేరకు సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున జరిగిన కార్యక్రమంలో జెడ్పి ఛైర్‌పర్సన్ వేలేటి రోజా శర్మ మిరుదొడ్డి కేజిబివి స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలతను శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పురస్కారం తనపై మరింత బాధ్యత పెంచిందని, జిల్లా అధికారుల నేతృత్వంలో ఈ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన రాములు

- సిద్దిపేటలో సన్మానించిన జెడ్పి ఛైర్మన్, డిఈఓ

తొగుట, సెప్టెంబర్ 05, మనం న్యూస్: తొగుట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న బి. రాములు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డిలచే అవార్డుతోపాటు సన్మానం అందుకున్నారు. 2002లో ఉపాధ్యాయుడిగా మొదటిసారి నియామకం అయి దౌల్తాబాద్ మండలం శేరిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసిన అనంతరం, పెద్దమాసంపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కొన్నేళ్లు పని చేసి 2018 జూలై నుండి తొగుట ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్నారు. అనతి కాలంలోనే మంచి పేరు గడించారు. 2019లో తొగుట మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు వరించింది. పాఠశాలలో కృత్యాధారణ బోధనతో విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిన వారి మానసిక స్థాయికి తగ్గట్టు విద్యాబోధన చేయడం రాములు ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. చిన్న పిల్లల మనస్తత్వంను అనుసరించి విద్యాబోధన చేస్తూ అందరి మన్ననలు పొందుతూ నేడు ఆయన ప్రతిభకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన రాములుకు టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పన్యాల జనార్ధన్‌రెడ్డి మండల శాఖ ప్రధాన కార్యదర్శి యాదయ్య, పృథ్వీధర్‌రావు, బాలరాజు, నర్సింహరావు, రాజు, టిపిటిఎఫ్ తొగుట మండల శాఖ తరుపున శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా వైస్ ఛైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- లార్డ్ అనాథ వృద్ధాశ్రమంలో కేకు కట్ చేసి సంబరాలు

జిన్నారం, సెప్టెంబర్ 05, మనం న్యూస్: మున్సిపల్ పరిధిలోని మల్లన్నబస్తీలోని లార్డ్ అనాథ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు బిసి సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి బాలసుబ్రహ్మణ్యరెడ్డి హాజరై కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు లావణ్య, బొల్లారం కాంగ్రె నాయకులు కుర్మయ్య, ఈశ్వర్‌రావు, నవీన్‌రెడ్డి, హనుమంత్, కుమార్, సతీష్, ఉపేంద్ర, యూత్ కాంగ్రెస్ నాయకులు నందు, రంగ, సాయి నిఖిల్, నరసింహ, సాయి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విపక్షాలను నమ్మితే అధోగతే

• ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

వరంగల్, సెప్టెంబర్ 05, మనం ప్రతినిధి : అన్ని వర్గాలు, మతాల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. మంగళవారం గీసుగొండ మండలం బొడ్డుచింతలపల్లి గ్రామంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 398 మంది రైతులకు గాను 45 లక్షల 48 వేల రూపాయల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాలు, మతాల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ప్రజలను కోరారు. ప్రత్యేక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్తు సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని శాశ్వతంగా బయటపడేసేందుకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలను రచించి సాధించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. రాష్ట్రం ఏర్పడిన ఆరునెలల వ్యవధిలోనే గృహ, వాణిజ్య, పారిశ్రామికరంగాలకు 24 గంటల విద్యుత్తును సరఫరా చేసి తెలంగాణ చరిత్ర సృష్టించింది. కొద్దికాలంలోనే వ్యవసాయానికి 24 గంటలపాటు ఉచిత విద్యుత్తును ఇచ్చి రికార్డు నెలకొల్పింది. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కరెంటు కోతలు సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి. తీవ్రమైన విద్యుత్తు లోటుతో ఆ రాష్ట్రాలన్నీ తల్లడిల్లుతున్నాయన్నారు. తెలంగాణ రైతులను కేంద్ర ప్రభుత్వం దొంగదెబ్బ తీసింది. అడ్డమైన కొర్రీలతో అన్నదాతను మోసం చేస్తున్నది. ఒకవైపు రైతుబంధులో అర్హుల సంఖ్యను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను అక్కున చేర్చుకొంటుంటే, మోదీ సర్కారు మాత్రం పీఎం కిసాన్‌లో ఉన్న రైతులను తొలగిస్తూ వారి పొట్ట కొడుతున్నదన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలదే భవిష్యత్ అని, రైతుకు గిట్టుబాటు ధర లభించేందుకు ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, ఉచిత కరంటు, సాగునీళ్లు అందించి వంద శాతం పంటల కొనుగోళ్లు చేసి రైతుకు అండగా నిలుస్తున్నదని స్పష్టం చేశారు. దేశ చరిత్రలో రెండు సార్లు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. సాంప్రదాయ వ్యవసాయం, సాంప్రదాయ పంటల నుంచి రైతులను బయటకు తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంటల మార్పిడి వైపు నడిపిస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహం మూలంగా ఆయిల్ పామ్ సాగులో దేశంలో తెలంగాణ ద్వితీయ స్థానంలో నిలిచింది. మరో ఏడాదిలో ప్రథమస్థానంలో నిలవనున్నది. ప్రభుత్వ చర్యల మూలంగా తెలంగాణ రైతు ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాడు. భవిష్యత్‌లో తెలంగాణ రైతు దేశానికే ఆదర్శంగా నిలవబోతున్నాడని తెలిపారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ అనుకూల విధానాలు దేశం దష్టిని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, రైతులు, గ్రామస్థులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి బాధితులకు భరోసా సిఎం సహాయనిధి

• ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూర్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాధిబాదితులకు బరోసాగా సిఎం సహాయనిధి నిలిచిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లి గ్రామానికి చెందిన జే జనీత్‌కి రూ 4 లక్షల ఎల్ఓసి లెటర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్కతాల్ల రవీందర్, వేముల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే నిత్య మార్గదర్శకులు

• సర్పంచ్ తప్పేట రమేష్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : ఉపాధ్యాయ వత్తి ఎంతో పవిత్రమైనదని గురువును మించిన దైవం లేదని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, లింగాపురం సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు. లింగాపురం గ్రామంలోనీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతినీ పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘణంగా నిర్వహించారు, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, రమణయ్య, సురేష్, ఇంద్రకరుణాకర్ రెడ్డి, పరమేశ్వర్, కుమారస్వామి, రాజబోయిన కుమార్, గొట్టే ఐలయ్య, పల్లాటి రమేష్, తప్పేట అఖిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలు పొందిన రైతులు వెంటనే రెన్యువల్ చేసుకోవాలి

• జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

జనగామ, సెప్టెంబర్ 05, మనం ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీ పథకం కింద మాఫీ చేస్తున్నందున రుణాలు పొందిన రైతులు ఇప్పటివరకు రెన్యువల్ చేసుకోని రైతులు వెంటనే రుణాలు తీసుకున్న బ్యాంకుల వద్దకు వెళ్లి రెన్యువల్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య కోరారు. పంట రుణాలు తీసుకొని రెన్యువల్ చేసుకున్న రైతులు సంబంధిత బ్యాంక్‌లో సంప్రదించి రుణమాఫీ డబ్బులు పొందవచ్చని తెలిపారు. రుణాలు పొంది బ్యాంకులలో ఇప్పటివరకు రెన్యువల్ చేసుకొని వారు ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత మండల అగ్రికల్చర్ అధికారిని కలిసి సలహాలను, సూచనలు తీసుకొని రెన్యువల్ చేసుకోవాలని చెప్పారు. సంబంధించి మేనేజర్లను సంప్రదించి వివరాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

కల్తీలేని ఆహారం వినియోగదారులకు అందుబాటులో ఉండాలి

• డాక్టర్ పల్లెపాడు దామోదర్

వరంగల్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : కల్తీ లేని ఆహారం వినియోగదారులకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ పౌరసరఫరాల కమీషనర్ అనిల్ కుమార్‌ను మంగళ వారం హైదరాబాద్ సోమాజిగూడలోని పౌరసరఫరాల భవన్‌లో కలిసి కోరారు. అలాగే నారాయణ గూడాలోని ఆహార కల్తీ నిరోధక శాఖ తెలంగాణా కార్యాలయంలో డైరెక్టర్ ఎన్ శివలీల, డిప్యూటీ కంట్రోలర్ ఎ విజయ కుమార్ లను సిసిఐ జాతీయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సీనియర్ సంయుక్త కార్యదర్శి అన్నాప్రగడ శివ పార్వతి తెలంగాణా రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సమస్యలను కమీషనర్, డైరెక్టర్‌ల దష్టికి తెచ్చారు. జాతీయ పోషకాహార మాసం (సెప్టెంబర్) సందర్భంగా వినియోగదారుల జాతీయ కమిటీ తెలంగాణ రాష్ట్రంలో చైతన్య కార్యక్రమాలతో పాటు ఆహార కల్తీని అరికట్టి, సంపూర్ణ పోషకాహారం అందించాలని వినియోగదారుల ప్రతినిధులు విన్నవించారు. ఫోర్టిఫైడ్ రైస్ ఆవశ్యకతను వినియోగదారులకు వివరించడంతో పాటు రైస్ మిల్లర్లు ఫోర్టిఫైడ్ రైస్ తయారీ, పాకింగ్‌పై తప్పనిసరిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉందని విన్నవించారు. పౌరసరఫరాల శాఖ, ఆహార కల్తీ నిరోధక శాఖలు సంయుక్తంగా నాణ్యమైన ఆహారాన్ని ఫోర్టిఫైడ్ రైస్ ద్వారా వినియోగదారులకు అందించడం వల్ల జాతీయ పోషకాహార మాసం ఉద్దేశ్యం నెరవేరుతుందని ఉన్నతాధికారులకు వివరించడం జరిగింది. వివిధ వినియోగదారుల సమస్యలను శ్రద్ధగా విన్న అధికారులు వినియోగదారుల చైతన్యానికి కషి వినియోగదారుల సంఘాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. ఫోర్టిఫైడ్ రైస్‌ను తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఆన్ లైన్‌లో ఆహార పదార్థాలు వాడకంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం''ఆహార కల్తీ నివారణ - వినియోగదారుల చైతన్యం'' పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఇంకా నేటి కార్యక్రమంలో వినియోగదారుల వ్యవహారాల డిప్యూటీ కమిషనర్ సి.పద్మ, అసిస్టెంట్ కమిషనర్ షేక్ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

చదువుతో పాటు విలువలు నేర్పించాలి

- విద్యాబుద్ధులు నేర్పించిన గురువు కి పాదాభివందనం
- వివిధ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవకార్యక్రమాలు
- మేదాస్ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : ఒక విద్యార్థికి భావి పౌరులుగా, విద్యావంతులుగా తీర్చిదిద్ది ఒక సమాజాన్ని తయారుచేసి, ఒక దేశాన్ని, ప్రపంచాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఘనమైనదని సర్వేపల్లి రాధాకష్ణన్ జన్మదినం పురస్కరించుకొని విద్యాబుద్ధులు నేర్పించిన గురువు లకుశాలువతో సన్మానించి, పూల మొక్క అందజేసి వారికి గురుపూజ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సెయింట్ థామస్, లయోలా, సెయింట్ మేరీ, విద్యా జ్యోతి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఓయాసిస్, వివేకానంద, అక్షర లతోపాటు తాటికొండ ఇప్పగూడెం శివునిపెల్లి, తానేదార్‌పల్లి, పామునూర్, చాగల్లు, కొత్తపెల్లి, నెమలిగొండ ఈ సందర్భంగా వివిధ పాఠశాలలో జరిగిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ దేవుడు, గురువు పకపక్కన ఉంటే నేను మొదటగా గురువుకే నమస్కరిస్తా దేవుడు అనేది భగవంతుడు అని, మొదట తనకు చెప్పింది తన గురువు అని అన్నారు. సమాజంలో గురువుకు ఉన్నత స్థానం అంత గొప్పది అని విద్యార్థి యొక్క జీవితాన్ని మార్చేది ఉపాధ్యాయుడే అని విద్యార్థి చేసే ప్రతి ప్రయత్నానికి గురువుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఆచార్యదేవోభవ అని గురువుని దేవుడి కంటే సమానంగా కొలిచి, విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. సమాజానికి ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు మరువలేనివి అని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని తెలిపారు. సర్వేపల్లి రాధాకష్ణన్, అబ్దుల్ కలాం చిన్నప్పుడు వారు దుర్భర జీవితాలు అనుభవించారని వారు నిరంతరం కృషి పట్టుదలతో మెన్నతులుగా ఎదిగారని గుర్తు చేశారు. మాతదేవోభవ - పితదేవోభవ - ఆచార్యదేవోభవ అన్నారు ఆనాటి పెద్దలు. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదే అని చెప్పవచ్చు. ఉపాధ్యాయుల దగ్గర నుండి నేర్చుకున్న నడవడిక, క్రమశిక్షణ, పట్టుదల మాత్రమే ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల చేతిలో ఉందని విద్యార్థులకు భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని, విద్యార్థుల్లో జ్ఞానజ్యోతులను వెలిగించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కషి చేయాలని, విద్యార్థి లోకం అంతా భావి భారత కాంతి దీపాలుగా మారెందుకు ఉపాధ్యాయులు అందరూ పాటుపడాలని కోరారు. విద్యార్థుల మనసును విశ్లేషించడంలో ఉపాధ్యాయులు ముందు వరుసలో ఉండి అందుకోసం విద్యార్థులతో చనువుగా, స్నేహంతో మెలుగుతారు. నాకు విద్యాబుద్ధులు, నడవడిక, క్రమశిక్షణ, విలువలు, పట్టుదల నేర్పించిన ఉపాధ్యాయుడు కి సన్మానించి పాదాభివందనం చేయడం నాకు గర్వంగా ఉందని పలువురు విద్యార్థులు అన్నారు

స్పందన మానసిక మనోవికాస కేంద్రంలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

• హాజరైన డాక్టర్ అనతా రెడ్డి

బాలసముద్రం, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : జాతీయ వినియోగదారుల తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్, అనురాగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన హనుమకొండ లోని సందన మానసిక మనోవికాస కేంద్రంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుపూజోస్వవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా డాక్టర్ అనితా రెడ్డి, ఆత్మీయ అతిథిగా ఫాదర్ జొరుమ్ విచ్చేసారు, జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఉపాధ్యాయులకు గురువులకు అభివందనాలు, హదయ పూర్వక శుభాకాంక్షలు తెలిసి శాలువా, బహుమతులతో ఘనంగా సన్మానించారు, పిమ్మట పిల్లలలు పాటలు పాడి డాన్స్‌లు చేసి అలరించారు, ఈ సందర్భంగా అనితా రెడ్డి మాట్లాడుతూ గురువుకు ఉండే స్థానం మరెవరికి ఉండదని అది అందరి కంటే ప్రత్యేక స్థానం అని అన్నారు, సాధారణ పిల్లలను తీర్చిదిద్దే టీచర్స్‌కి మానసిక దివ్యాంగుల పిల్లలను తీర్చిదిద్దే టీచర్స్‌కి ఎంతో తేడా ఉంటుందని వీరు ఎంతో ప్రేమ, ఓర్పుతో సహనంతో పిల్లలకు ప్రతీది నేర్పించాల్సి ఉంటుందని అలాంటి టీచర్స్‌ని సన్మానించడం అంటే మన సంస్కారానికి నిదర్శనం అని అన్నారు, డాక్టర్, లాయర్, ముఖ్య మంత్రి, ప్రదాన మంత్రి ఇలా ఎవరు ఏ స్థాయిలో ఉన్న ఒకప్పుడు ఓ గురువుకు శిష్యులేనని అన్నారు, గురువులు చెప్పిన మంచిని గ్రహించి ఆచరించిన వారి జీవితాలు ఎప్పుడు ఉన్నతమైనవి గానే ఉంటాయి అని అనితా రెడ్డి అన్నారు. ఫాదర్ జొరూమ్ మాట్లాడుతు ఎంతో సహనంతో ఈ పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పు తున్న టీచర్స్ కి ఆ భగవంతుని ఆశీర్వాదాలు ఉంటాయని, తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు, డాక్టర్ అనితా రెడ్డి, ఫాధర్ జరుమ్, రాజేందర్ రెడ్డి, సుచరిత, వసుధ, హరిత, పిల్లలు పాల్గొన్నారు. పిమ్మట పిల్లలకు మిఠాయిలును అందించారు.

తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కాజీపేట, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : కాజీపేట సోమిడిలోని తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాలలో కష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు అందరు కష్ణుడు, గోపికల వేషధారణతో హాజరైనారు. ఈ సందర్భంగా తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులలో మన సంస్కతి సాంప్రదాయాల మీద అవగాహన పెంపొందించటానికి అవసరమైన అన్ని కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు గోపిక, కష్ణుడిని ఊయలలో ఊరేగిస్తూ ఉయ్యాల పాటలు ఆలపించారు. కష్ణుడి పాటలకు నత్యాలు చేసి ఉట్టి కొట్టే ఆటను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ, చైతన్య, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేలు, పాఠశాల ప్రిన్సిపాల్ అష్టలున్నీసా, సతీష్, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, రాకేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

టీచర్స్ డే వేడుకలలో పాల్గొన్న ఈవి శ్రీనివాస్ రావు

హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : బన్ను న్యూరో హెల్త్ అండ్ రీహాబిలిటేషన్ ఇన్స్టిట్యూట్‌లో జరిగిన టీచర్స్ డే సెలెబ్రేషన్స్‌కు డిఆర్‌డిఓ ఆఫిసర్ ఏ శ్రీనివాస్ కుమార్, ఏ శ్రీనివాస్ (ఏఎంఓ), ఫాదర్ జెరోమ్, బన్ను ఆరోగ్యదా సేవ సొసైటీ ఫౌండర్ డాక్టర్ చరంజిత్ రెడ్డి, బన్ను జనరల్ సెక్రటరీ ఈవి శ్రీనివాస రావు, బన్ను స్పెషల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి కిరణ్ కుమారి పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ ఇటువంటి పిల్లలకు సేవలను అందిస్తున్న ఉపాధ్యాయలు అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసినారు. పిల్లలందరిని ఉద్దేశించి మానవసేవయే మాధవ సేవ అని చెప్పారు. ఇటువంటి పిల్లలతో గడపడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.అనంతరంఉపాధ్యాయలు అందరిని సన్మానించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నర్మెట్ట, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మోడల్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ప్రిన్సిపాల్ శరత్ కుమార్ మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించిన సర్వేపల్లి రాధాకష్ణదేశానికి ప్రథమ పౌరుడి స్థాయికి ఎదగడమే కాకుండా భారతరత్నగా చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు ఆయన జీవితం యువతకు ఆదర్శప్రాయమని ఆయన ఆశయాలను ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేముల సదానందం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

9న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోడి

• న్యాయవాది డి.రవీంద్ర శర్మ

జనగామ, సెప్టెంబర్ 05, మనం ప్రతినిధి : ఈనెల 9 న నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రవీంద్ర శర్మ అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ జనగాం కోర్ట్ 5/ 9 /2023 న జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో మంగళ వారం జనగాం జిల్లా న్యాయవాదులతో సీనియర్ సివిల్ కోర్టులో 9 వ తేదీన జరగబోయే జాతియా లోఖ్ అధాలత్‌కి సంబంధించి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ మాట్లాడుతూ న్యాయవాదులకు తమ దగ్గర ఉన్న పెండింగులో రాజీ పడడానికి అవకాశం ఉన్న కేసులను ఈ అవకాశాన్ని వినియోగించుకొని పరిష్కరించుకోవాలని, ఇదివరకు కోర్ట్ ముందుకు రాని కేసులు కానీ కోర్ట్ లందు పెండింగ్‌లో ఉన్న కేసులు కానీ పరిష్కరించుకునే/రాజీ చేసుకునే వేదిక లోక్ అదాలత్. ఈ లోక్ అదాలత్‌లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసు లోక్ అదాలత్‌కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుందని అన్నారు. లోక్ అదాలత్‌లో కేసు పరిష్కరించుకుంటే ఇరు వర్గాలు గెలిచినట్టే. ఈ లోక్ అదాలత్‌ల ద్వారా సమయం, డబ్బు వధా కాకుండా ఉంటుందని జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, ఇతర రాజీకి వీలున్న కేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి విక్రమ్, జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి నర్మద జనగాం జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కూరెళ్ల శ్రీనివాస్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది

- వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న గనుల, భూగర్భవనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి

వికారాబాద్, సెప్టెంబర్ 05, మనం ప్రతినిధి : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది, గౌరవప్రదమైనదని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గనుల, భూగర్భవనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని మంగళ వారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, 75 మంది జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ అమిత్ నారాయణ్, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ఎంపీపీ చంద్రకళ, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవిలతో కలిసి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు,మెమెంటోళ్లతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూకనిపించే దైవంగాఎందరో గొప్ప వ్యక్తులను తీర్చిదిద్దిన ఘనత గ్రామీణ ఉపాధ్యాయులదేనన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని గత తొమ్మిది ఏళ్ల కాలంలో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం రూ. ఒక లక్షా 87 వేల కోట్ల నిధులను ఖర్చు చేసిందని మంత్రి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థుల కోసం బీసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ గురుకులాలను స్థాపించి 12 వేల పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా బాధ్యతగా తీసుకొని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు సహకరించాలని మంత్రి కోరారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది ముఖ్యపాత్ర : జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణాల్లో ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. ఉపాధ్యాయులు మంచి విద్యను అందిస్తూనే విద్యార్థులు నైతిక విలువలు పాటించే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని కలెక్టర్ తెలిపారు. విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలతో ముందుకు సాగాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. దేశంలోని సంస్కృతి సాంప్రదాయాలకు భిన్నంగా పాశ్చాత్య ధోరణి కనిపిస్తుందని చెడుకు దూరంగా సమాజంలో విలువలతో కూడిన జీవనాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. పిల్లల భవిష్యత్తు చాలా ముఖ్యమని వారిలో ఆ నమ్మకానికి కలిగించేలా ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థ ముందుకు సాగేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో తోటి వారితో మంచిగా మెలిగేలా ఉండాలని దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా చాలా అవసరమని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షణా మరియు భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ సహకారంతో రూ.5 లక్షల 51 వేల 340 రూపాయల వ్యయంతో 192 మంది దివ్యాంగ విద్యార్థులకు 278 ఉచిత ఉపకరణాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వర్షాలు పడుతున్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు
- బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజు పటేల్)

బషీరాబాద్. సెప్టెంబర్ 05. మనం న్యూస్: గత రొండు రోజులుగా వర్షాలు కురుస్తున్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్)మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపుతున్నందున, రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్, విద్యుత్ వైర్లు వంటివి రైతులు తాకకుండాఉండాలి. చిన్నపిల్లలను బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులుగమనిస్తుండాలని అన్నారు. చెరువులలో చేపలు పట్టే మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలి. వాహన దారులు వెళ్లేక్రమంలో స్లీప్ అయ్యే అవకాశము ఉంటుంది, హెల్మెట్ తప్పకుండా ధరించాలి ఉరుములు మెరుపులు వచ్చే క్రమం లో చెట్ల వద్ద రైతులు ఉండకూడదని, ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీస్‌లకు మరియు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని నర్సిరెడ్డి సూచించారు.

ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నెరవేరిన తండావాసుల రోడ్డు సమస్య

బషీరాబాద్, సెప్టెంబర్ 05. మనం న్యూస్; బషీరాబాద్ మండల్ తొర్య నాయక్ తాండ మరియు పర్షానాయక్ తాండ గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా బషీరాబాద్ వెళ్లడానికి రోడ్డు లేనందున ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందిఆట్టి విషయాన్ని బషీరాబాద్ మండల్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి గారికి తెలపడం జరిగింది. వెంటనే అట్టి విషయాన్ని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి తెలపడంతో ఈ రోజు మాసన్ పల్లి గ్రామానికి వెళ్లి తాండవాసులతో చర్చించి ఏదైతే బషీరాబాద్ మార్గానికి వెళ్లే రోడ్డు మార్గానికి సంబంధించిన భూమిని పరిశీలించి అట్టి భూ యజమాని సురేష్ దొరతో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి ఫోన్లో మాట్లాడించడం జరిగింది. అలాగే ఎమ్మెల్యేసురేష్ దొరకి తండావాసుల రోడ్డు సమస్య కొరకు మీ భూమిలో కొంత భాగం రోడ్డు మర్గనికి అవసరం పడుతుంది కాబట్టి అట్టి స్థలాన్ని మీరు ఇవ్వాల్సిందిగా కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన భూ యజమాని సురేష్ దొర ఎమ్మెల్యేతో త్వరలో భేటీ అయి ఇట్టి స్థలాన్ని కేటాయిస్తానని తెలపడం జరిగింది ఇట్టి సమస్యని బషీరాబాద్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్) స్వయంగా దగ్గరుండి పరిష్కరించినందున తాండ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈట్టి కార్యక్రమంలో మాసన్ పల్లి గ్రామ ప్రజలు,తాండప్రజలు పాల్గొన్నారు.

భారీ వర్షానికి నీట మునిగిన పంటలు

పరిగి, సెప్టెంబర్ 05. మనం న్యూస్: 2 3 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పరిగి పరిసర ప్రాంతాలలోని పంట పొలాలన్నీ నీట మునిగాయి పత్తి మొక్కజొన్న కంది పంటలు వర్షం నీటితో పాడైపోయాయి కొన్ని రోజుల కిందటి వరకు వర్షం జాడ కనిపించలేదని రైతులు ఆవేదన చెందారు 2 3 రోజుల నుండి కురుస్తున్న వర్షం కూడా రైతన్నకు కన్నీటిని మిగిలించిందని రైతులు ఆవేదన చెందుతున్నారు

ఉత్తమ ఉపాధ్యాయులుగా శ్రీహరి రెడ్డి, అనితబాయి

- కలెక్టర్, డిఈఓ, మంత్రి చేతుల మీదుగా అవార్డు

కోడంగల్, సెప్టెంబర్ 05. మనం న్యూస్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా బొంరాస్ పేట్ మండలంలోని చౌదర్ పల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శ్రీహరి రెడ్డి, రేగడిమైలారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అనిత బాయిలు ఎంపికయ్యారు.ఈసందర్భంగా మంగళవారం రోజు జిల్లా కేంద్రంలో కలెక్టర్ నారాయణ రెడ్డి, డిఈఓ రేణుక దేవి, మంత్రి వర్యులు మహేందర్ రెడ్డిల చేతుల మీదగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. అనంతరం శాలువా పూల దండలతో ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డు పొందిన వీరిని బొంరాస్ పేట్ మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, విద్యావంతులు అభినందించారు.

భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అత్యవసర పరిస్థితుల్లో
- సహాయానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్, సెప్టెంబర్ 05, మనం ప్రతినిధి : గత రెండు రోజుల నుంచి కురుస్తున్న బారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి సూచించారు. రంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలలోని పాఠశాలలకు, కళాశాలలకు సెలవులను ప్రకటించిన నేపథ్యంలోఅవసరమైతే తప్ప ప్రజలు బయటికి వెళ్ళరాదని అన్నారు.వాగులు, వంకలు నీటితో నిండి పొర్లుతున్నందున రైతులు పొలాల్లోకి అవసరమైతే తప్ప వెళ్ళరాదని సూచించారుకరెంటు స్తంభాలను, తీగలను ముట్టుకోవద్దని చెప్పారు. జిల్లాల్లో కలెక్టర్‌తో పాటు అధికారులందరూ స్థానికంగా ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి మహేందర్ రెడ్డి ఆదేశించారు.వైరల్ ఫీవర్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇంటి పరిసరాల్లో దోమలు చేరకుండా ఉండేందుకు డ్రైనేజీ వాటర్ నిలవకుండా చూసుకోవాలని అన్నారు.

అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ ఆదేశాలు

అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాలు జిల్లాలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కుస్తుండడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, రెండు రోజుల పాటు భారీ వర్షం పడే అవకాశం ఉన్నందున అధికారులందరూ అప్రమత్తమైఅన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలలో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వర్షపు నీరు నిలవకుండా మురికి కాలువల గుండా నీరు సాఫీగా ప్రవహించేలా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి అందులో ఉన్న నివాసితులను పాఠశాలలు, గ్రామపంచాయతీ భవనాలలో సురక్షిత ప్రాంతాలకు తరలించాలని గ్రామపంచాయతీ మున్సిపాలిటీ అధికారులకు ఆదేశించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని వంగిన స్తంభాలు, వేలాడే విద్యుత్ తీగలు, ఫెన్సింగ్ లేని ట్రాన్స్ఫార్మర్‌ల వద్ద అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పశుసంపదకు, ప్రజల ప్రాణాలకు ఎలాంటి హాని కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో చెరువులు పొంగి పోలుతున్నందున రోడ్లపై నుంచి ఉధృతంగా నీరు ప్రవహించే ప్రాంతాలలో బ్యారికేడ్లు ఏర్పాటు చేసి పాదచారులు, వాహనదారులు దాటకుండా రెవెన్యూ, పోలీస్ సిబ్బంది 24 గంటలు కాపలాగా ఉండాలని సూచించారు. అన్ని గ్రామాలలో టామ్ టామ్ నిర్వహించి ప్రజలు తమ ఇండ్ల నుండి బయటకు రాకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్అండ్బీ, ఇరిగేషన్, మున్సిపల్, విద్యుత్ శాఖలతో పాటు రెవెన్యూ పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. ఇప్పటికే చెరువులు అన్ని నిండి ఉన్నందున భారీ వర్షాల కారణంగా చెరువు కట్టలు తెగి గండ్లు పడే అవకాశం ఉన్నందున ముందస్తుగానే అవసరమైన ఏర్పాట్లు చేసుకొని ప్రమాదాలను నివారించాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు. అధికారులు ఎవ్వరు కూడా సెలవులు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండి అవసరమైన సహాయక చర్యలు చేపడుతూ ప్రజలు, పశువుల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. అత్యవసర సహాయం కొరకు కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు, 79 95061192 ల్యాండ్ లైన్ 08416 – 235291 సంప్రదించాలని సూచించారు, ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, గ్రామపంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ శాఖల ఇంజనీర్ అధికారులు, తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

కోడంగల్, సెప్టెంబర్ 05. మనం న్యూస్: కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని రేయిన్‌బో పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘవేందర్ మాట్లాడుతూ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో, ఉపాధ్యాయులకృషి ఎనలేనిదని, నవ సమాజ నిర్మాణానికి గురువులే వారదులు. అలాంటి గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు. సర్వేపల్లి ఉపాధ్యాయ వృత్తికి చేసినసేవ, అంకిత భావాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమద్, అన్వర్, పార్వతి, స్వరూప, శ్వేత, కవిత, యాదమ్మ,శ్రీవాణి,నవనీత,నన,సామ్రిన్,శ్యామ్,పాల్గొన్నారు.

గులాబీ జెండా నీడలో ఎకతాటిగా పనిచేద్దాం

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్, సెప్టెంబర్ 05. మనం న్యూస్: వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో వికారాబాద్ మండలం పరిధిలోని పెండ్లిమడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు విట్టల్ రెడ్డి సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి, మోహన్ రెడ్డి,జనార్దన్ చారి, నర్సిములు బిజెపి నాయకులు నర్సిములు, సుభాన్ రెడ్డి వారి అనుచరులు మొత్తం కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి 40 మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి జాతర ఆహ్వాన పత్రిక అందజేత

బషీరాబాద్ సెప్టెంబర్ 05, మనం న్యూస్: తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని నీళ్లపల్లి. జలల్పూర్. ఇస్మాయిల్ పూర్. గ్రామాల యొక్క బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ని కలిసి తేదీ 10.09.23 నుండి 12.09.23 వరకు జరిగే శ్రీ ఏకంబరి రామలింగేశ్వర స్వామి జాతరకు రావాలని తాండూరు ఎమ్మెల్యేపైలెట్ రోహిత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏకంబరి రామలింగేశ్వర స్వామి ట్రస్టు చైర్మన్ గోపాల్ రెడ్డి. బీఆర్ఎస్ నాయకులు రుక్మా రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. సర్పంచ్ సువర్ణ ముకుంద్. వెంకటప్ప. సూర్య నాయక్ గ్రామస్తులు ఉన్నారు.

జీవితాంతం సబండ వర్గాల అభివృద్ధి ఆకాంక్షించిన గొప్ప మహనీయుడు

- ఎంఎంఆర్ తాండూరులో బీసీ జెండా ఎగిరినరోజేఆ మహనీయునికి నిజమైన నివాళులు
- బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి

తాండూరు, సెప్టెంబర్ 05. మనం న్యూస్: తెలంగాణ సర్దార్ మాజీ మంత్రివర్యులు స్వర్గీయ శ్రీ మాణిక్ రావు మహారాజ్ జయంతి వేడుకలు బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ తదితరులు మాణిక్యరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తాండూర్ ప్రాంతానికి తొలి దశ ఉద్యమ నేత జైలు జీవితం గడిపిన మహనీయులు తెలంగాణ సర్దార్ గ పేరుపొందిన మాణిక్ రావు వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే విధంగా కృషి చేయాలని మాణిక్ రావు జీవిత కాలం వెనుకబడిన తరగతులు బహుజన బిడ్డల అభివృద్ధి కోసం ఆకాంక్షించి చెన్నారెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు కూడా వారిని విభేదించి సబండ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు రూపొందించడంలో ముందున్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బీసీల కొరకు గళం విప్పిన మొట్టమొదటి బీసీ నేతగా చరిత్రలో నిలిచిపోయారని మాణిక్ రావు గొప్పతనం యావత్ తెలంగాణ గుర్తించింది అంతటి గొప్ప మహా ఉన్నతమైన వ్యక్తి కలలు కన్నా తాండూరు గడ్డపై బీసీ జెండా ఎగిరిన రోజే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారవుతామని ఈ సందర్భంగా రాజ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్యదర్శి సయ్యద్ సుకుర్ బిసి మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు లంక నర్సింలు ముదిరాజ్ సంఘం తాండూర్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్పి రవికాంత్ తాండూర్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రామ ముదిరాజ్ బిసి నియోజకవర్గ కార్యదర్శి బోయ రాధాకృష్ణ బీసీ సంఘం సోషల్ మీడియా ఇంచార్జ్ బస వరాజ్ బిసి నాయకులు బోయ మాధవ్ నాయి నరేష్ మతిన్ నగేష్ కిరణ్ తదితరులు పాల్గొని మాణిక్యరావు విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు.

ఎమ్మెల్యే ఆనంద్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం

- మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం సంతోష్ కుమార్

వికారాబాద్, సెప్టెంబర్ 05. మనం న్యూస్: వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను వచ్చే ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలవడం తథ్యం అని ఆయన గెలుపును ఎవరు ఆపలేరని ధారూర్ మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం,సంతోష్ కుమార్ తెలిపారు. మంగళవారం నాడు మనం దినపత్రికతో మాట్లాడుతూ. వికారాబాద్‌లో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని కుళ్ళు కుతంత్రాల రాజకీయానికి చమర గీతం పాడారని కొందరు స్వార్థ రాజకీయం కోసం అసమ్మతి అని ముసుగు వేసుకున్నారని ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరని ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పై పూర్తి విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌పై పూర్తి విశ్వాసం ఉండడం వల్లనే రెండవసారి కూడా అవకాశం కల్పించారని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ రాజకీయాల్లోకి యువకులను తేవాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలను మధ్యవర్తులు ఎవరు లేకుండా నేరుగా ప్రజలకు అందజేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ప్రజలు మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ఎమ్మెల్యేను కలిసే అవకాశం వికారాబాద్‌లో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తోనే ప్రారంభమైందని గతంలో ఎమ్మెల్యేను కలవాలంటే హైదరాబాద్ పోవలసి వస్తుండేదని హైదరాబాద్ వెళ్ళినా కూడా కలవని పరిస్థితులు ప్రజలు ఎన్నో చూశారని అందుకే అనునిత్యం ప్రజలలో ఉంటూ అన్న అంటే నేను ఉన్న అని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఏకైక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అని అన్నారు. నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి వికారాబాద్ ను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని 50 సంవత్సరాల నుండి పరిష్కారం కాని సమస్యలను కేవలం ఐదు సంవత్సరాలలోనే శాశ్వత పరిష్కారం చూపారని వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను భారీ మెజారిటీతో గెలిపించడానికి భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు పార్టీ సభ్యులు పార్టీ కుటుంబ సభ్యులు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

సమాజానికి మార్గదర్శి ఉపాధ్యాయుడు

సూర్యాపేట, సెప్టెంబర్ 05, మనం ప్రతినిధి: సమజాన్ని తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు మార్గదర్శిలా ముందుకు నడిపే వృత్తే ఉపాధ్యాయ వృత్తి అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం గురుపూజోత్సవంలో భాగంగా నూతన కలెక్టరేట్ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొని మంత్రి మాట్లాడుతూ. విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం పెనుమార్పులను చేపట్టిందని, దేశంలోనే విద్యారంగ ప్రక్షళన సిఎం కేసిఆర్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు. భారతీయ తాంత్రిక ధృక్పదానికి ప్రపంచ దేశాలకు అందించిన వ్యక్తి సర్వేపల్లి రాధకృష్ణ అని కొనియాడారు. ప్రపంచానికి రాష్ట్రపతికంటే ఎక్కువగా తత్వవేత్తగానే ఆయన ప్రపంచానికి పరిచయమన్నారు. అన్ని వర్గాల పేద బిడ్డలను కార్పోరేట్ విద్యనందించాలనే లక్ష్యంతో సిఎం కేసిఆర్ ఎన్నో గురుకులాలను నేల కొల్పి దేశాన్ని రోల్ మోడల్‌గా నిలిచారని తెలిపారు. గురుకులాలను ప్రతి సంవత్సరం పెంచుతూ పోతున్నారని, ఒక్కోక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ. 1.25 లక్షలు ఖర్చు చేస్తుందని అన్నారు. విద్యరంగంలో ముఖ్యమంత్రి గురుకులాలను తీసుకువచ్చి కొత్త చరిత్రను సృష్టించారని, ప్రైవేటు బాట వీడి ప్రభుత్వ గురుకులాల్లో ఎంతో విద్యార్థులు చేరుతున్నారంటే వీటిని ఏస్థాయిలో అభివృద్ధి పరిచారో అర్థం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. సమఖ్య రాష్ట్రంతో పోలిస్తే తెలంగాణలో విద్యరంగం మూడు పూవ్వులు ఆరుకాయాలుగా వర్ధిల్లితుందని దీనిలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేదని కొనియాడారు. అనంతరం ఉత్తమ ప్రతిభకనబరిచి ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలను అందించి సన్మానించారు. అంతకు ముందు డా. సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభసభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, జడ్పి చైర్‌పర్సన్ గుజ్జాదీపిక, వైస్ చైర్మన్ గొపగాని వెంకటనారాయణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, డీఈఓ ఆశోక్, పి ఈటీ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సూర్యాపేట, సెప్టెంబర్ 05, మనం ప్రతినిధి: మహిళా సంక్షేమం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 18వ వార్డు సుందరయ్య నగర్‌లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇండ్ల స్థలాల పంపిణి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఒక విజన్‌లా పనిచేస్తుందని, సర్కార్ అందించే పథకాలు దాదాపు అన్ని మహిళా పథకాలేనని తెలిపారు. రోడ్లు, సైడ్‌కాలువ, త్రాగునీరు మరెన్నో పథకాలను చేపట్టి మౌళిక వసతులు అందించామని తెలిపారు. పట్టాల ద్వారా లబ్దిదారులు శాశ్వత హక్కు కల్పించామని, రెండో విడుతలో మరో 40మందికి పట్టాలు త్వరలో అందించనున్నట్లు స్పష్టం చేశారు. గత పాలకుల వలన పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, పేదలకు ఇచ్చిన ఇండ్లకు బ్యాంకు బకాయి రూ. 4వేల కోట్లు ప్రభత్వమే చెల్లించి పేదలకు రుణాల విముక్తి కల్పించామని, ముమ్మాటికి పేదల పెన్నిది సిఎం కేసిఆరే అని గుర్తు చేశారు. 20 సంవత్సరాల చిరకాల పేదల స్వప్నాన్ని నిజం చేశానని ఆనందం వ్యక్తం చేశారు. సూర్యాపేట మండలానికి చెందిన 95, చివ్వెంల మండలానికి 2 మొత్తం 97 మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, ఎమ్మార్వో శ్యామ్ సుందర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ కమల చంద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 5, మనంన్యూస్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్ మండలంలోని 9మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనారు. మంగళవారం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎండీ. అబ్దుల్ లతీఫ్, ఎండీ. జానీబేగం, ఎం. రేణుక, ఎం. వెంకటరమణ, బీ. నాగేశ్వర్‌రావు, కే. పురుషోత్తంరావు, పుతిలిబేగం, ఏ. రాజశేఖర్ రెడ్డిలు సూర్యపేటలోని కలెక్టర్ కార్యాలయంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రావు, డీఈవో అశోక్‌ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన వారిని మండల విద్యాదికారి భూక్య సైదానాయక్, ఎంఎన్ఏ బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, ఎంఆర్సి సిబ్బంది అభినందనలు తెలిపారు.

సీఎం రిలీఫ్ పండ్ చెక్కు పేదలకు వరం

జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): సీఎం రిలీఫ్ పండ్ చెక్కు పేదలకు వరమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నిమ్మల సుక్కమ్మ ఇటీవల ఆనారోగ్యంకు గురికావడంతో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదేశానుసారం రూ. 48000/- చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో కొప్పుల సోమిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పున్న హరిప్రసాద్, కార్యదర్శి కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, బొమ్మరబోయిన వెంకన్న, నిమ్మల యాదయ్య, కుంభం నాగరాజు, నర్సింగ వెంకన్న, లొడంగి నాగరాజు, యాగానందం, చింతల సురేష్, గోగుల రాంమ్మూర్తి, సోమయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వట్టె జానయ్యకు బిఎస్పీ అండగా ఉంటుంది

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 05, మనం న్యూస్: డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్‌కు బిఎస్పీ(బహుజన్‌సమాజ్‌వాది పార్టీ) అండగా ఉంటుందని రాష్ట్ర కన్వీనర్ ఆర్ఎస్ ప్రవీణ్ కూమార్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రం గాంధీనగర్‌లోని వట్టె జానయ్య యాదవ్ నివాసానికి వచ్చి ఆయన కుటుంబ సభ్యులను మనోధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ఓడిపోతాననే భయం పట్టుకుందని అందుకే జానయ్య యాదవ్‌పై అక్రమంగా కేసులు బనాయించి భయందోళను గురి చేస్తున్నారని అన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో మంత్రికి అనుచరుడుగా ఉన్న జానయ్య అవినీతి అక్రమాలు తాను వచ్చే ఎన్నికల్లో పోటీచేస్తానని చెప్పడంతో ఒక బిసీకి చెందిన వ్యక్తిని ఎదగనీయకుండా చేసేందుకే ఈ కేసులని అన్నారు. అక్రమాలు, అవినీతి చేసేదంతా మంత్రేనని, కాందీశీకులకు చెందిన వందల ఎకరాల భూమిని కాజేయాలని చూస్తే అది గమనించిన కలెక్టర్‌ను రాత్రి కిరాత్రే ఆ ప్రాంతంనుండి బదిలీ చేయించారని అన్నారు. మంత్రికి ఎదురుతిరిగే సరికి అది సహించలేక బాధితుల చేత కేసులు బనాయిస్తున్నాడని, 9 ఏండ్లుగా అక్రమాలు చేస్తుంటే ఏం చేస్తున్నారని ఆరోపించారు. బిఎస్పీ వట్టె జానయ్యకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. పోలీసులను తాను కోరేది ఒక్కటేనని అక్రమార్కులకు వత్తాసు పలుకకుండా మానవత్వంతో ప్రవర్తించాలే కాని సిగ్గుతో తలదించుకునేలా ఉండకూడదని అన్నారు. గాంధీనగర్ కాశ్మీర్‌లో ఉందా అని ప్రశ్నించారు. తాము జానయ్యకుటుంబానికి భరోసా ఇచ్చేందుకు వస్తుంటే పలు చోట్ల తమను అడ్డుకునే ప్రయత్నాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డీ నేటర్ వెంకటేష్ చౌహాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, జిల్లా అధ్యక్షుడు బుడిగే మల్లేష్ యాదవ్, అభ్యందర్, దయాకర్, బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో మళ్ళీ అధికారం బీఆర్ఎస్‌దే

- అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి, సెప్టెంబర్ 5, మనంన్యూస్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గానుగబండ గ్రామానికి చెందిన 40మంది వివిధ పార్టీల నుండి మాజీ చేపల సంఘం సోసైటి మాజీ చైర్మన్ తిరుపతయ్య,నాగేశ్వర్‌రావు కృష్ణకుమారి, పుల్లయ్యఅనసూర్య, మహేస్‌శిరీషా, మహేందర్‌మమత, గోపిశిరీషా, నాగయ్యవీరమ్మ, రామయ్య అక్కమ్మ, వెంకయ్య, సైదులు, నర్సమ్మ, పుష్ప, హుస్సేన్, మహబూబ్, మెగలాలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. మళ్ళీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే అని ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని, బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు ప్రధాన పోషించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రతికార్యకర్తకు అండగా ఉంటానని పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కలిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

హుజూర్‌నగర్/గరిడేపల్లి, సెప్టెంబర్ 5, మనం న్యూస్: డా॥ సర్వేపల్లి రాధాకష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎండీఆర్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయు ల ందరిని వేదికపై ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించా రు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ. తల్లిదండ్రుల తర్వాతదైవం కంటే ముందు స్థానం గురువుకే ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ సాం స్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డి, ఏవో పింగళి నర్సిరెడ్డి, ఉ పాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. గరిడేపల్లిలో. మండల పరిధిలోని పానుగోడు గ్రామంలో ఉన్న సెయి ట్ జోసప్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ అనుషా, ఉపాధ్యాయులు ఫాధర్ జోనేష్, జోసప్, సిస్టర్స్ జైమోల్, సుజిత, ఉపాధ్యాయులు అరుణ, వీరస్వామి, జ్యోతి, ఉపేం ద్రచారి, కిరణ్, జరిన, ఝాన్సీ, మౌనిక, స్వాతి, మమత, లక్ష్మీ, గురుస్వామి, నాగరాజులు పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధుల ఇండ్ల నుండి మట్టి సేకరణ

తిరుమలగిరి, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): అజాదిక అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలలోని స్వాతంత్ర సమరయోధుల జవాన్ల ఇండ్ల నుండి మట్టి సేకరణ కార్యక్రమాన్ని బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి ఇంఛార్జి కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆదేశాల మేరకు గ్రామంలో తిరిగి స్వాతంత్ర సమరయోధులు ఆర్మీ జవాన్ల ఇంటింటికి వెళ్లి మట్టిని సేకరిస్తున్నమని తెలిపారు. తిరుమలగిరి మున్సిపాలిటి కేంద్రంలో స్వాతంత్ర సమరయోధులు వెలిగేటి గోపాల్ (96) రిటైర్డ్ ఆర్మీ జవాన్ సంకేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి, పెండెం ఆంజనేయులు ఇళ్ల నుండి మట్టిని సేకరించిమని చెప్పారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటి అధ్యక్షుడు హనుమంతుయాదవ్, జిల్లా నాయకులు యాదగిరి, దిన్‌దయాల్, నాగు, వెంకన్న, కొండ సోమయ్య, సుబాష్‌రెడ్డి, సోమిరెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం

తిరుమలగిరి, సెప్టెంబర్ 05, మనం న్యూస్: పట్టణంలోని 7వ వార్డు బుడిగ జంగాల కాలనీలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్య అన్నధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, సభ్యులు కందుకూరి లక్ష్మయ్య, డా. సురేష్ యాదవ్, వెంకట్‌రెడ్డి, రామచందర్‌గౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

సూర్యాపేట, సెప్టెంబర్ 05, మనం ప్రతినిధి: సూర్యాపేట పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సద్దల చెరువులో గుర్తు తెలియని మృత దేహం మంగళవారం లభ్యమైనట్లు పట్టణ ఎస్సై సైదులు తెలిపారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సూమారు 60 ఏండ్ల వయస్సు ఉన్న వృద్ధుడి మృతదేహం చెరువులో పడడాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని వెలికి తీసి పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురికి తరలించినట్లు తెలిపారు. మృతదేహాన్ని గుర్తించిన వారు పట్టణ సిఐకి చరవాణి 87126 86005, 8712582352 సంఖ్యలను సంప్రదించాలని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎంపిటిసి సైదమ్మ కూమారుని మృతికి మంత్రి సంతాపం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 05, మనం న్యూస్: మండల పరిధిలోని పోట్లపహాడ్ గ్రామ ఎంపిటిసి సైదమ్మ కూమారుడు విక్రం సోమవారం రాత్రి మృతి చెందడంతో మంగళవారం విషయం తెలుసుకున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హుటాహుటిన గ్రామానికి చేరుకుని విక్రమ్ మృత దేహంపై పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి దంపతులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు ఓదార్చారు. ఈ సంతాపం తెలిపినవారిలో జడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, జడ్పిటిసి మామిడి అనిత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంగరి యుగేంధర్, జానకిరాంరెడ్డి, సర్పంచ్ రామినేని కృష్ణయ్య, రేవతి, నాగరాజు, శ్రీనివాస్, శోభన్, తదితరులు ఉన్నారు.

ప్రతి పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటుహక్కు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 05, మనం న్యూస్: ఒక వ్యవస్థకు ప్రజాప్రతినిధి ఎంతఅవసరమో ఆ ప్రజాప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరమని స్థానిక సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి చెందాలి, సమజం పురోగతి సాధించి మనం బాగుపడాలనే తాపత్రయం ఉండట మేకాదు, ఓటు ముఖ్యమే అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటును వేయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మామిడి రేవతి, బిఆర్ఎస్ నాయకులు దొంగరి యుగేంధర్, అంజయ్య, నాగార్జున, వెంకటేశ్వర్లు, కృష్ణరెడ్డి, జగన్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై ప్రజలకు అవగాహన

గరిడేపల్లి, సెప్టెంబర్ 5, మనం న్యూస్: మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్, హైదరాబా ద్‌కు చెందిన బియస్సీ డిగ్రీ కోర్సు విద్యార్థినీ లు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో గ్రా మీణ మహిళలకు పోషకాహార లోపల వలన కలిగే వ్యాధులు, అ లాంటి వ్యాధుల పోరాడటానికి తీ సుకోవాల్సిన ఆహారం గురించి అవగాహణ కల్పించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా హజ రై శాస్త్రవేత్త సుగంధి పోషకాహారాలు, వాటి ప్రాముఖ్యత గురించి గ్రామప్రజలు వారి మాటలలో వివరించా రు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనిత, విద్యార్థులు శ్వేత, స్నేహ, అక్షిత, సిందు జ, హర్షిత, మధుమిత, రజిత, నాజ్నీన్, పుష్ప, గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో రిటైర్డ్ ఉద్యోగుల సహకారం తీసుకుంటాం

- జిల్లా కలెక్టర్ డా: బి. గోపి

కరీంనగర్‌బ్యూరో, సెప్టెంబర్ 05, (మనంన్యూస్) ప్రభుత్వానికి సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సేవలను, సహకారాన్ని అభివృద్ధి పనుల్లో తీసుకుంటానని జిల్లా కలెక్టర్ డాః బి. గోపి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇందిరానగర్ పెన్షనర్ భవన్ లో డాః సర్వేపల్లి రాదకృష్ణ జయంతి వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ డా: బి. గోపి ముఖ్యఅతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులలో పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల(పించను దారుల) అనుభవాలను, సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటానని తెలిపారు. వృద్ధాప్యంలో వారి పిల్లల ఆదరణ కరువవ్వడం బాధాకరమైన విషయమని, వృద్ధులు పిల్లలకు ఆస్థులు అప్పజెప్పి అనాథలుగా దిక్కులేని వారిగా ఉండకూడదని, చట్టంలో వారికి కల్పించబడిన హక్కులను, సౌకర్యాలు ఏంటి,వాటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలనే విషయాలను గురించి ప్రతి ఒక్కరి తెలియజేసేలా అవగాహన కల్పించే బాధ్యత ప్రతిఒక్కరిదని, దానికి సంబంధించి పుస్తకాలను కూడా వృద్ధులకు అందజేయాలని సూచించారు. చివరగా వివిధ రంగాలలో సేవలందించిన రిటైర్డ్ ఉద్యోగులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొద్దుల లక్ష్మయ్య, కట్ట వేణుగోపాల్, కట్ట ఆనందం, రామచంద్రం, సుదర్శన్, రామస్వామి ఇతర రిటైర్డు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ బోర్డుకు వెళ్ళడానికి మరోసారి అవకాశం ఇవ్వాలని వినతి

మంచిర్యాల, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): తమ వారసులకు సింగరేణిలో ఉద్యోగం కోసం మరోసారి దరఖాస్తు పెట్టుకునిమెడికల్ బోర్డు కు వెళ్ళడానికి మరోసారి ఒక అవకాశం ఇవ్వాలని మెడికల్ బోర్డు కు వెళ్లి అన్ పిట్ కాకుండా' సేమ్ ఫర్ జాబ్' అని పిట్ ఐన సింగరేణి కార్మికులు కోరుతున్నారు. ఈ మేరకు వేజ్ బోర్డు సభ్యులు,సింగరేణి కాలరీస్ ఎంపాయిస్ యూనియన్ సిఐటియు జనరల్ సెక్రెటరీ మంద నరసింహారావు ను కలిసి మొర పెట్టుకున్నారు. సింగరేణి లో డిపెండెంట్ ఉద్యోగం కావాలంటే ఉద్యోగి మెడికల్ అన్ పీట్ కావాలి. మెడికల్ అన్ పిట్ అయినా ఉద్యోగి స్థానం లో కొడుకు లేదా కూతురు లేదా అల్లుడు ఇలా ఎవరో ఒకరికి అన్ పిట్ ఐనఉద్యోగి కోరిక మేరకు వారికి సింగరేణి యాజమాన్యం డిపెండెంట్ ఉద్యోగంఇస్తున్నది. కొంతమంది అన్ పిట్ కాకుండా పిట్ అవుతున్నారు. అలాంటి వారు మెడికల్ బోర్డు కు పెట్టుకోవడానికి అవకాశం లేదు. నిబంధనల ప్రకారం రెండు ఏళ్ల కు పైగా సర్వీస్ లేకపోవడంతో వారికి అన్ పిట్ కు అవకాశంలేనందున రెండవసారి మెడికల్ బోర్డుకు దరఖాస్తు అవకాశం లెనందున తమ వారసులకు సింగరేణి ఉద్యోగం చేజారి పోతున్నదని సర్వీస్ తో సంబంధం లేకుండాఒకే ఒక్కసారి మరో అవకాశం ఇవ్వాలని మెడికల్ బోర్డు కు వెళ్లి పిట్ ఐన ఉద్యోగులు కోరుతున్నారు. ఈ మేరకు దరఖాస్తు కు మరోసారి అవకాశం కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. మెడికల్ బోర్డుకి వెళ్లి మెడికల్ అన్ ఫిట్ కాకుండా ఫిట్ అయినా కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ కిందఅవకాశం ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఉన్నా, మెడికల్ అన్ ఫిట్‌కి అర్హత కలిగి ఉన్న అన్యాయం జరుగుతున్నదని వారు వాపోయారు. తమకు న్యాయం చేయాలని వన్ టైం సెటిల్మెంట్ కింద మెడికల్ బోర్డు కువెళ్ళడానికి అవకాశం ఇవ్వాలని, తమ కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్రప్రభుత్వాన్ని సింగరేణి యాజమాన్యం ను కోరారు. తమకు పూర్తి మద్దతు తెలుపుతున్నామని విషయాలను ప్రభుత్వం దృష్టికి, సింగరేణి యాజమాన్యందృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా ప్రయత్నిస్తామని సి. ఐ.టి.యు.తరపున నర్సింహా రావు హామీ ఇచ్చారు.

టీచర్ల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

- సమాజంలో ఉన్నతమైన స్థానం టీచర్లదే
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, సెప్టెంబర్ 5, (మనం న్యూస్): విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం పరితపిస్తున్న టీచర్ల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం గోదావరిఖని కళ్యాణ్ నగర్ లోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో జరిగిన టీచర్స్‌డే వేడుకలకు ఎమ్మెల్యే చందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్నతమైన గౌరవం టీచర్లకే దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ టీచర్ల సంక్షేమం కోసం గౌరవ వేతనం అందిస్తూ, పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ, మౌలిక సదుపాయాలను కల్పించారని అన్నారు. పిల్లల విద్య హక్కు కోసం సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. మంచి అలవాట్లు, నేర్పించిన పాఠాలతోనే పిల్లలు సమాజంలో గుర్తింపు పొందుతారని, గురువుల ఆశీస్సులతో ఎంతోమంది ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని వివరించారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం మార్గం వేసే గురువులకు ప్రతిరోజు పాదాభివందనం చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఆపిల్ కిడ్స్ టీచర్లను శాలువా, జ్ఞాపికతో ఎమ్మెల్యే చందర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక రావు, కార్పొరేటర్ బాల రాజ్ కుమార్, పాఠశాల నిర్వాహకురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అందజేసే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్

వరంగల్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : మహిళలు చేసే ఫిర్యాదులపై పోలీసు అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీసు అధికారులకు సూచించారు. వరంగల్ కమిషనరేటకు చెందిన పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం కేయూసిలోని సెనేట్ సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 9 వ తేదీన నిర్వహించబోవు లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేందుకుగాను స్టేషన్ అధికారులు యత్నించాలని, నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం పడకుండా ట్రాఫిక్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలకు మచ్చ తీసుకవచ్చే విధంగా పోలీసు అధికారులు వ్యవహరించవద్దని, మహిళా పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని పోలీస్ అధికారులకు సూచించడంతో పాటు, శాంతి భద్రతలపై ప్రస్తావిస్తూ పోలీస్ స్టేషన్ ల వారిగా గత మూడు సంవత్సరాల క్రితం ఆస్తి నేరాలకు పాల్పడిన నేరస్తుల ప్రస్తుత స్థితిగతులను విచారించాలని, అలాగే రౌడీ షీటర్ల వ్యవహారశైలిపై కూడా పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని, పోలీస్ స్టేషన్ వారిగా గుర్తించిన నేరస్తులపై పీడీ యాక్ట్ నమోదుకు తగు చర్యలు తీసుకోవాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం పోలీస్ స్టేషన్ వారిగా నమోదయిన కేసులు, నేరస్తుల అరెస్టు, కేసుల దర్యాప్తు జరుగుతున్న తీరుతెన్నులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు మురళీధర్, రవీందర్, సీతారాం, ట్రైనీ ఐపిఎస్ అంకిత్ తోపాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, సబ్-ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

శాయంపేట, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : విద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న 13 మంది ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల ప్రజా ప్రతినిధి మెతుకు తిరుపతి రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. విద్యార్థి దశ నుంచి ఉన్నతమైన శిఖరాలకు అధిరోహించే విధంగా ఉపాధ్యాయుడు విద్యార్థులను తయారు చేస్తాడని, అలాంటి ఉపాధ్యాయులను గురువు పూజోత్సవం సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపధ్యాయులను సన్మనిచడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రమాదేవి, ఎంపిడిఓ కష్ణమూర్తి, పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన నార్కోటిక్ అధికారులు

వరంగల్, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనంగా నెలకొల్పబడిన తెలంగాణ స్టేట్ నార్కోటిక్ యాంటీ బ్యూరో పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీస్ అధికారులు వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మార్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. సిపిని కలిసిన వారిలో ఏసిపి సైదులు, ఇన్స్పెక్టర్లు రాజేష్ నాయక్, సురేష్ వున్నారు. రాష్ట్రంలో మత్తు పదార్థాల విక్రయాల నియంత్రణకై ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నార్కోటిక్ యాంటి బ్యూరో పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు కు అధికారులు అదేశాలు జారీ చేశారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు అందుకున్న స్వరూప బుచ్చిరెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవంలో కరీంనగర్ హనుమాన్ నగర్‌లోని వసంత్ వ్యాలీ పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయురాలు ఏ స్వరూప బుచ్చిరెడ్డి మంత్రి గంగుల కమలాకర్ ,కలెక్టర్ గోపి శాసనసభ్యులు రసమయి బాలకిషన్, సుంకే రవి శంకర్ ,డిఇఓ సిహెచ్ జనార్దన్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర వహించిన వారి గొప్ప గురువులని కొనియాడారు .ఉపాధ్యాయుడు అంటే విద్యార్థులకు వెలుగునిస్తూ కరిగిపోయే క్రొవ్వత్తిలాంటివాడని ఉపాధ్యాయునికి మించిన గొప్ప గురువు మరొకరు లేరని అన్నారు. ఈ సందర్భంగా వసంత్ వ్యాలీ పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

లయన్స్ క్లబ్ అధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల వెంకటేశం అధ్యక్షతన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ నాయక్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దామోదర రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం లయన్స్ క్లబ్ 320జి డిస్టిక్ గవర్నర్ రాజీ రెడ్డి,పిజిడి శివ ప్రసాద్‌ల జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ల యన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజేష్ కన్నా, కోశాధికారి దేవేందర్ రెడ్డి, వేణు గోపాల్, సత్యం, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, నారాయణ రెడ్డి, చంద్ర మోహన్, శ్రీనివాస్ రెడ్డి, గణపతి, రాజు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు

మంచిర్యాల, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): సర్వే పల్లి రాధాకృష్ణ జయంతి మరియు ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను స్థానిక గర్మిళ్ల లోని శ్రీ సరస్వతి శిషు మందిర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానాచార్యులు వి. రాజు. ఆచార్యని శ్రీమతి సృజన, విద్యార్థివైభవ్, తదితరులు మాట్లాడారు. రాధాకృష్ణ గొప్ప తనాన్ని, ఉపాధ్యాయ దినోత్సవం విశిష్టతను గొప్ప తనాన్నిచేసినటువంటి కృషిని విపులంగా వివరించారు. మీరు నా కృష్ణుడు.. నేను మీఅర్జునుడిని అని మహాత్మా గాంధీ జీ సర్వేపల్లి రాధా కృష్ణన్ ను శ్రీకృష్ణునితో పోల్చారని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌మన కుటుంబం తర్వాత ఉపాధ్యాయులే మంచి భవిష్యత్తుకు తోడ్పడుతారని అండదండగాఉంటారని అన్నారు. విద్యాపరంగా, భావోద్వేగపరంగా, సామాజికంగా,ప్రవర్తనాపరంగా విద్యార్థులకు మంచి విషయాలు బోధించి, మార్గనిర్దేశంచేస్తున్న ఉపాధ్యాయులందరికీ టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అజ్ఞానమనే చీకటిలో ఉన్నవారికి గురువు అనుగ్రహం కలిగిన నాడు అజ్ఞాని కూడా జ్ఞానవంతుడు అవుతాడని, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీ మనజీవితాల్లో వెలుగులు నింపుతున్న టీచర్లను స్మరించుకుంటూ టీచర్స్ డే జరుపుకోవాలన్నారు.

మంత్రి గంగుల కుటుంబ సభ్యులకు ఇడి నోటీసులు

- శ్వేతా గ్రానైట్ ఫెమా నిబంధనలు ఉల్లంఘిచినట్లుగా గుర్తింపు

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 5, (మనం న్యూస్):రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు చెందిన శ్వేతా గ్రానెట్స్ ఫెమా నిబంధలు ఉల్లంఘించినట్టుగా గుర్తించిన అధికారులు నోటీసులు అందించారు. గతేడాది నవంబర్‌లో శ్వేతా ఏజెన్సీలో సోదాలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే చైనాకు గ్రానైట్ ఎగుమతి చేసిన సందర్భంలో అవకతవకలు జరిగినట్టుగా నిర్ధారణకు వచ్చినట్టుగా తెలుస్తోంది. 7.6 లక్షల క్యూబిక్ మీటర్ల గ్రానైట్ అక్రమంగా తరలించినట్టుగా ఈడీ అధికారులు గుర్తించినట్టుగా తెలుస్తోంది. 4.8 కోట్ల రూపాయల మేర ఉల్లంఘనలకు పాల్పడినట్టుగా గుర్తించినట్టుగా సమాచారం. హవాలా మార్గంలో డబ్బు బదిలీ అయినట్టుగా తేల్చారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులో 50 కోట్ల రూపాయల వరకు పెండిగ్‌లో ఉండగా 3 కోట్లు మాత్రమే చెల్లించినట్టుగా ఈడీ అధికారులు గుర్తించారు.

ఏ బంధు ఐనా బిఆర్ఎస్ నాయకులకే

- వచ్చే ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెడుతారు
- కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): ఏ బంధు ఐనా బిఆర్ఎస్ పార్టీ నాయకులకే వస్తుందని అది కూడా కొంత మందికే అందరికి వస్తుందని భ్రమలు కల్పించి ఓట్లు దండుకొని మరొక సారి మోసం చేయాలని చూస్తున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు.స్వంతపార్టీ కార్పొరేటరే కలెక్టరుకు ఫిర్యాదు చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారు,వచ్చే ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెడతారని తెలిపారు.దళిత బందు,బిసి బందు,మైనారిటీ బందు ఏదైనా ఇచ్చేది అరకొరనే అని అది కూడా పేదలకు ఇవ్వకుండా బిఆర్ఎస్ నాయకులకు, కమీషన్ ఇచ్చిన వారికి ఇస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.జనాభా ప్రాదిపదికన డివిజన్లలో అర్హులకు ఇవ్వాలని ఎక్కువ మంది ఉన్న డివిజన్లలో కూడా పది పన్నెండు ఇవ్వడమేంటనీ నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజలకు ఆశ చూపి ఓట్లు దండుకొని చేతులెత్తేయడం బిఆర్ఎస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటరే కలెక్టర్ కు ఫిర్యాదు చేసే దుస్థితి దాపురించిందని ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.

అమరవీరుల స్మృతివనం కొరకు మట్టి సేకరణ

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న నామట్టి నాదేశం కార్యక్రమం బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విజయ గణపతి దేవాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మహాంకాళి శ్రీనివాస్ అధ్వర్యంలో ఢిల్లీలో 70 వేల చెట్లతో ఏర్పాటు చేసే అమర వీరుల స్మృతి వనం కొరకు మట్టిని సేకరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంజీవరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనువాస్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుముళ్ల పోషం,ఐటిసెల్ సోషల్ మీడియా మండల ఇంచార్జి వేముల అశోక్,చెన్నూరు కన్వీనర్ అక్కల రమేష్,మండల రూరల్ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, పట్టణ ప్రదాన కార్యదర్శి మాసు సత్యనారాయణ, సీనియర్ నాయకులు దండు రాజేందర్,ముద్దసాని శ్రీనువాస్, కందికట్ల వెంకటేష్,వైద్య శ్రీనివాస్,మహిళ నాయకురాయలు వేముల సరస్వతి, రమాదేవి, మల్లక్క,ప్రవళీక పాల్గొన్నారు.

సింగపురం ఇందిరకు మద్దతు ఇచ్చి ఆశీర్వదించిన మందకృష్ణ మాదిగ

శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 5, మనం న్యూస్ : హైదరాబాద్ లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర ఆఫీస్ కి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకష్ణ మాదిగ విచ్చేసి తమ మద్దతును ఇచ్చి ఆశీర్వదించారు.

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

తొర్రూరు, సెప్టెంబర్ 05. (మనం న్యూస్): దేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూల్లో వాసవి దేవస్థానం కమిటీ అధ్యక్షులు చల్వాది సత్యనారాయణ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిస్తున్న 30 మందికిపైగా ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితాలలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలతో పాటుగా క్రమశిక్షణను అలవర్చుకొని తమ జీవితాల్లో ఉన్నత స్థాయికి చేరుకొని చదువుకున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు తమ గ్రామాలకు మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులని విద్యను బోధించే గురువు దైవంతో సమానంగా భావిస్తూ మంచి బుద్ధులు నేర్చుకొని సాధించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వి రావు మాట్లాడుతూ సమాజ సేవలో పాల్గొంటూ తమ బాధ్యతలను గుర్తించి సన్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, తెలంగాణ సామాజిక రచయితల సంఘం అధ్యక్షులు ఇమ్మడి రాంబాబు, గోశాల అధ్యక్షులు పెరుమాల్ల చక్రపాణి, ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్ రావు, దాసరి చంద్రమౌళి, ఎం రవి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సి హెచ్ స్వామి, స్టాఫ్ సెక్రటరీ సోమయ్య,వినోద్ రెడి, కే రాణి మరియు స్టాఫ్ బృందం పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కుర్చీల బహుకరణ

- టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్

పెద్దవంగర, సెప్టెంబర్ 05. (మనం న్యూస్): ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు కుర్చీలను టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్ బహుకరించారు, మంగళవారం రోజున మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అయిన రామచంద్రు తండ ప్రధానోపాధ్యాయులు టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు చిక్కాల సతీష్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తన స్వంత ఖర్చులతో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పెద్దవంగర పాఠశాలకు సుమారు 7000 రూపాయల విలువ గల 12 కుర్చీలను అందించారు. ఈ సంద ర్భంగా టిపిటిఎఫ్ జిల్లా నాయకులు సోమారపు ఐలయ్య, పాఠ శాల స్పెషల్ ఆఫీసర్ గంగరపు స్రవంతి మాట్లాడుతూ చిక్కాల సతీష్ సేవ గుణాన్ని కొనియాడారు. పాఠశాలలో ఫర్నిచర్ కొరత ఉందని చెప్పిన వెంటనే స్వంతంగా కుర్చీలు అందజేసినం దుకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గు ర్రం శేఖర్, కోట వెంకటేశ్వర్లు, కేజీబీవీ ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయ వేడుకకు హాజరైన వారికి ధన్యవాదాలు

- మండల అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్

గూడూరు, సెప్టెంబర్ 05. (మనం న్యూస్) : గూడూరు మండల కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ విలేకరుల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభ వేడుకకు ముఖ్య అతిథులుగా వచ్చిన రాష్ట్ర, జిల్లా నాయకులకు అయా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, జిల్లా మండల స్థాయి మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఓబిసి సెల్, ఎస్టీ సెల్, ఎస్సి సెల్, మైనారిటీ సెల్, ఎన్ఎస్యుఐ, సేవాదళ్, రాహుల్ యూత్ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యకర్తలకు కొత్త ఉత్తేజాన్ని కలిగించే విధంగా పాల్గొనందుకు మరోకసారి వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి, గూడూరు వార్డు సభ్యుడు యాదగిరి సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదవుల ఆర్థికాభివృద్ధికి గొర్రెల పథకం

మరిపెడ, సెప్టెంబరు 05. (మనం న్యూస్) : యాదవుల ఆర్థిక అభివృద్ధి కోసమే గొర్రెల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని డోర్నకల్ శాసన సభ్యులు డి.ఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మంగళవారం చిన్న గూడూరు మండలంలోని విస్సంపల్లి గ్రామంలో తమ స్వగృహం నందు మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబుతో కలిసి మరిపెడ మండలం బాలిని ధర్మారం గ్రామానికి చెందిన 24 మంది యాదవులకు గొర్రెలను మంజూరు చేస్తూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు కేసీఆర్ అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. దళిత బంధు,రైతు బీమా, రైతు బంధు, సాగునీరు, ఉచిత కరెంటు, పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్య లక్ష్మి, గృహలక్ష్మితో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ను,తనని మళ్లీ ప్రజలు గొప్పగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుగులోతు లక్ పతి, సూరయ్య, యాదగిరి బాలి ధర్మారం గ్రామానికి చెందిన యాదవులు తదితరులు పాల్గొన్నారు.

గౌరీ లంకేష్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

- యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య

తొర్రూరు, సెప్టెంబర్ 05. (మనం న్యూస్) : తన జీవితమంతా ప్రజా సమస్యల పరిష్కారం కోసమే అక్షరం అనే ఆయుధంతో పోరాడిన వీర వనిత జర్నలిస్ట్ గౌరీ లంకేష్ అని, గౌరీ లంకేష్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలని యునైటెడ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. మంగళవారం అత్యంత ఉన్నత స్థాయి జర్నలిస్ట్ గౌరీ లంకేష్ 6వ వర్ధంతి సందర్భంగా స్థానిక డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద గౌరీ లంకేశ్ చిత్రపటానికి తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మితవాద హిందూ తీవ్రవాదానికి వ్యతిరేకంగా కథనాలు రాసినందుకు, మహిళల హక్కుల కోసం ప్రచారం చేసినందుకు మరియు కుల కుల ఆధారిత వివక్షను వ్యతిరేకిరించినందుకు కక్షగట్టిన ముష్కరులు ఆమెను బలి తీసుకున్నారని అన్నారు. నేటి యువ జర్నలిస్టులు గౌరీ లంకేష్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు అంకం సురేష్, చేను రామకృష్ణ, వేర్పుల మహేష్, ఎండీ అమీర్, వెల్తూరి పూర్ణచందర్, దుర్గోజు వీరాంజనేయులు, రెడ్డబోయిన దిలీప్, రాయిశెట్టి ఉపేందర్, బాణాల బిక్షపతి, బూరుగు శ్రీకాంత్, పున్నం సారయ్య, వేర్పుల మహేందర్, మహంకాళి శ్రీనివాస్, గంగారపు మధు, పి శేఖర్, కే రమేష్, కిషన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

విత్తన కంపెనీ నుంచి రైతులకు నష్టపరిహారం

- 56 మంది రైతులకు న్యాయం

తొర్రూరు, సెప్టెంబర్ 05. (మనం న్యూస్) : నకిలీ ఆడ మగ వరి విత్తనాలు అంటగట్టిన కంపెనీ నుంచి వినియోగదారుల సమాచార కేంద్రం చొరవతో రైతులకు నష్టపరిహారం దక్కింది.వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా కన్వీనర్ వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో బాధిత రైతులకు కంపెనీ ప్రతినిధి రాజు నుంచి పరిహారం అందజేశారు. నర్సింహులపేట మండలం పిచ్చిరాం తండాకు చెందిన భూక్య శంకర్, భూక్య రాజులు బేర్ కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి రబీ సీజన్లో ఆడ, మగ వరి విత్తనాలు కొనుగోలు చేసారు. ఆ సమయంలో కంపెనీ ప్రతినిధులు ఎకరానికి 12 నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని నమ్మించారు. ఐదున్నర ఎకరాల్లో నాటు వేశారు. సాగు కోసం ఎకరానా రూ. 35 వేల నుంచి రూ. 40 వేల వరకు పెట్టుబడి పెట్టారు. కంపెనీ ప్రతినిధులు చెప్పిన దానికి విరుద్ధంగా ఎకరానా 3 నుంచి 4 క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చింది. 5 ఎకరాలకు సుమారు 70 క్వింటాలు రావలసిన దిగుబడి కేవలం 20 క్వింటాలు మాత్రమే రావడంతో మోసపోయిన బాధిత రైతులు వినియోగదారుల సమాచార కేంద్రం ఇన్చార్జి సుధాకర్ను ఆశ్రయించారు.నాసిరకం విత్తనాలు అంటగట్టిన కంపెనీకి సుధాకర్ నోటీసు పంపించాడు. దీంతో స్పందించిన కంపెనీ ప్రతినిధులు ఎకరాన రూ. 40 వేలు ఇచ్చేందుకు అంగీకరించారు. నరసింహుల పేట మండలంలో మొత్తం 56 మంది రైతులకు బేర్ కంపెనీ నుంచి పరిహారం అందిందని సుధాకర్ తెలిపారు.దాంతోపాటు మరో కేసులో భవ్యశ్రీ చిట్ ఫండ్ నుంచి నెల్లికుదురు మండలానికి చెందిన మోహన్ రావుకు చిట్ ఫండ్ కంపెనీ నుంచి రూ.13.50 లక్షల పరిహారం అందింది.

సమాజ పురోగతిలో గురువుల పాత్ర కీలకం

తొర్రూరు, సెప్టెంబర్ 05. (మనం న్యూస్): సమాజ పురోగతిలో గురువుల పాత్ర కీలకమని మైనార్టీ గురుకులాల ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ తనుగుల అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ పి. వనజ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ప్రస్తుతం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువుల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ. తల్లిదండ్రులు జన్మనిస్తే. భవిష్యత్తును ఇచ్చేది గురువేనని తెలిపారు. విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని, తద్వారా బంగారు తెలంగాణ సాధించవచ్చనే గొప్ప లక్ష్యంతో సీఎం కేసీఆర్ తెలంగాణలో విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అత్యధిక గురుకులాలు పెట్టి, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ శ్రీవిద్య ఆలూరి, మాజీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు రేణుక, రజిని, జ్యోతి, జీనత్, మాధవి, సునీత, రూప, కరుణ, మేరీ, సౌమ్య, రుబీనా, ఫాతిమా, ఉమా, స్వప్న, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

తాండూరు కమలానికి ఐదు రెక్కలు, కమలం వికసిస్తుందా...?



తాండూరు, సెప్టెంబర్ 05. మనం న్యూస్; గత రెండు దశబాలుగా కేవలం పదివేల ఓటు బ్యాంకుకు మాత్రమే పరిమితం ఐన బీజేపీ పార్టీలో ఈసారి జరుగుతున్న పరిణామాలు తాండూరులో చర్చనీయంశంగా మారింది. దుబ్బాక, హుజురాబాద్, మునగోడు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో పెరిగిన బీజేపీ ప్రభావం తాండూరు మీద పడ్డట్టు కనిపిస్తుందన్న అభిప్రాయం చర్చల్లో ప్రదానంగా కనిపిస్తుంది. లీడర్లు లేకుండా కేవలం క్యాడర్ మాత్రమే ఉన్న తాండూరు బీజేపీలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళి గౌడ్, మాజీ మంత్రి చంద్రశేఖర్ కుమారుడు నరేష్ ఒకేసారి పార్టీ లో చేరడం తో పార్టీ బలపడవచ్చనే భావన ప్రజల్లో కలిగింది. చాప క్రింద నీరుల జరుగుతున్న పార్టీ కార్యక్రమాలు అంతగా అందరిని అక్కర్షించకపోయినా అప్పటికి యాలాల మండలంలో శివస్వాముల ఘటన, పోలీస్ స్టేషన్ పై దాడిలో బీజేపీ నాయకుడు మురళి గౌడ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం వంటి సంఘటనలతో హిందుత్వ భావజాలం ఉన్న వారితో పాటు సామాన్య ప్రజల దృష్టిలో బీజేపీ నిలిచింది అనే అనుకోవచ్చు. అయితే బీజేపీ నాయకుడు మురళి గౌడ్ ఇంటిపై జరిగిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీయడంతో పాటు స్వయంగా రాష్ట్ర పార్టీ అప్పటి అధ్యక్షుడు తాండూరుకు వచ్చి మురళి గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి మీడియా సమావేశం నిర్వహించడంతో అమాంతం పార్టీ గ్రాఫ్ పెరిగింది. అంతే కాకుండా ఫామ్ హౌస్ కేసులో ముఖ్య వ్యక్తి గా స్థానిక ఎమ్మెల్యే ఉండడం తో అయన బీజేపీని టార్గెట్ చేయడం కూడా పరోక్షంగా ఇక్కడ బీజేపీ లో మార్పు తీసుకువచ్చిందన్న ప్రచారం సాగుతుంది. ఇక గ్రామీణ ప్రాంతంలో యువకులు బీజేపీ కార్యక్రమాల పట్ల ఆకర్షితులు కావడం, మోడీ మానియా నడుస్తుండడంతో అందరి ద్రుష్టి బీజేపీపై పడింది. ఇదే క్రమంలో మాజీ డిసీసీబి చైర్మన్ లక్ష్మారెడ్డి కూడా పార్టీలో చేరడం పార్టీ లో కొంత ఊపుతేచ్చింది. ఐతే అనూహ్యంగా గత కొంత కాలంగా మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరు కూడా తెరమీదకు రావడంతో పార్టీ కార్యకర్తల్లో నాయాజోష్ వచ్చినట్లు కనిపిస్తుంది. ఎన్నికలు సమిపిస్తున్న వేళ పార్టీ టికెట్ ఎవరికి వస్తుందో అన్న చర్చ జోరుగా సాగుతుంది. గత కొంత కాలంగా బీజేపీ పార్టీలో మొదటగా జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ పేరు వినిపించినప్పటికి మురళి గౌడ్, నరేష్ మహారాజ్ చేరికల తర్వాత మురళి కే పార్టీ అవకాశం కల్పించవచ్చని పార్టీ వర్గాలు భావించయి. అయితే గత కొన్ని రోజులుగా ప్రసారం మధ్యమాలలో కొండా విశ్వ్ శ్వేర్ రెడ్డి పేరు వినిపిస్తుండడంతో పార్టీ కార్యకర్తల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కేవలం సెర్వేల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకత్వం, కేంద్ర నాయకులు చెబుతున్నప్పటికి సామాజిక మధ్యామల వార్తల ఆధారంగా పుకార్లకు హద్దులేకుండా పోయింది. తాండూరు నుండి కొండా విశ్వేశ్వేర్ రెడ్డికి ఎంపి అభ్యర్థులను పోటీ చేయిం చాలని పార్టీ భావించినప్పటికి ఎమ్మెల్యేగా పోటీకి కొండా సిద్ధంగా లేనట్లు తెలుస్తుంది. కాగా మాజీ గ్రంథాల య సంస్థ చైర్మన్ మురళి గౌడ్కే ఎక్కువ అవకాశం ఉన్నట్లుగా పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. ఏది ఏమైనా తాండూరు రాజకీయాల్లో బీజేపీ రా నున్న ఎన్నికల్లో గట్టి ప్రభావన్నీ మాత్రం చూపే అవకాశం ఉన్నట్లు కనిపిస్తుంది.

ఉత్తమ ప్రిన్సిపాల్‌గా రాపోలు ప్రభాకర్

తొర్రూర్, సెప్టెంబర్ 05 (మనం న్యూస్): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈరోజు రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ బహుమతుల ప్రధాన ఉత్సవంలో, ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును దేవరుప్పల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్కు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మరియు హోం శాఖ మంత్రి మహముదు అలీ ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మెంటల్ నుండి రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డును అందజేశారు.

పేద ప్రజలకు అండ బీఆర్ఎస్

మరిపెడ, సెప్టెంబర్ 05 (మనం న్యూస్): అన్ని వర్గాల పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉందని ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు అన్నారు. డోర్నకల్ శాసనసభ్యులు డి.ఎస్ రెడ్యా నాయక్ సహకారంతో మంజూరైన ఎస్సి రుణాల(2018-19) లబ్ధిదారులకు మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు ఎంపీడీవో కేలోతు ధన్సింగ్తో కలిసి మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన కొమ్ము జనార్దన్, సీత వెంకన్నకు మంజూరైన రూ.35000ల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శేషయనం బిఆర్ఎస్ నాయకులు లక్పతి, ముఖేష్, నారాయణ, చిరంజీవి, పాల్గొన్నారు.

గాలివారిగూడెంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

మరిపెడ, సెప్టెంబరు 05. (మనం న్యూస్) : మరిపెడ మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గాలివారిగూడెంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భర్తపురం మురళీధర్ గారు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి అత్యున్నత మైన టువంటి రాష్ట్రపతి వరకు ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అందరు ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ వెంకన్న,గుగులోత్ బాలు,లింగాల మహేష్ గౌడ్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన భానురేఖ

కురవి, సెప్టెంబర్ 05. (మనం న్యూస్): తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట, రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్, అదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థుల నియామకం కోసం నిర్వహించిన ఈ వెంట్లో మహబూబాబాద్ జిల్లాకు చెందిన తేజావత్ భానురేఖ స్టేట్ రెండవ ర్యాంకు సాధించిందని కోచ్ కర్ణం సింధు వర్మ తెలిపారు. మహబూబాబాద్ మండలంలోని మాధవపురం శివారు ఇస్లావత్ తండ (జిపి) పరిధిలోని తేజావత్ తండాకు నివాసి కురవి నాగార్జున విద్యాలయంలో నాలుగో తరగతి విద్యనభ్యసిస్తుంది. జులైలో నిర్వహించిన మహబూబాబాద్ జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికల్లో ప్రతిభ కన బరిచి జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకుని, రాష్ట్రస్థాయి సెలక్షన్కు పంపించారు. ఈ మేరకు ఆగస్టు మొదటి వారంలో హకీంపేట లో జరిగిన జరిగిన స్పోర్ట్స్ స్కూల్ నియామకాల్లో స్టేట్ రెండోవ ర్యాంకు సాధించి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్కి ఎంపికైంది. దీంతో కురవి నాగార్జున విద్యాలయం కరస్పాండెంట్ భూక్య రవి నాయక్, ప్రధానోపాధ్యాయురాలు బి. కవిత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తండావాసులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు

సీతారాంపురం హైస్కూల్లో గురుపూజోత్సవం

మరిపెడ, సెప్టెంబరు 05. (మనం న్యూస్): సీతారాంపురం ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురుపూజోత్సవము ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాధాకృష్ణన్ యొక్క సేవలను కొనియాడారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని చెప్పినట్లు తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే ఉన్నతమైన స్థానం అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని చెప్పారు. గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వర అని త్రిమూర్తులతో సమానంగా గురువును పూజిస్తారని చెప్పారు. అలాంటి గురువులను విద్యార్థినీ విద్యార్థులు శాలువాలు, బహుమతులతో ఘనంగా సత్కరించడం ఆదర్శనీయమని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా గురువు అందించిన జ్ఞానాన్ని స్వీకరించి ఉన్నతమైన శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ శ్రీశైలం, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, ఇందిర, ఫిరోజ్ ఖాన్, శౌరి, నగేష్, నిర్మల, మేరీ శీల, ప్రసాదరావు, హరి, శంకర్, ప్రేమ్ సాగర్ మధుకర్, రాజకుమారి,వెంకన్న,సఫియా బేగం,ఉమాదేవి,సురేష్, శారద,హరినాథ్బాబు,భద్ర,వెన్నెల,విద్యార్థినీవిద్యార్థులుపాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తొద్దు

- ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశం

ఖమ్మం, సెప్టెంబర్ 05, (మనం బ్యూరో) : తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్, త్రాగునీటి సరఫరా, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మత్తులు, ఆయుష్ హెల్త్ వెల్ నెస్ కేంద్రాల పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్రాగునీటి సరఫరాకు నగరంలో రూ. 229.95 కోట్లతో త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 18 ఇఎల్ఎస్ఆర్ ల నిర్మాణం చేపట్టగా, 15 నిర్మాణాలు పూర్తి అయినట్లు, మిగతా 3 ల పనులు ఈ నెల 20 లోగా పూర్తి కానున్నట్లు ఆయన అన్నారు. 685 కిలోమీటర్ల మేర పైప్ పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. త్రాగునీటి సరఫరాకు ఏ ప్రాంతంలో సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఇఎల్ఎస్ఆర్ ల నిర్మాణం పూర్తయిన వెంటనే అప్పగించాలని, కమీషనింగ్, పైప్ లైన్ పనులు వెంట వెంటనేపూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఖమ్మం డివిజన్ పరిధిలో 35, సత్తుపల్లి డివిజన్ పరిధిలో 15 మొత్తంగా 50 హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణానికి, ఒక్కో సబ్ సెంటర్‌కి రూ. 20 లక్షల చొప్పున మంజూరు రాగా, ఇప్పటివరకు 47 నిర్మాణాలు గ్రౌండింగ్ అయి, పనులు వివిధ దశల్లో ఉన్నట్లు ఆయన అన్నారు. మిగతా 3 సబ్ సెంటర్ల పనులు వెంటనే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మత్తులు, రెన్నోవేషన్ కొరకు రూ. 396.50 లక్షల అంచనాలతో పనులు చేపట్టగా, 4 కేంద్రాల పనులు పూర్తయినట్లు, 8 కేంద్రాల పనులు పురోగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో రూ. 42 లక్షలతో 7 ఆయుష్ హెల్త్ వెల్ నెస్ కేంద్రాల ఏర్పాటుకుగాను, 5 చోట్ల పనులు పూర్తయినట్లు, 2 చోట్ల చివరి దశలో ఉన్నట్లు ఆయన తెలిపారు. అధికారులు రోజువారి పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలని, మెన్, మెటీరియల్ పెంచి, పనుల్లో వేగం పెంచాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. బి. మాలతి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, పీఆర్ ఇఇలు కెవికె. శ్రీనివాస్, చంద్రమౌళి, మునిసిపల్ డిఇలు రంగారావు, స్వరూపారాణి, నవ్యజ్యోతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట ధర్నా

- సిబిడి, ఎస్ఎన్‌జి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏడిఏకి వినతి

ఖమ్మం, సెప్టెంబర్ 05, (మనం న్యూస్)ః ట్రాన్స్కో సిబిడి, ఎస్ ఎంజిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ట్రాన్స్కో ఎస్.ఇ కార్యాలయం ఎదుట తెలంగాణ స్టేట్ యునైటెడ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ టీఎస్ యు, ఈఈయు, సిఐటియు అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఏడిఏకి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ట్రాన్స్కో ఒక్కొక్క సర్కిల్ పరిధిలో కనీసం 20 నుండి 50 మంది వరకు సీబీడ్ - ఎస్ఎంజి గ్యాంగ్ కార్మికులు చాలా నైపుణ్యం గల పనులు చేస్తున్నారని , సీబీడ్ - ఎస్ఎంజి కార్మికులకు గతంలో గ్రేడ్ -1 వేతనాలు ఇచ్చారని ,2022 ఏప్రిల్ నెలలో జరిగిన రిలైజ్డ్ పే స్కేల్ వేతనాలు గతం కంటే తగ్గాయి. దీనిపై తమ యూనియన్ జాయింట్ లేబర్ కమీషనర్ వద్ద వివాదం లేవనెత్తామని, ఇదే విషయమై జాయింట్ లేబర్ కమీషనర్ ట్రాన్స్కో యాజమాన్యానికి 4 సార్లు జాయింట్ మీటింగ్స్ కోసం నోటీసులు పంపామన్నారు. యాజమాన్యం ఒక్క జాయింట్ మీటింగ్‌కి కూడా హాజరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే సీబీడ్ - ఎస్ఎంజి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని. ఈ మొండి నిర్లక్ష్య వైఖరిని విడనాలని, తీవ్రమైన ఈ వేతనాల సమస్య వెంటనే పరిష్కరించి గతంలో ఇచ్చినట్లే గ్రేడ్-1 వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీసీఎల్ కంపెనీ కార్యదర్శి ఎం. ప్రసాద్ ప్రసంగిస్తూ ప్రాణాలకి ఘనంగా పెట్టి పనిచేస్తున్న అత్యంత కీలకమైన రిస్కు పనిచేసే కార్మికుల వీరని, యాజమాన్యం వెంటనే జోక్యం చేసుకొని వీరి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. రాబోయే రోజులలో నిరసన దీక్షలు, 12.13.లో15. న్ చలో హైదరాబాద్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిబిడి - ఎస్ఎం జి కార్మికులకు వర్క్ ఎలకేషన్ ఇవ్వాలని, కఠినమైన పనుల సమయంలో ప్రయాణించడానికి గూడ్స్ వెహికల్‌లో తీసుకెళ్తున్నారని కనీసం సీటింగ్ అరేంజ్మెంట్ కల్పించాలని, పాత పోళ్లు, ఎర్తింగ్ పనిచేసే కార్మికులకు ఇబ్బందులు ఉన్నాయని, క్వాలిటీ ఎస్ఆర్సి ఇన్సులేటర్లు వాడాలని వీరికి సేఫ్టి పరికరాలు, రైన్ కోట్లు, బూట్లు వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే. నాగేశ్వరరావు, మేస్త్రి వెంకటేశ్వరరావు మాట్లాడినారు మరియు వెంకటనారాయణ, సురేష్, గోపీచంద్, కిరణ్, కృష్ణ, నరసింహారావు, భాను తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): ప్రస్తుత కాలంలో పెరుగుతున్న నిత్యవసర సరుకుల వలన మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక వయసు ఎంపిపి రేసు ఎల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ వీరభద్రంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు 2022 ఏడాది 8వ నెలలో పెంచిన 3 వేల రూపాయలను వెంటనే చెల్లించాలని, ప్రతినెల 5వ తారీఖు లోపు వేతనాలు చెల్లించాలని పెరిగిన నిత్యవసర సరుకులు ఒక రోజుకు 600 రూపాయలు వేతనం చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. పెరుగుతున్న సరుకులు కోడిగుడ్లు, గ్యాస్, నిత్యవసర సరుకులు కనుగుణంగా ధరలు నిర్ణయించి వాటిని ప్రభుత్వమే అందించాలని, వంట కార్మికుల అక్రమ తొలగింపు నిలిపివేసి వంట కార్మికులకు 26వేల కనీస వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు కే సరస్వతి, ముత్యాలు, సిహెచ్ నాగమణి, నరసమ్మ, పి నాగమణి, ఎస్ నాగమణి,పి సుశీల, ఎర్రమ్మ, పి విజయ, సావిత్రి పాల్గొన్నారు.

కేసీఆర్ హ్యాట్రిక్ తథ్యం

- అద్భుత పాలనతో మిరాకిల్ అభివృద్ధి
- రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు

ఖమ్మం, సెప్టెంబర్ 05,(మనం న్యూస్): రానున్న ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ బంపర్ మెజార్టీతో విజయం సాధిస్తుందని, మళ్ళీ కేసీఆర్ మూడోసారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం తథ్యమని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు అన్నారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సిఫార్స్ తో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 14 మందికి మంజూరైన రూ.6,77,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ దేశంలో ఏ సీఎం చేయని అభివృద్ధిని కేసీఆర్ కేవలం తొమ్మిదేళ్లలోనే చేసి చూపించిన ఘనుడని పేర్కొన్నారు.కేసీఆర్ అద్భుత పాలన వల్ల తెలంగాణ అతి తక్కువ సమయంలోనే దేశంలోనే నెంబర్ వన్‌గా ఎదిగిందని అన్నారు. రైతు బంధు, రైతు భీమ, 24 గంటల ఉచిత కరెంట్, దళిత బంధు, కాళేశ్వరం వంటి ఎన్నో పథకాలు దేశంలో సంచలనమని పేర్కొన్నారు. కేసీఆర్ మిరాకిల్ పాలన వల్ల నేడు ప్రతి ఇంటికి ఏదో రూపంలో లబ్ది చేకూరిందని అన్నారు. కేసీఆర్ స్ఫూర్తితో ఎంపీ నామ నాగేశ్వరరావు జిల్లా అభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేశారని, చేస్తున్నారని , రానున్న ఎన్నికల్లో నామకు అండగా నిలబడి, మంచి మెజార్టీతో ఆయన్ని గెలిపించుకోవాలని నల్లమల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాసరావు, కోమట్లగూడెం సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్, సింగరేణి మండల యూత్ నాయకులు వరుణ్ కుమార్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, మునిగంటి భార్గవ్ ,ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గంలోని వివిధ మండలాల పార్టీ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పొరపాట్లు ఉండొద్దు

- ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి
- బిఎల్ఓల శిక్షణా తరగతుల్లో కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 05, (మనం బ్యూరో): జిల్లాలో ఓటరు జాబితాను ఎలాంటి పొరపాట్లు లేకుండా తయారు చేయాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం స్థానిక డిపిఆర్సీ భవన సమావేశ మందిరంలో బిఎల్ఓలకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరై, బిఎల్ఓలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితాలో నూతన ఓటరు వివరాలు నమోదు చేసేందుకు అనుసరిస్తున్న విధివిధానాల పట్ల అవగాహన కల్గివుండాలన్నారు. బిఎల్ఓ యాప్‌పై ప్రతి బిఎల్ఓకి అవగాహన ఉండాలన్నారు. నూతన ఓటరు నమోదు చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థానికులకు, 18 సంవత్సరాలు నిండిన అర్హులకు మాత్రమే జాబితాలో చోటు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఆన్ లైన్‌లో వచ్చే దరఖాస్తులను సైతం క్షేత్రస్థాయిలో బూత్ సాయి అధికారులు విచారించి జాబితాలో చోటు కల్పించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో తుది ఓటరు జాబితా ప్రచురణకు ముందు ఒకటికి రెండు సార్లు ఫోటోలు, పేర్లు, ఇతర వివరాలను బూత్ స్థాయి అధికారులు సరిచూసుకోవాలని, పోలింగ్ కేంద్ర పరిధిలో ఉన్న వి.ఐ.పి, వి.వి.ఐ.పి., ప్రజా ప్రతినిధుల ఓటు వివరాలు చెక్ చేయాలని అన్నారు. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపు ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు జరగాలని, పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చిన ఫారం-7 దరఖాస్తులను పరిశీలించి సదరు ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా విచారించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రతి వారం నమోదవుతున్న నూతన ఓటరు వివరాలు, తొలగిస్తున్న ఓటరు వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని కలెక్టర్ అన్నారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న దివ్యాంగ ఓటర్ల వివరాలు చిరునామాతో మ్యాప్ చేసి పెట్టుకోవాలని, వారి కోసం వాహనాలు ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఓట్లు, లాజికల్ ఎర్రర్స్, డెమోగ్రాఫిక్ ఎర్రర్స్ పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలోని అనేక ప్రాంతాల్లో స్వల్ప మెజారిటీతో ఎన్నికల గెలుపోటములు మారిపోతున్నాయని, ప్రతి ఓటు చాలా కీలకంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఓటరు జాబితా, బిఎల్ఓ ల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఓం ఆదిత్య గాయత్రి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

ఏన్కూరు, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలో ఓం ఆదిత్య గాయత్రి పాఠశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని ఏర్పాటుచేసి, విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠాలు బోధించిన విద్యార్థులు వారి యొక్క అనుభూతులను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ ను శాలువా కప్పి సన్మానించారు. ప్రిన్సిపాల్ దాసరి రమేష్ మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888లో సెప్టెంబర్ 5న తమిళనాడులో జన్మించారని, ఆయన భారతదేశానికి రెండవ రాష్ట్రపతి, మొదటి ఉప రాష్ట్రపతిగా పనిచేశారని తెలియజేశారు. ఆయనకు 1954లో దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు పొందాలని, అదేవిదంగా 27 సార్లు శాంతి, సాహిత్యం విభాగాల్లో నోబెల్ బహుమతికి నామినేట్ అయ్యారని తెలిపారు. 1962 నుండి సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. 1975 ఏప్రిల్ 17న మరణించారని వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా సీతారాములు

ఏన్కూరు, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): తెలంగాణ మనముదిరాజ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామానికి చెందిన చింతనబోయిన సీతారాములు మంగళవారం నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ సీతారాములుకు అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా కులాన్ని, జాతిని ఐక్యం చేస్తూ జిల్లా, మండల కమిటీలను అనుబంధ విభాగాలను నిర్మాణం చేయడం ద్వారా ముదిరాజ్ లను చైతన్య పర్చాలన్నారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ.. ముదిరాజ్ జాతి యొక్క అభివృద్ధి, సంక్షేమం, పురోగతికి కృషి చేస్తానన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ రైతును సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

ఏన్కూరు, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ నుంచి అభ్యుదయ రైతు పురస్కార్ అవార్డు పొందిన హిమాంనగర్ గ్రామానికి చెందిన ఉత్తమ రైతు వెనిగళ్ల శ్రీహరి అనే రైతును మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ ఆధ్వర్యంలో రైతు శ్రీ. హరిని శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. తన40 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో వైవిధ్య పంటలు సాగు చేస్తూ, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న శ్రీహరిని యూనివర్సిటీ గుర్తించి అవార్డుకు ఎంపిక చేసింది. గతంలోనూ శ్రీహరికి ఉత్తమ రైతు పురస్కారాలు లభించాయి. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మేడ ధర్మారావు, నాయకులు తాళ్లూరి అప్పారావు, మాదినేని లెనిన్, సాయి, పూర్ణయ్య, కోటేశ్వరరావు, నరసింహారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గొడవలు వద్దు.. రాజీలు ముద్దు

- జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి
- ఎస్ఐ షాహినా

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 నుండి 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కోర్టు కొత్తగూడెం నందు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసు కోవాలని అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ షాహినా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు రాజీ పడే కేసులు యాక్సిడెంట్ కేసులు చీటింగ్ కేసులు కుటుంబ తగాదాలు వివాహ సంబంధిత కేసులు పెట్టి కేసులు ఇతర రాజీ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో రాజీ కుదుర్చుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చే సుకునే అవకాశం ఉందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడ్డ వారు కోర్టుకు వచ్చి తక్కువ మొత్తంలో ఫైన్‌తో కేసులను క్లోజ్ చేసుకోవచ్చు అని తెలిపారు. లోక్ అదాలత్ రాజీ పడదగు కక్షిదారులు తమ కేసుల వివరాలను కోర్ట్ కానిస్టేబుల్‌ను సంప్రదిం చాలని రాజీ కుదుర్చుకొని కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని ఎస్ఐ షాహినా సూచించారు.

ఆశా వర్కర్లకు 18 వేలు వేతనం చెల్లించాలి

- ఆళ్లపల్లి పీ హెచ్ సి ముందు సిఐటియు ధర్నా

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆళ్లపల్లి పీహెచ్ సి వైద్యాధికారి అర్వపల్లి రేవంత్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆళ్లపల్లి సిఐటియు మండల కన్వీనర్ సాడియం సుగుణ అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబీ, ఈసం వెంకటమ్మలు పాల్గొని మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 11న చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆశ వర్కర్లందరూ కదలి రావాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా ఆశ వర్కర్లు పని చేస్తుంటే వారికి కనీస వేతనం ఇవ్వకుండా అనేక పనులు చేయిస్తున్నారని కరోనాకాలంలో వారు చేసిన సేవలు మరువలేనివని కష్టకాలంలో ముందుండి నడిచిన వారికి రావలసిన బకాయిలు ఇవ్వలేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి సేవలను గుర్తించి వారికి రావాల్సిన బకాయిలను వారికి 18వేలు వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ, దేవ కుమారి, సుందరమ్మ, అనసూర్య, కావేరి, లక్ష్మీకాంత, సత్యవతి, అనసూర్య, తిరుపతి, రాధా, రమ, పాల్గొన్నారు.

లోక్ ఆదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్ఐ రతీష్

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): సెప్టెంబర్ 1 నుండి 9 వరకు కొత్తగూడెం కోర్టు నందు లోక్ అదాలత్ ఉన్నందున మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ రకాల కేసులకు సంబంధించి రాజీ చేసుకోవ చ్చునని ఎస్ఐ రతీష్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో అతి తక్కువగా ఫైన్ 500 నుండి 1000 వరకు ఉంటుందని ఎవరైతే కేసులో ఉన్నారో కోర్టుకు వచ్చి ఫైన్ కట్టుకొని కేసు కొట్టి వేయించుకోవాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ వాహన ప్రమాదం కేసులు, సివిల్ కేసులు, ఈ లోక అదాలత్ ద్వారా కేసులు కొట్టి వేయడం జరుగుతుం దని కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు శ్రీమంతం

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 05, (మనంన్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీ లో గల గాంధీనగర్ కాలనీ మినీ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషకాహార వారోత్సవాలను ఐసీడీఎస్ ఏసిడిపిఒ సలోమి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార ఆహారపదార్థాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ఘనంగా సీమంతం చేశారు. అలాగే ఆరు నెలల పిల్లలకు అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో సారపాక గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పేరాల శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి ,అంగన్వాడి టీచర్లు రచన తార రమాదేవి ఈశ్వరి గ్రామ పెద్దలు సుబ్బారావు సాజిద్ ఎస్ఎంసి చైర్మన్ భూక్య లక్ష్మీనారాయణ పిల్లల తల్లిదండ్రులు, అనూష స్వాతి వాణి కుమారి, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల స్టీరింగ్ కమిటీ ఛైర్మన్‌ను కలిసి పువ్వాళ్ల

ఖమ్మం, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశానికి హాజరైన ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఎన్నికల స్టీరింగ్ కమిటి చైర్మన్ కె మురళిధరన్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా లోని అభ్యర్థుల జాబితాను సమర్పించి, ఇక్కడి రాజకీయ పరిస్థితులను సవివరంగా వివరించారు.

ఓటమికి భయపడే మాపై విమర్శలు

- షకీల్ ఓడిపోతానని తెలిసే కెసిఆర్‌ని చూసి ఓటేయ్యాలంటున్నారు
- కాకి లెక్కలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి

బోధన్, సెప్టెంబర్ 5 (మనం న్యూస్)ః బోధన్ నియోజకవర్గంలో తన ఓటమి డిసైడ్ అయింది కాబట్టే ఎమ్మెల్యే షకీల్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ తొమ్మిదేళ్ల కాలంలో బోధన్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే షకీల్ ప్రత్యేకంగా ఒరగ బెట్టింది ఏమీ లేదని, తొమ్మిదేళ్ల క్రితం బోధన్ ఎట్లా ఉందో ఇప్పుడు అట్లానే ఉందన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు వచ్చినట్టే బోధన్ కు నిధులు వచ్చాయని, ప్రజలను మోసం చేయడానికి ఎమ్మెల్యే కాకమ్మ కబుర్లు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు అభివృద్ధి గురించి నిలదీస్తారనే భయంతోనే తనను చూసి కాదు కేసీఆర్ ముఖం చూసి ఓటేయమంటూ అభ్యర్థిస్తున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో బిజెపి వరుస కార్యక్రమాలతో పుంజుకోవడం చూసి భయపడిన షకీల్ బిజెపి నాయకులను,పార్టీని టార్గెట్ చేసి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్నారు. బిజెపిలో తన సహచరుడు మోహన్ రెడ్డి గానీ, తాను గానీ కష్టపడి రూపాయి రూపాయి కూడా బెట్టుకుని ఈ స్థాయికి ఎదిగామని ప్రకాష్‌రెడ్డి స్పష్టం చేశారు. అడ్డదారుల్లో సంపాదించిన షకీల్ కు తమను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. బోధన్ నియోజకవర్గంలో మండలానికి ఒక ఎమ్మెల్యే ఉన్నాడని రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు వీళ్ళని కట్టగట్టి కందకుర్తి నదిలో పడేయాలన్నారు. మూడుసార్లు కాంగ్రెస్ పార్టీకి, రెండుసార్లు బిఆర్ఎస్ కు అవకాశం ఇచ్చిన బోధన్ నియోజకవర్గ ప్రజలు, ఈ సారి తప్పకుండా బిజెపిని గెలిపించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల అనంతరం ల్యాండ్ మాఫియా, సాండ్ మాఫియా నుండి బోధన్ ప్రజలకు శాశ్వతంగా విముక్తి కలిగిస్తామని

అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, వివిధ మండలాల అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మనోహర్, సరిన్, ఇంద్రకరణ్, గోపికృష్ణ, ప్రవీణ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ యోగేష్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్షరకులుగా సమాజ ప్రగతిలో మంగలి వారి పాత్ర వెలకట్టలేనిది

- బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం

ఎల్బీనగర్ సెప్టెంబర్ 05, (మనం న్యూస్): తొలి వైద్యులుగా, వాయిద్య కారులుగా క్షురకులుగా సమాజ ప్రగతిలో మంగలి వారి పాత్ర వెలకట్టలేనిది అని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు. మంగళవారం కొత్తపేటలోనీ బాబూ జగజ్జీవనరాం భవనంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం దశాబ్ది ఉత్సవ నాయీబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనముకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి, డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావులు హాజరయ్యారు. కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ క్షురక వృత్తి దారులుగా సమున్నతంగా సేవలు అందించిన మంగళ్లు / నాయీ బ్రాహ్మణులకు ఈ సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. సెలూన్లకు ఉచితంగా 250యూనిట్ల విద్యుత్తు, బిసి బంధు పథకంతో ఒక లక్ష రూ ఆర్థిక చేయూత నందించింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు.ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ప్రసంగిస్తూ వృత్తిదారులను ఫించన్ల ద్వారా ఆదుకుంటున్న ప్రభుత్వం తమదేనని సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాస మల్ల బాలకిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్, గడాల రాజు, ఆనం దాస్, చంద్ర శేఖర్, జయసింహ, వెంకటేష్, గ్రేటర్ హైదరాబాద్ సిహెచ్ శ్రీనివాస్, విక్రమ్, త్యాగరాజు, నర్సింగ్, వినోద్ కుమార్, అశోక్,అంజలి, అంజయ్య, వెంకటేష్, రవికుమార్, శ్రీను తది తరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే షకీల్

బోధన్ సెప్టెంబర్ 05, (మనం న్యూస్): మండలంలోని సాలురా క్యాంప్‌కు చెందిన చంద్రలేఖ గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతుంది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే షకీల్ బాధితు రాలి చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయలు ఎల్ఓసి బాధితురాలు కుటుంబీకులకు అందించారు. ఈ సందర్భంగా బాధితురాలి బంధువులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

స్థానికులకే డబల్ బెడ్ రూమ్‌లను కేటాయించాలి

ఎల్బీనగర్, సెప్టెంబర్ 5, (మనం న్యూస్): ఎల్బీనగర్ నియోజ కవర్గం లోని మంసూ రాబాద్ డివిజన్లో గత మూడు రోజులుగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి నిరాహార దీక్ష చేస్తున్న ఎరుకల కులస్తులకు బి.ఎస్పి ఎల్బీనగర్ ఇన్చార్జ్ జక్క యాదగిరి మద్దతు తెలిపారు. 288 డబల్ బెడ్ రూమ్ ఇండ్లలలో ఇప్పటి వరకు అధికారులు 200 డబల్ బెడ్ రూమ్లను కేటాయించారని, 88 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి అధికా రులు లాటరీ పద్ధతి చేస్తారని అని తెలిసి ఇక్కడ స్థానికులు ఆందోళన చెందు తున్నారని, 30 సంవత్సరాలుగా స్థానికంగా ఉంటున్న ఎరుకల కులస్తులకే మిగతా 88 ఇండ్లను కేటాయిం చాలని డిమాండ్ చేశారు. 40 డబల్ బెడ్రూంలు స్థానికులకు కాకుండా స్థానికేతరులకు కేటాయించడం జరిగిందని, ఈ డబల్ బెడ్ రూమ్‌లోను కూడా స్థానికేతల నుండి తీసుకొని ఆ 40 డబల్ బెడ్ రూములు కూడా ఇక్కడ ఉన్న స్థానికులకు కేటా యించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగయ్య, స్వామి, మల్లేష్ పాపమ్మ, పార్టీ ప్రతి నిధులు యాదయ్య, స్వామి, సత్యం, మహేష్, ధనుంజయ, యాదగిరి రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

మా ఆత్మీయులు గోలి శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియామకం అయిన సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన గడ్డిఅన్నారం డివిజన్ బారాస పార్టీ నాయకులు ప్రతిక్,బన్నీ,రాఘవేంద్ర
- ఎల్బీనగర్ సెప్టెంబర్ 5(మనం న్యూస్)

అందుబాటులో అత్యాధునిక వైద్య సేవలు

- ఎమ్మెల్యే షకీల్

బోధన్, సెప్టెంబర్ 05, (మనంన్యూస్): ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులో తెచ్చామని ఎమ్మెల్యే షకీల్ అన్నారు.త్వరలోనే బోధన్ జిల్లా ఆసుపత్రికి అన్ని హంగులతో కూడిన నూతన భవనాన్ని నిర్మించబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.పట్టణ శివారులోని శ్రీ దర్శనం ఎదురుగా నిజాం షుగర్ స్థలంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణం చేపట్టబోతున్నట్లు తెలిపారు. మంగళవారం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన అత్యాధునిక డయాలసిస్ యంత్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అడిగిన వెంటనే బోధన్ జిల్లా ఆసుపత్రికి 5 అడ్వాన్స్ డ్ టెక్నాలజీ డయాలసిస్ యంత్రాలను కేటాయించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. బోధన్ లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు కాక ముందు రోగులు డయాలసిస్ చికిత్స కొరకు నిజామాబాద్,హైదరాబాద్ పట్టణాలకు వెళ్లి స్వంత డబ్బు ఖర్చు పెట్టుకుని డయాలసిస్ చేయించుకునే వారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజల కొరకు అత్యాధునిక వైద్య సౌకర్యాలను వారి ముంగిట్లోకే తీసుకొచ్చిందని, జిల్లా ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుతో కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు తమ విలువైన కాలాన్ని,డబ్బును ఆదా చేసుకోగలుగుతున్నారని అన్నారు. గతంలో రోగులు మూడు నుంచి ఐదు వేల రూపాయలు ఖర్చుపెట్టి ప్రైవేటుగా డయాలసిస్ కేంద్రాలలో డయాలసిస్ చికిత్స చేయించుకునే వారని అక్కడ ఒకరికి వాడిన పరికరాలను ఇద్దరు ముగ్గురు రోగులకు వాడుతారని అన్నారు. బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో

డయాలసిస్ సెంటర్లో అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో డయాలసిస్ చికిత్సలో వాడే ఏవీ ఫిస్టులా, డయాలైజర్,

బ్లడ్ ట్యూబింగ్స్, ప్రొటెక్టర్ లాంటి పరికరాలను ఒకరికి ఒకసారి మాత్రమే వాడతారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం డయాలసిస్ రోగులకు నెల నెల రూ.2016 పింఛన్ అందజేస్తుందని, అంతేకాక డయాలసిస్ చేయించుకోవడానికి వచ్చిన రోగి, రోగితోపాటు వచ్చిన సహాయకుడికి ప్రభుత్వం రవాణా ఖర్చులు చెల్లిస్తుందని అన్నారు. ప్రజలకు ఇంతకన్నా మెరుగైన వైద్య సౌకర్యాలు భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేవన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విఆర్ దేశాయ్ ,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ శివ శంకర్, పట్టణ కార్యదర్శి రెహమాన్, కౌన్సిలర్ ధూప్ సింగ్, రవి శంకర్ గౌడ్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

గర్భంలోనే బిడ్డను అమ్మకానికి పెట్టిన మహాతల్లి

- మగబిడ్డకు లక్షన్నర, ఆడబిడ్డకు లక్ష ధరతో విక్రయించే యత్నం
- పోలీసులకు చిక్కి కటకటాల పాలు

నిజామాబాద్, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): సమాజంలో మానవ సంబంధాలు రోజురోజుకు క్షీణించిపోతున్నాయి. తల్లిదండ్రి, కూతురు, కొడుకు, అన్నదమ్ములు అన్న అనురాగాలు మచ్చుకైన కనిపించని సమాజంలో ప్రస్తుతం మానవాళి బతుకులీడవాల్సిన దుస్థితి దాపురించింది. నిజామాబాద్ నగరంలో చోటుచేసుకున్న ఘటన ఈ విషయాన్నే కళ్ల ముందుంచుతోంది. గర్భంలో ఉన్న శిశువును విక్రయించేందుకు ధర నిర్ణయించిందో మహా తల్లి. మగబిడ్డ పుడితే లక్షన్నర, ఆడ శిశువు జన్మిస్తే లక్ష రూపాయల రేటు చెప్పి, ఐదు వేల రూపాయల అడ్వాన్స్ తీసుకుని మాతృత్వానికి మరో పేరు పెట్టిందో మహిళ.పోలీసులు కథనం ప్రకారం... నగరంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గోసంగి దేవి(33) అనే మహిళ గర్భంతో ఉంది. తనకు పుట్టబోయే బిడ్డను పోషించే స్తోమత లేదన్న సాకుతో కడుపులో ఉన్న బిడ్డను అమ్మకానికి పెట్టింది. దుబ్బ ప్రైమరీ హెల్త్

సెంటర్‌లో పనిచేస్తున్న సలోంకే జయకు(38) ఈ విషయం తెలిపింది. సదరు మహిళ తాను నివసించే కాలనీకి చెందిన హుమేరా బేగం(36), షబానా బేగం(33)లకు తెలియజేసింది. వారు దేవిని సంప్రదించగా మగ బిడ్డ పుడితే లక్షన్నర రూపాయలు, ఆడబిడ్డ పుడితే లక్ష రూపాయలు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకొన్నారు. దానికి అడ్వాన్సుగా ఐదువేల రూపాయల చొప్పున అందించారు. ఇదిలా ఉండగా, గత రెండు రోజుల క్రితం స్థానిక శైలజ ఆసుపత్రిలో దేవి మగ బిడ్డను ప్రసవించింది. డెలివరీ సందర్భంగా ఆయిన ఖర్చు 20 వేలు షబానా బేగం చెల్లించింది. అయితే మరో మహిళ హుమేరా బేగంకు కూడా పుట్టిన బిడ్డను ఇస్తానని దేవి మాట ఇచ్చి అడ్వాన్సు పుచ్చుకుని ఉండడంతో గొడవ జరిగింది. సోమవారం అంబేద్కర్ కాలనీలోని రాధాకృష్ణ టాకీస్ వద్ద నలుగురు మహిళలు గొడవ పడుతుండగా స్థానికులు గమనించి 3వ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నలుగురు మహిళలను స్టేషన్ కు తరలించారు. వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు, రెండు వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.బిడ్డ ను అమ్మకానికి పెట్టిన దేవి, మధ్యవర్తిత్వం వహించిన పిహెచ్ సి ఉద్యోగి జయ,బిడ్డను కొనడానికి ప్రయత్నించిన షబానా బేగం, హుమేరా బేగంలపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు 3వ టౌన్ ఎస్ఐ ఎల్ ప్రవీణ్ తెలిపారు.

రెజొనెన్స్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఖమ్మం, సెప్టెంబర్ 05, (మనం న్యూస్) ః ఖమ్మం వి.డి.వోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్‌ఫో పాఠశాలలో మంగళవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకొన్నారు. పలువురు చిన్నారులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి ఎంత బాధ్యత గలదో తద్వారా వారు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ నీలిమ, ఆర్.వి.నాగేంద్రకుమార్, శ్రీధర్ రావు తదితరులు డా.సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్.వి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని తెలిపారు. గొప్పతత్వవేత్తగా పేరుపొంది భారత ప్రథమ పౌరుడిగా బాధ్యతలు పొందిన శ్రీ సర్వేపల్లి మనదేశంలోనే కాదు ప్రపంచదేశాలలో కూడా తన ప్రతిభను చాటి, భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేశాడని, అన్నింటికంటే ఆయన ఒక మంచి ఉపాధ్యాయుడని గుర్తుచేశారు. డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ ఆదికాలం నుండి ఆధునిక కాలం వరకు ఉపాధ్యాయుని పట్ల గౌరవం పెరుగుతూనే ఉందనీ, గురుతర బాధ్యతగా ప్రతి ఉపాధ్యాయుడు తమ బాధ్యతను నిస్వార్థంగా నిర్వర్తించాలనీ, ప్రతీ విద్యార్థి తమ జీవితానికి మార్గదర్శకుడైన తమ గురువును మరువరాదని, గురువు పట్ల ఎంతో భక్తి శ్రద్ధలతో మెలగాలని ఈ సందర్భంగా చిన్నారులకు సందేశమిచ్చారు. డైరెక్టర్ శ్రీ శ్రీధర్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించడమే కాదు ఏది మంచి మార్గం, ఏది చెడు వంటి విషయాలను చెప్పి సమాజంలో మంచి వ్యక్తులుగా మార్చడానికి ప్రయత్నిస్తారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్, ప్రిన్సిపాల్ టి. గోపలక్రిష్ణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనగర్ రెజొనెన్స్‌లో గురుపూజోత్సవం

స్థానిక రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ప్రముఖ తత్వవేత్త, ద్వితీయ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ 5 అయిన టీచర్స్‌డేని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ప్రతి విద్యార్థి తమ జీవితానికి మార్గదర్శకుడైన తమ గురువును మరువరాదని, గురువు పట్ల ఎంతో భక్తి శ్రద్ధలతో మెలగాలని చిన్నారులకు సందేశమిచ్చారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికి బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు ఉపాధ్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

మధుయాష్కిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ స్టేట్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

ఎల్బీనగర్ సెప్టెంబర్ 5(మనం న్యూస్): మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ పోరాట యోధులు మధు యాష్కీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గానికి శాసనసభ్యులుగా దరఖాస్తు చేసుకున్న తరువాత జరుగుతున్న పరిణామాలు దృష్టిలో ఉంచుకొని ఈ విషయం తెలియజేయవలసి వస్తుందని ఆయన అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులుగా దరఖాస్తు చేసుకున్నంత మాత్రాన అగ్రకులాల వారు మధు యాష్కీపై ఇలాంటి దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు చెందిన తాము అంతా ఖండిస్తున్నామని అన్నారు. అన్ని రాష్ట్రాలలో స్క్రీనింగ్ కమిటీలలో ప్రచార కమిటీ చైర్మన్ ఉండడం సర్వసాధారణం కానీ తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాలకు చెందిన మధు యాస్కీగౌడ్ ను స్క్రీనింగ్ కమిటీలో వేయనప్పుడు మాట్లాడని వారంతా ఇప్పుడు మాట్లాడడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని ఇది దొరల దురహంకారానికి ఇది ఒక మచ్చు తునక అని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. తెలంగాణ పోరాటంలోతన వంతు పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధనలో కృషిచేసిన బలహీన వర్గాలపై అవాకలు చెవాకులు పేలితే రానున్న రోజులలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని ఇలాంటి ప్రచారానికి పాల్పడిన వారు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా వెంటనే ఖండించాలని లేనియెడల ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్ళవలసి వస్తుందని అన్నారు.

నందు ఆర్మీ అకాడమీతో భవిష్యత్తుకు బాటలు

- జడ్పిటిసి ఉప్పల్ వెంకటేష్ గుప్త

ఎల్బీనగర్, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): నందు ఆర్మీ అకాడమీతో భవిష్యత్తుకు మంచి బాటలు పడుతాయని తలకొండపల్లి జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్త అన్నారు. నందు ఆర్మీ అకాడమీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా సెలెక్ట్ అయిన 62 ఎస్ఐలను మంగళవారం చైతన్యపురిలోని ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఎస్సై ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థి నిత్యం సమాజంలో జరుగుచున్న విషయాలను తెలుసుకొని, జ్ఞానాన్ని పెంపొందించుకుంటేనే విజయం సాధించగలుగుతామన్నారు. విద్యార్థి దశ నుండి భవిష్యత్తుకు బాటలు వేసుకునే విధంగా ప్రణాళిక వేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం నందు ఆర్మీ అకాడమీ డైరెక్టర్ నందు నాయక్ మాట్లాడుతూ తమ అకాడమీలో దాదాపు 2000 మంది శిక్షణ తీసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన 500 ఎస్సై పోస్టులలో తమ దగ్గర శిక్షణ తీసుకున్న విద్యార్థులు 62 మంది ఎస్సై ఉద్యోగాలు సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, సర్పంచ్ గోపాల్ నాయక్ ,కానిస్టేబుల్ తావురియ నాయక్, సరూర్నగర్ సబ్ ఇన్స్పెక్టర్‌లు లక్ష్మణ్ , రమేష్ , మాధవన్, ఆర్మీ కోఆర్డినేటర్ వెంకటేష్, నందు ఆర్మీ కోచ్ సిరి పాల్గొన్నారు.

విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులే

- శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తయారు చేసేది ఉపాధ్యాయులేనని అందుకే గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానముందని శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో జరిగిన జిల్లా స్థాయి గురుపూజోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానం ఏదైనా అందరికీ మార్గదర్శకులు గురువులేనన్నారు. తాము కూడా ఒకనాడు విద్యార్థులమే అని, విద్య నేర్పిన గురువుల వలనే జ్ఞానం, విలువలు అబ్బాయన్నారు. తాను తొమ్మిదో తరగతి చదువుతున్నప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతి హోదాలో నిజామాబాద్‌కు రాగా, స్కూల్ ఎగ్గొట్టి ఆయన సభకు వెళ్ళామని పోచారం గుర్తు చేశారు. రాష్ట్రపతిని గౌరవించి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నది మన దేశంలోనే అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను శ్రీనివాస్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ శాసనసభ్యులు హన్మంత్ షిండే, కలెక్టర్ జితేశ్‌వి పాటిల్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో వినూత్న మార్పులు

- అంకితభావంతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోండి
- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : సమాజంలో అనుకూల్యత మార్పులు తీసుకురావాలంటే కేవలం విద్యతోనే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శాసనమండలి సభ్యులు ఇసాక్ బాషా, మైనారిటీ సంక్షేమ అభివద్ధి సలహాదారు హబీబుల్లా, మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, హస్తకళల డైరెక్టర్ సునీత అమతరాజ్, డీఈవో సుధాకర్ రెడ్డి, డివిఈవో సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చి సానుకూల దక్పథంతో వ్యవహరిం

చడం విద్యతోనే సాధ్యమవుతుందని ఈ మేరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉద్బోధించారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి నాడు నేడు కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, జగనన్న అమ్మఒడి, విద్యా కానుక, ఆణిముత్యాలు తదితర కార్యక్రమాలు చేపట్టి ప్రోత్సాహం ఇస్తుందన్నారు. 5-18 సంవత్సరాల్లోపు బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లోనే

ఉండాలన్న ప్రధాన ఉద్దేశంతో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే ప్రభుత్వం సీరియస్గా చేపట్టిందన్నారు. జిల్లాలో ఇంకా దాదాపు 4000 మంది పిల్లలు బడి ఈడు పిల్లలు బడి బయట ఉన్నారని సంబంధిత విద్యాధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఈ అంశంపై ప్రత్యేక దష్టి సారించి 100 శాతం గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే పూర్తి చేసి బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్చే విధంగా బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా

ఆదేశించారు. పదవ తరగతి అనంతరం బాలికల్లో ఆ పై చదువులకు వెళ్లేందుకు గ్యాప్ ఏర్పడుతుందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దష్టి కేంద్రీకరించి ఓపెన్ స్కూల్లో కూడా అడ్మిషన్లు చేయించేందుకు కషి చేయాలన్నారు. ఆర్థిక పరిస్థితులు చదువుకు ఆటంకం కాకూడదన్న ప్రధాన ఉద్దేశంతో ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి అనేక సంస్కరణలను ప్రవేశపెట్టిందన్నారు. విద్య అనేది తరగతి గదుల్లో చదవడమే కాదు ప్రవర్తనలో కూడా మార్పులు రావాలన్నారు. మహిళ చదువుకుంటే కుటుంబమంతా విద్యావంతులవుతారన్నారు. ఉత్తమ విద్యతోనే సరైన నాయకున్ని ఓటింగ్ ద్వారా ఎన్నుకోవచ్చన్నారు. విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ హితబోద చేశారు. శాసనమండలి సభ్యులు ఇసాక్ బాషా మాట్లాడుతూ ఏ స్థా

యిలో ఉన్నా గురువు లేనిదే ఉన్నత స్థాయి లభించదన్నారు. డా. సర్వేపల్లి రాధాకష్ణన్ పేదరికంలో ఉంటూ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి అనేక ఉన్నత పదవులు అలంకరించడంతో పాటు విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి తన జన్మదినాన్ని గురుపూజోత్సవ దినోత్సవంగా మార్చారన్నారు. నాడు నేడు కింద ఉపాధ్యాయులకు విద్యతో పాటు మరిన్ని బాధ్యతలు పెరిగాయన్నారు. విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడంతోపాటు ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. మైనారిటీ సంక్షేమ అభివద్ధి సలహాదారు హబీబుల్లా మాట్లాడుతూ మనిషి సరైన మార్గంలో నడిచి మంచి ప్రవర్తనతో మెలగాలంటే విద్య అత్యంత ఆవశ్యకరమన్నారు. ఎంత పెద్ద స్థాయిలో ఉన్న వ్యక్తికైనా ఉపాధ్యాయులే వెనుక ఉంటారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా పిల్లలను బాగా చదివించి మంచి భవిష్యత్తు ఇవ్వాలని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఆయన కోరారు. మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు ఎనలేని గౌరవం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య, విద్యా రంగాలకుఅత్యంత ప్రాధాన్యతనిచ్చి అన్ని రంగాలలో అభివద్ధి చేస్తున్నారన్నారు. అనంతరం గుర్తించి ఎంపిక చేసిన 52 మంది ఉత్తమ ఉపాధ్యాయులను అతిథులు ఘనంగా సన్మానించారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కర్నూలను, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : శ్రీ కష్ణాష్టమిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాలలో ముందస్తు కష్ణాష్టమి సంబరాలు జరుపుకున్నారు. స్కూల్ ఏజిఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్వర్యంలో జరిగిన వేడుకలకు చిన్నారులు శ్రీ కష్ణ, గోపికల వేషధారణ అందరిని ఆక్టుకున్నాయి. ప్రిన్సిపాల్ కష్ణాష్టమి విశిష్టతను చిన్నారులకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పోటీలలో చిన్నారులు ఉట్టి కొట్టడానికి పోటి పడ్డారు. ఆనంతరం విద్యార్థుల సాంసతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధ, ఏ.డి. వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కర్నూలు, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : భారత రత్న, భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్కరించుకుని స్థానిక మాధవ నగర్ జిల్లాలో ని నారాయణ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. స్కూల్ ఏజిఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ మొహమ్మద్ అల్తాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ముందుగా సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేవుడు, గురువు పక్కపక్కనే ఉంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తానని కబీర్ దాస్ చెప్పారని గుర్తు చేశారు. రాధా కష్ణన్ జయంతి రోజున రోజువారీ బోధనలు కాకుండా పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి తమ పాఠశాల ఉపాధ్యాయుల నుంచి ప్రశంసలు అందుకుంటారనీ తెలిపారు. తమ గురువులను విద్యార్థులు గౌరవంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు, టీచర్స్ సాంసతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో దుర్గాలక్ష్మి, కోఆర్డినేటర్ అరుణ, వెంకటేశ్వర్లు, నాగేశ్వరీ, రాధ పాల్గొన్నారు.



విద్యుత్ చార్జీలు పెంచడం, కోతలు విధించడంలో నెంబర్ వన్ జగన్

- తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి ఆరోపణ

కర్నూలు సెప్టెంబర్ 05. మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్రెడ్డి గత 2019 ఎన్నికలకు ముందు ఎన్నో వాగ్దానాలు చేశారని, తాను అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచననీ, నాణ్యమైన విద్యుత్ను కోతులు లేకుండా ప్రజలకు, రైతులకు ఇస్తాననీ మాటఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచడమే కాక విద్యుత్ కోతలను కూడా విధించడంలో భారతదేశంలో నెంబర్ వన్ ఘనుడు జగన్మోహన్రెడ్డి అని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ రోజు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 4సంవత్సరాలా 4 మాసాలలో 8 పర్యాయములు విద్యుత్తు చార్జీలు పెంచి విద్యుత్ వినియోగదారులపారిటి యముడిగా మారాడన్నారు. ఇంత చార్జీలు పెంచడమే కాక, బారాన్ని బరిస్తున్న ప్రజలకు విద్యుత్ ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఎప్పుడుపడితే అప్పుడు విద్యుత్ కోతలు విధిస్తూ ప్రజలను, రైతులను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇచ్చే విద్యుత్లో కూడా లోవోల్టేజీ కారణంగా రైతులు ఉపయోగించి విద్యుత్ మోటార్లు కాలిపోయి లక్షలాది రూపాయలు నష్టపోవాల్సి వస్తుందన్నారు. తాను 9 గంటల విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పుకునే ముఖ్యమంత్రి ఏకకాలంలో కాకుండా ఉదయం, సాయంత్రం రెండు పూటల ఇస్తున్నారన్నారు. దీనికి తోడు రైతులు ఉపయోగించి విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించి ఆర్థిక భారం వేస్తున్నారని, ఇలా రైతాంగాన్ని, సామాన్య ప్రజానికాన్ని ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారనీ, పరిశ్రమలకు పవర్ కట్ కారణంగా పవర్ హాలిడే ప్రకటించే

దుస్తితికి తీసుకొచ్చారనీ, ఇప్పటికే రాజధాని లేని రాష్ట్రంగా ఏపిని మార్చిన జగన్, ప్రస్తుతం చీకటి ఆంధ్రప్రదేశ్ మార్చేశారని ఆరోపించారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మన రాష్ట్రానికి సరిపడా విద్యుత్ను ఉత్పత్తిచేయడమేకాక కోతలు లేకుండా విద్యుత్ ఇచ్చారన్నారు. ఒక్క పైసా కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. ముందుచూపు, అనుభవం లేని కారణంగానే నేడు జగన్మోహన్రెడ్డి రాష్ట్రాన్ని అందకారంలోకి నెట్టివేస్తున్నారన్నారు. గతంలో హార్టీకల్చర్ పంటలకు చంద్రబాబు సబ్సీడీలు ఇచ్చి ప్రోత్సాహిస్తే నేడు జగన్మోహన్రెడ్డి సబ్సీడీలను రద్దుచేశారని, ఒక పక్క వర్షాభావ పరిస్థితులు బోర్లలో నీరు అడుగంటిపోవడం, ప్రాజెక్టులలోను, చెరువులలోను, నీరు లేక, విద్యుత్ కోతలు, లోవోల్టేజి కారణంగా మోటార్లు కాలిపోవడం ఇలా ఎన్నో సమస్యలతో రైతులు సతమతమౌతుంటే వారిని ఏవిధంగా ఆదుకుంటారో జగన్ చెప్పడం లేదన్నారు. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం రైతులపాలిటి శాపంగా మారిపోయిందనీ, ఇన్ని కష్టాలను ఎదుర్కొనుచున్న ప్రజలను, రైతులను ఇప్పటికైనా ఎలా ఆదుకుంటారో వివరించాలనీ, లేని పక్షంలో పరిపాలన చేతగాదనీ ప్రజలకు క్షమాపణచెప్పి చెంపలేసుకొని, ముఖ్యమంత్రి పదవికి రాజీ

రైలు నుంచి జారిపడి వ్యక్తికి తీవ్ర గాయాలు

కోసిగి, సెప్టెంబర్ 05, (మనం న్యూస్) : మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాల్లో పాల్గొని తిరుగు రైలులో ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు అర్ధరాత్రి రైలు నుండి జారిపడి ప్రాణాలతో బయటపడ్డ సంఘటన కోసిగి ,కుప్పగల్లు రైల్వే స్టేషన్ల మధ్య సోమవారంనాడు చోటు చేసుకుంది. బాధితుడు దగ్గర ఉన్న వివరాలు మేరకు కర్ణాటక రాష్ట్రం గదగ్ జిల్లా, బెటగెరి గ్రామానికి చెందిన, రాఘవేంద్ర గట్కరి,గా తెలిసింది. మంత్రాలయంలో జరుగుతున్న రాఘవేంద్ర స్వామి ఆరాధన మెత్సవాల్లో పాల్గొని, తిరుగు ప్రయాణంలో మంత్రాలయం రోడ్డు రైల్వే స్టేషన్ నుండి గుంతకల్లుకు టికెట్ తీసుకొని రైలులో ప్రయాణిస్తుండగా కోసిగి రైల్వేస్టేషన్ కు మూడు కిలోమీటర్ల దూరంలో రైలు నుండి జారీ పడ్డడం జరిగింది. అయితే అర్ధరాత్రి ఈ సంఘటన జరగడంతో ఎవరు చూడలేదు. ఉదయం కోసిగి రైల్వే కీ మ్యాన్తో పాటు చుట్టుపక్కల పొలాలోని రైతులు గమనించి 108కు సమాచారం ఇవ్వడంతో వెంటనే కోసిగి 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకోని పరిశీలించి ఇంకా ప్రాణాలతో ఉన్నట్లు గుర్తించి వెంటనే చికిత్స నిమిత్తం కోసిగి ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసి ఆదోని

రేపు ఇస్కాన్ అహోబిలం హరినగరంలో శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు

రుద్రవరం, సెప్టెంబర్ 05, మనం న్యూస్ : ఈనెల 7వ తేదీన ఇస్కాన్ అబిలం, హరి నగరం సమీపంలో శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ అబిలం ఇంచార్జ్ చంద్రకేశవ దాస్ తెలిపారు. మంగళవారం స్థానిక ఇస్కాన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 7వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు దర్శన హారతి సాయంత్రం నాలుగు గంటలకు ఉట్లోత్సవం(అన్ని గ్రామాల నుండి యువకులు గ్రూపులుగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు) సాయంత్రం 6 గంటలకు హారతి భజన విందు భోజనము, 6,30 నిమిషాలకు ముఖ్య అతిథులచే శ్రీ కష్ణాష్టమి సందేశం. 7 గంటలకు బహుమతుల ప్రధానం, రాత్రి 7 గంటలకు ఆంధ్ర గాన కోకిల ఏవి, సుబ్బారావు కుమారుడు ఏ, వెంకటేశ్వరరావు

సమర్పించు శ్రీకష్ణ రాయబారం నాటకం కలదు అన్నారు. రాత్రి 11 గంటలకు శ్రీ రాధా గోవిందులకు మహా శంకరాభిషేకం, 11:30 నిమిషాలకు మహా హారతి 108 రకాల మహా నివేదన, 12 గంటలకు జన్మాష్టమి మహా ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. 8 తేదీ ఉదయం 11 గంటలకు శ్రీ ల ప్రభు పాదా అభిషేకం, వ్యాస పూజ మరియు ప్రవచనం, మధ్యాహ్నం విందు భోజన వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఈకార్యక్రమంలో పాల్గొనే 10,వేల మందికి భోజనం వసతి కల్పించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

డోన్, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు.9,10 తరగతుల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను వేదిక మీదకు పూలతో స్వాగతం పలికి, అందరికీ మెమెంటోలు అందించారు. ఆటలపోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. 10వ తరగతి విద్యార్థులు కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ భారతదేశ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకష్ణన్ తమిళనాడు లోని తిరుత్తణిలో 1988లో సెప్టెంబర్ 5న జన్మించారు. కేంద్ర ప్రభుత్వం 1962 నుండి ఈరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా పరిగణించి గౌరవిస్తుంది. గురువులకే గురువు మన సర్వేపల్లి. అందుకే ఆయన పుట్టిన రోజును పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, వెంకటరమణ, లక్ష్మయ్య,రవిశేఖర్, వెంకట లక్ష్మీ, అల్లిపీరా, రాధ, సుబ్బారాయుడు,రఘునాథ్, ఎస్తేరమ్మ. లక్ష్మీకాంతరెడ్డి, జయసుబ్బారాయుడు, మద్దిలేటి,రమేష్, సుభాన్, విజయకుమార్, శివన్న, రమేష్, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సంజీవరెడ్డి, భూకాంతరెడ్డి, శ్రీనివాసులు, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, ఆదినారాయణ, దేవేంద్రప్ప, భారతి, లక్ష్మీ ప్రభావతి, శ్రీనివాసులు, భాను ప్రకాష్ రెడ్డి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు, ముని రాజు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

డోన్, సెప్టెంబర్ 05, (మనం న్యూస్): మంగళవారం టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని మోడల్ స్కూల్ నందు సన్మానించడం జరిగింది అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డిని కూడా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అందరు కలిసి సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటంకు జ్యోతి ప్రజ్వలన చేయడమైనది. ఈ కార్యక్రమానికి పాల్గొన్నటువంటి రోటరీ క్లబ్ సభ్యులు ప్రెసిడెంట్ లక్ష్మి రెడ్డి, సతసేనారెడ్డి, జింకల కష్ణ, ఎస్ నాగరాజు, ఎల్ ఐసి శంకర్ గౌడ్ ,మరియు ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించడం అయినది.

జీనియస్ గ్లోబల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన చేయిస్తున్న యాజమాన్యం

గోనెగండ్ల: సెప్టెంబర్ 05, (మనం న్యూస్) : గోనెగండ్ల మండల కేంద్రంలో అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న జీనియస్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి సంఘం (ఆర్వీఎఫ్)ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో వేణుగోపాల్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పోతులపాడు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ డబ్బులు దండుకుంటున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు ఉండడం దారుణమన్నారు. అదేవిధంగా పాఠశాలకు అతి దగ్గరలోనే ప్రమాదకరమైన పెట్రోల్ బంకులు ఉన్నా కూడా అధికారులు పాఠశాల గుర్తింపుకు ఎలా అనుమతి ఇస్తారని వారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షణచేసే విధంగా ఒక రేకుల షెడ్డుకు రంగులను వేసి మోసం చేస్తున్నారని వారు అన్నారు. ఈ పాఠశాలపై గతంలో అనేకసార్లు ఫిర్యాదులు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోకుండా ఆ పాఠశాల యాజమాన్యం ఇచ్చే ముడుపులు తీసుకొని విద్యార్థి సంఘాలు చూసి చూడనట్లు ఉండాలని వారు అంటున్నారని కావున ఇప్పటికైనా స్పందించి జీనియస్ గ్లోబల్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆ పాఠశాల ముందు దశలవారీగా ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి రహమతుల్లా, మండల అధ్యక్షులు అశోక్ రాజారావు, మోహన్ పాల్గొన్నారు.

ఐసీసీ వరల్డ్ కప్ స్పాన్సర్‌గా 'మహీంద్రా'

ప్రముఖ దేశీయ కార్పొరేట్ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా.. దేశీయంగా క్రికెట్ను ప్రోత్సహించడానికి కీలక నిర్ణయం తీసుకున్నది. క్రికెట్తో తనకు ఉన్న అనుబంధాన్ని విస్తరించాలని నిర్ణయించినట్లు తెలిపింది. వచ్చేనెలలో జరిగే ఐసీసీ మెన్స్ క్రికెట్ వరల్ కప్ 2023'కి స్టార్ స్పోర్ట్స్‌తో కలిసి అసోసియేట్ స్పాన్సర్గా నిలువనున్నది. డిజిటల్ ప్లాట్ ఫామ్ 'డిస్నీ + హాట్ స్టార్' కూడా స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నది. తద్వారా తమ కార్ల విక్రయాలు పెంచుకోవాలని మహీంద్రా అండ్ మహీంద్రా తలపోస్తున్నది. భారత్లో ప్రస్తుతం అత్యంత ఆదరణ గల స్పోర్ట్ ఈవెంట్ క్రికెట్ మాత్రమే కావడం గమనార్హం. భారతీయుల్లో క్రికెట్ పట్ల ఆదరణతోపాటు వచ్చేనెలలో పండుగల సీజన్ సందర్భంగా ఆడియన్స్‌తో కనెక్ట్ కావాలని మహీంద్రా భావిస్తున్నది. అక్టోబర్ 14న ఇండియా వర్సెస్ పాకిస్థాన్తోపాటు 48 మ్యాచ్లు జరుగనున్నాయి. ఎస్యూవీ కార్లు, ట్రాక్టర్ల ప్రచారానికి ఐసీసీ మెన్స్ వరల్ కప్ స్పాన్సర్ షిప్ కీలకం కానున్నదని భావిస్తున్నది. ఈ నేపథ్యంలో ఐసీసీ వరల్ కప్ సందర్భంగా మహీంద్రా అండ్ మహీంద్రా డీలర్ల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నది.

ఆసియా కప్‌లో వరుణుడికి చెక్..

సూపర్ 4, ఫైనల్ వేదికలపై ఏసీసీ కీలక నిర్ణయం

ఆసియా కప్లో స్టార్ ఆటగాళ్ల బ్యాటింగ్ విన్యాసాల కంటే వరుణుడే హైలెట్ అవుతున్నాడు. ఇప్పటికే భారత్, పాకిస్థాన్ మ్యాచ్తో పాటు నేపాల్, ఇండియా మ్యాచ్కు వర్షం అంతరాయం కలిగింది. అంతేకాదు సూపర్ 4, ఫైనల్ మ్యాచ్లకు కూడా వర్షం ముప్పు పొంచి ఉంది. అందు కని వరుణుడికి చెక్ పెట్టేందుకు జై షా నేతృత్వంలోని ఆసియన్ క్రికెట్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. వర్ష సూచన లేని హంబన్టోటా పట్టణంలో ఈ మ్యాచ్లు నిర్వహించాలని డిసైడ్ అయిం ది. అయితే.. అధికారిక ప్రకటన చేయడానికి ముందు పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతో ఏసీసీ ఈ విషయంపై చర్చలు జరుపుతోంది. ఇప్పటికే శ్రీలంక క్రికెట్ బోర్డు వేదిక మార్చడానికి ఆమోదం తెలిపింది. కానీ, లంక దక్షిణ భాగాన ఉన్న హంబన్టోటాకు సిబ్బంది, ఆటగాళ్ల కిట్లు తరలించడం కొంచెం కష్టమే అని బ్రాడ్కాస్టింగ్ సంస్థలు అంటున్నాయి.

దాయాదుల పోరుతో..

ప్రేమదాస స్టేడియంలో సెప్టెంబర్ 10న భారత్, పాకిస్థాన్ మ్యాచ్తో సూపర్ 4 సమరం షురూ కానుంది. ఈ టోర్నీలో దాయా దులకు ఇది రెండో మ్యాచ్. మొదటిసారి తలడినప్పుడు ఇండియా 266 పరుగులకు ఆలౌటయ్యింది. పాక్ పేస్ త్రయాన్ని దీటుగా ఎదుర్కొన్న ఇషాన్ కిషన్(82), వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా(87) జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించారు. అయితే.. పాక్ ఇన్నింగ్స్కు ముందు వాన మొదలైంది. వర్షం ఎంతకూ తగ్గకపోవడంతో అంపై ర్లు మ్యాచ్ రద్దు చేసి చెరొక పాయింట్ కేటాయించారు. దాంతో, ఈసారి ఎవరు పైచేయి సాధిస్తారు? అనే ఉత్కంఠ అభిమానుల్లో నెలకొంది. నిరుడు ఆసియా కప్‌లో భారత్, పాక్ రెండు సార్లు ఎదురుపడ్డాయి. చెరొక మ్యాచ్లో గెలిచాయి.

తండ్రి కలను నిజం చేసిన టెన్నిస్ స్టార్

యూఎస్ ఓపెన్‌లో రెండో సీడ్‌గా ఆడుగు పెట్టిన అరినా సబలెంక అనూహ్యంగా వరల్ నంబర్ 1 అయింది. అయితే.. అగ్రస్థానానికి చేరాలనేది ఆమె తండ్రి సెర్గే సబలెంక కల. అనుకున్నట్టు గానే ఈ బెలారస్ క్రీడాకారిణి తన తండ్రి కలను నిజం చేసింది. అయితే.. ఇదంతా చూసేందుకు ఆయన ప్రాణాలతో లేరు. ఆయన 2019 నవంబర్‌లో కన్నుమూశారు. దాంతో, వరల్ నంబర్ 1 ర్యాంక్ అందు కున్నాక సబలెంక తండ్రిని తలచుకొని కన్నీటి పర్యంతమైంది. 'ఆరోజు అనుకోకుండా జరిగింది. మా నాన్న చాలా యంగ్. ఆయనకు 43 ఏళ్లు అంతే. నన్ను ఆయన నంబర్ 1గా చూడాలని అనుకున్నారు. అందుకనే ప్రతి మ్యాచ్లో గట్టిగా పోరాడుతున్నా. ఆయన కోసమే ఇదంతా చేస్తున్నా. అతడి స్ఫూర్తే ఇప్పుడు నన్ను నడిపిస్తోంది' అని సబలెంక వెల్లడించింది. రాకెట్ అందుకున్న తనను నంబర్ 1 చూడాలనేది తండ్రి కోరుకునేవాడని ఆమె 2020లో చెప్పింది. అప్పటి నుంచి ప్రతి టోర్నీలో కసిగా ఆడింది. ఎట్టకేలకు యూఎస్ ఓపెన్లో సబలెంక అనుకున్నది సాధించింది. మాజీ చాంపియన్, టాప్ సీడ్ ఇగ స్వియటెక్ 16వ రౌండ్లో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమిం చింది. అంతేకాదు మహిళల సింగిల్స్లో నంబర్ 1 ర్యాంక్ కూడా కోల్పోయింది. దాంతో, రెండో సీడ్ సబలెంక నంబర్ 1 ర్యాంక్కు ఎగబాకింది. 16వ రౌండ్లో ఈ బెలారస్ స్టార్ అదరగొట్టింది. రష్యాకు చెందిన డారియా కసత్కినాపై 6-1, 6-3తో గెలుపొంది క్వార్టర్స్ చేరింది.

భారత షట్లర్లకు ఊహించని షాక్..

తొలి రౌండ్లోనే ఏకంగా ముగ్గురు ఇంటికి

చైనా ఓపెన్ పురుషుల సింగిల్స్లో భారత స్టార్ షట్లర్లకు ఊహించని షాక్ తగిలింది. మొదటి రౌండ్లోనే ఏకంగా ముగ్గురు ఇంటి దారి పట్టారు. ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన హెచ్ఎస్ ప్రణయ్, లక్ష్య సేన్, ప్రియాన్షు రజావత్‌లు ఓటమి పాలయ్యారు. కోపెన్హగన్లో జరిగిన వరల్ చాంపియన్షిప్లో అదర గొట్టిన ప్రణయ్ మలేషియా ఆటగాడు నింగ్ జే యాంగ్ చేతిలో కంగుతిన్నాడు. గంట ఆరు నిమిషాలు సాగిన మ్యాచ్లో 22వ ర్యాంకర్ అయిన నింప్ 12-21, 21-13, 18-21తో ఓడిపోయాడు. కామన్వెల్త్ చాంపియన్ లక్ష్య సేన్కు డెన్మార్క్ ప్లేయర్ ఆండర్స్ ఆంటోన్సేన్ ఝలక్ ఇచ్చాడు. గంట 18 నిమిషాల పాటు జరిగిన పోరులో ఏ మాత్రం ఆకట్టుకోలేని సేన్ 21-23, 21-16, 9-21తో పరాజయం చెందాడు. యువ కెరటం రజావత్ ఇండోనేషియాకు చెందిన షేసర్ హైరెన్ 13-21, 24-26 చేతిలో చిత్తుగా ఓడిపోయాడు.

లక్ష్య సేన్

మహిళల డబుల్స్‌లోనూ భారత పోరాటం ముగిసింది. త్రీసా జాలీ, గాయత్రీ గోపిచంద్ జోడీ చైనాకు చెందిన చెన్ కింగ్ చెన్, జియా యూ ఫాన్ చేతిలో 18-21, 11-21తో ఓటమి పాలైంది. ఒలింపిక్ విజేత పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ ఈ టోర్నీ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. చైనా వేదికగా త్వరలో జరుగనున్న ఆసియా గేమ్స్‌కు సన్నద్ధం కావాలనే ఉద్దేశంతో వీళ్లిద్దరూ వైదొలిగారు.

ఇండియన్-2లో విలన్‌గా ఎస్‌జే సూర్య

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ ఇండియన్ 2. యూనివర్సల్ స్టార్ హీరో కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. లైకా ప్రొడక్షన్స్ మరియు రెడ్ జైంట్ మూవీస్ పతాకాల పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాకింగ్ స్టార్ అనిరుద్ రవి చందర్ సంగీతం అందిస్తున్నారు. అయితే ఈ సినిమాలో ఎస్.జే. సూర్య నటిస్తున్నారు అంటూ వార్తలు వస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో కమల్ హాసన్ ఇండియన్ 2 లో, రామ్ చరణ్ గేమ్ చేంజర్‌లో, విశాల్ మార్క్ ఆంటోనీ లో నటిస్తున్నారు అని అడగగా, సూపర్ అహ్ అంటూ సమాధానం ఇచ్చారు. ఇండియన్ 2 లో ఎస్. జే. సూర్య విలన్ పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. కమల్ హాసన్ మరియు ఎస్.జే. సూర్యల పర్ఫార్మెన్స్ తో ఆడియన్స్‌కి ట్రీట్ ఖాయం అని తెలుస్తోంది. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ చిత్రంకి సంబందించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

మనం సినిమా

manamcinema

15 ఏళ్ల సినీ ప్రయాణంపై ఇంట్రెస్టింగ్ పోస్ట్ షేర్ చేసిన నాని

నాచురల్ యాక్టింగ్‌తో ఆడియెన్స్‌ను ఆకట్టుకొని సినీ పరిశ్రమలో చెరగని ముద్ర వేశారు నాచురల్ స్టార్ నాని. దసరా చిత్రంతో ఈ ఏడాది సాలిడ్ హిట్ కొట్టిన నాని, హాయ్ నాన్న చిత్రంతో ఆడియన్స్‌ను అలరించడానికి రెడీ అవుతున్నాడు. 15 ఏళ్ల సినీ ప్రయాణంపై హీరో నాని సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్ట్ చేశారు. మనం 15 ఏళ్లు పూర్తి చేసుకున్నాం అంటూ చెప్పుకొచ్చారు. దానికి ఒక ఫోటోను జోడించారు. నాని హీరోగా నటించిన తొలి చిత్రం అష్టా చమ్మా నేటికి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. మోహన కృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాను సురేష్ ప్రొడక్షన్స్‌పై నిర్మించారు. హీరో నానితో పాటుగా, స్వాతి రెడ్డి, శ్రీనివాస్ అవసరాల ఇందులో నటించారు. నాని చేసిన ఈ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఐకాన్ స్టార్ కోసం అట్లీ.?

ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా దగ్గర మంచి అంచనాలు నెలకొల్పుకొని రిలీజ్ కి రాబోతున్న చిత్రం జవాన్ కాగా దీనిని తమిళ యంగ్ దర్శకుడు అట్లీ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మరి బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన ఈ సినిమాతో అట్లీ క్రేజ్ కూడా మరింత స్థాయిలోకి వెళ్ళింది. అయితే అట్లీ నెక్స్ట్ లైనప్‌పై క్రేజీ హైప్ కూడా దీని తర్వాత నెలకొనగా గత కొన్నాళ్ల నుంచి అయితే అట్లీ మన టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో ఓ సాలిడ్ ప్రాజెక్ట్‌ని చేయాలని చూస్తున్నట్టుగా బజ్ ఉన్న సంగతి తెలిసిందే. అయితే కొన్నాళ్ల కోటమే జవాన్‌లో కూడా బన్నీ ఉన్నాడు అని రూమర్స్ గట్టిగా వినిపించాయి. కానీ ఇపుడు ఫుల్ లెంగ్త్ ప్రాజెక్ట్ కోసం మాత్రం అట్లీ ఐకాన్ స్టార్ కోసం గట్టిగా ట్రై చేస్తున్నాడని తెలుస్తుంది. మరి ఇది కానీ లాక్ అయితే పాన్ ఇండియా వైడ్ మరోసారి మాస్ హిస్టీరియా కనిపిస్తుంది అని చెప్పడంలో డౌటే లేదు. ఇపుడు అయితే బన్నీ పుష్ప 2 అట్లీ తన జవాన్ రిలీజ్‌లలో బిజీగా ఉన్నారు.

ధనుష్ నెక్ట్స్ మూవీలో హీరోయిన్‌గా కియారా అద్వానీ?

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ఇటీవలే తన కొత్త హిందీ చిత్రం తేరే ఇష్క్ మెయిన్‌ను ప్రకటించారు. వినోదాత్మక చిత్రాలను అందించడంలో పేరుగాంచిన ఆనంద్ ఎల్ రాయ్ ఈ చిత్రానికి దర్శకుడుగా వ్యవహరిస్తున్నారు. గతంలో ధనుష్ మరియు ఆనంద్ ఎల్ రాయ్ రాంజనా మరియు ఆత్రంగి రే చిత్రాలకి కలిసి పని చేశారు. ఈ చిత్రంలో హాట్ బ్యూటీ కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుందని తాజా సమాచారం. నవంబర్లో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ చిత్రానికి కియారా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో సాగే రొమాంటిక్ డ్రామాగా ఈ సినిమా ఉంటుందని కూడా ప్రచారం జరిగింది. ఈ చిత్రంలో కియారా చేరికపై అధికారిక ధృవీకరణ ఇంకా రాలేదు. హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ బాణీలు సమకూర్చనున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.